
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

6-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 277, పేజీలు : 10+4 వెల : 6.50




భారత్ ఘనవిజయం

243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన టీమిండియా

ఆటలో

# సస్య రక్షణకు ప్లాంట్ డాక్టర్లు

## ● ప్రతి రైతుభరోసా కేంద్రానికి ప్లాంట్ డాక్టర్ల సేవలు ● ఆర్గానిక్ మిల్క్ మార్కెటింగ్‌పై దృష్టి ● రబీ పంటకు అన్నిరకాల సాయం: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు5 ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్నారు. ప్లాంటు డాక్టర్(వ్యవసాయాధికారి) నిర్దేశిత టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్‌చేస్తే ప్రత్యేక వాహనంలో క్షేత్రస్థాయికి వచ్చి రైతుకు పంట సస్యరక్షణకు అండగా నిలుస్తారన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి (ప్లాంట్ డాక్టర్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు.వ్యవసాయాధికారులు మన రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుగా ఉన్న వ్యవసాయరంగానికి పూర్తి సహకారం అందించాలన్నారు. ఉద్యాన పంటల విషయంలోను ఇదే రీతిలో శ్రద్ధ ఉండాలన్నారు..భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ పరికరాలను అన్ని ఆర్బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు. దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రబీ తరుణం వసున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సి వన్ని సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులున్నా, వ్యవసాయ ఉత్పత్తులు లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులువాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు.దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు.భూసారాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్‌కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. ఆ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని ≫2

# దొంగ ఓట్లపై హైకోర్టుకు వెళ్తాం

## మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో:** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో అనర్హుల ఓట్లు లేవంటూ అనంతపురం, శ్రీ సత్యసాయి వైఎస్సార్ జిల్లాల అధ్యక్షులిద్దరు ఎలక్షన్ కమిషన్ తెలియజేయడంపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. రాప్తాడు నియోజకవర్గంలో సుమారుగా 19వేలఓట్లపై చిలుకు వరకు అనర్హుల ఓట్లుఉన్నాయని ఆధారాలతో సహా కలెక్టర్‌తోపాటు అందరి అధికారులకు ఫిర్యాదు చేశామని, కానీ వాటిపై ఎలాంటి స్పందన లేదని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో అడ్డదారిలో గెలవాలని ప్రకాష్‌రెడ్డి ముందు నుంచి ప్రయత్నం చేస్తున్నారని, గత ఎన్నికల్లో కూడా ఇదే పని చేశారని ఆమె ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు డబుల్ ఓట్లు, చనిపోయిన వారిని, అలాగే స్థానికంగా లేనివారిని నియోజకవర్గంలో చేర్చారని అన్నారు. వాటన్నింటినీ బూత్ లెవెల్ అధికారులు, ఏజెంట్లు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. కానీ ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక లైసెన్స్ ఇచ్చి రీ వెరిఫికేషన్ చేసి వాటన్నింటినీ ≫2



ఆదివారం విజయవాడ పాత శివాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# పురందేశ్వరి వైఖరి ఆశ్చర్యకరం!

## చంద్రబాబును అధికారంలోకి తేవడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారో మరి!: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** పురందేశ్వరి ఎందుకు చంద్రబాబును అధికారంలోకి తీసుకుని రావాలని ప్రయత్నిస్తున్నారో తెలియని స్థితిలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీవర్గాలు లేవని ఎపిలో సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు ఏనాడో పేద ప్రజలు ఆమె అంతరంగాన్ని గ్రహించాయన్నారు.బడుగు వర్గాల వారిని చిన్న చూపు చూస్తే గత ఎన్నికల్లో ఏమీ జరిగిందో పురందేశ్వరి తెలుసుకునే స్థితిలో ప్రస్తుతం లేరన్నారు. పురందేశ్వరి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నా, టిడిపి గౌరవాధ్యక్షురాలిగా వ్యవహారిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేసారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పలు ≫2

# 'ప్రజా రాజధానిలో ప్రభుత్వ దొంగలు'

**అమరావతి, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజారాజధానిలో ప్రభుత్వ దొంగలు పడ్డారని, గత ప్రభుత్వం రాజధానిలో నిర్మించిన నిర్మాణాలను విధ్వంసం చేసి,మొత్తంగా అమరావతిని వైఎస్సార్సీ ప్రభుత్వం నాశనం చేస్తే, అధికార పార్టీ అండతో కొందరు దొంగలు అక్కడి ఇసుక, కంకర, ఇతర వస్తుసామగ్రి, యంత్రసామగ్రి, వస్తువులును దోచేస్తున్నారని తెలుగు మహిళ నేత పాలడుగు వినీల విమర్శించారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో పలు విషయాలను ప్రస్తావించారు. రాజధానిలో జరిగే దొంగతనాలు, వాటికి పాల్పడుతున్న దొంగలను యథేచ్ఛగా వదిలేసిన పోలీసు శాఖ, రాజధాని మహిళలు రైతులపై మాత్రం పనిక్టుకుని మరీ తప్పుడు కేసులు పెడుతోందని విమర్శించారు.. రాజధానిలో ఉంటుననన సిఎంకి, డిజిపికి అక్కడ జరుగుతున్న దొంగతనాల గురించి తెలియదా?అని ప్రశ్నించారు.. మాయమవు తున్న నిర్మాణ సామగ్రి, ఇతర పరికరాల యంత్రాలు కన్పించటం లేదా?అంటూ నిలదీశారు. అధికారంలోకి రాక ముందు, అమరావతిపై ఎక్కడలేని ప్రేమ ఒలక బోసిన జగన్ .. పదవిరాగానే రాజధాని రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. అమరావతిని నిర్మించలేకే,, జగన్ అండ్ కో పూటలో రకంగా, రాజధానిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల నివాసానికి నివాసయోగ్యం కాని సెంటు స్థలమిస్తున్న జగన్‌రెడ్డి.. తాను మాత్రం రుషికొండపై భారీ భవంతి నిర్మించుకుంటున్నారని అన్నారు.



ఆదివారం పలాసలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రులు ధర్మాన, అప్పలరాజు. హాజరైన జనసందోహం

# అన్ని వర్గాలకు సమన్యాయం

## అదే సిఎం జగన్ విధానం

### సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి అప్పలరాజు

### పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు సిఎం జగన్ నిరంతర కృషి: మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం, నవంబరు 5, ప్రభాతవార్త:** పలాసలో ఆదివారం జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా వేలాది మంది వైఎస్సార్సీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు హాజరై సభా ప్రాంగణం ఇసుక వేసే రాలనంతగా నిండిపోయింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డా.సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఈ సామాజిక సాధికార బస్సుయాత్ర ద్వారా ప్రజలకు ఒక సందేశాన్ని ఇవ్వాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు హాజరైన అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, చిన్నా పెద్ద అందరికీ నమస్కారాలు తెలుపుతూ, ఏకులానికి గానీ, ఏ మతంవారి కైనా, ఏవర్గం వారికైనా న్యాయం చేయాలని మాత్రమే జగన్ కోరుకుంటూ ఉన్నారు. అంతే కానీ చంద్రబాబులా తోక కత్తిరిస్తా అని అంతు చూస్తాం అని గానీ, ఎవరినీ కించపరచకుండా పథకాల అమలుతో అన్ని వర్గాల వారి ఆదరాభిమానాలను చూరగొన్న సిఎం జగన్ మాత్రమే అని హర్ష ధ్వానాలు మధ్య అన్నారు. ఈ సందర్భంగా పలు ఉదాహరణలను చూపుతూ పేదలు అణగారిన వర్గాల పిల్లలు ఎక్కువగా చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలని ఆలోచనే చంద్రబాబుకు రాలేదని అంటూ పేదలంటే చంద్రబాబుకు ≫2

# కారు-లారీ ఢీ ఒకరు మృతి

**కర్నూలు అర్బన్, నవంబరు 5, ప్రభాతవార్త:** కర్నూలు టౌన్ నుండి సుంకేసుల వైపు వెళ్తున్న కారు దగ్గర ఎదురుగా వస్తున్న లారీ-కారు ఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. కారులో ఉన్న 7 మంది కర్నూలు టౌన్ ధర్మపేట కాలనీకి చెందిన వారు. వీరందరు సుంకేసుల డ్యాం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో హర్షకుమార్ (17) అక్కడికక్కడే మృతి చెందారు.ఇజ్రాయేల్, వివేక్, జీవన్ కుమార్ ఈ ముగ్గురి పరిస్థితి ఒకరికి కాళ్లు విరిగి ఇద్దరికి తలకు దెబ్బలు తగలడంతో హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడంజరిగింది. ఇందులో ప్రధానంగా ఎక్కువ మంది మైనర్ బాలురు ఉండడం అందులో ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో పిల్లల తల్లి దండ్రులతో బంధువులతో ఆసుపత్రి ప్రాంగణం కన్నీటి పర్యంతమైయింది. తాలూక పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

# నేటి నుంచి రత్నాచల్ సహా మరికొన్ని రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలోని విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైల్వే భద్రత పనులకారణంగా విజయవాడ-విశాఖపట్నం- విజయవాడల మధ్యతిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 12 ఆదివారం వరకు వారం రోజులపాటు రద్దు చేసినట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే గుంటూరు నుంచి రాయగడ వెళ్లే నెంబర్ 17243 ఎక్స్‌ప్రెస్‌ను 06 నుంచి 12 వరకు, రాయగడ నుంచి గుంటూరు నుంచి వెళ్లే నెంబర్ 17244 ఎక్స్‌ప్రెస్‌ను 07నుంచి 13 వరకు రద్దు చేశారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలకు రూల్స్ వర్తించవా?

## అధికారపార్టీ సభలకు పోలీసులే కాపలా!

### సిఎంతోపాటు పోలీసు వ్యవస్థ ప్రజాగ్రహాన్ని చవిచూడడం ఖాయం: మీడియాతో మాజీ మంత్రి ఆనంద్‌బాబు



**అమరావతి, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** దళితులు, ఇతర వర్గాలపై దారుణాలకు పాల్పడుతున్న వారిని శిక్షించకుండా, ప్రజలు, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెడుతున్న జగన్‌రెడ్డి, పోలీసు వ్యవస్థ ప్రజాగ్రహాన్ని చవిచూడటం ఖాయమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు అన్నారు. సామాజిక సాధికారత బస్సుయాత్రను రెడ్డివర్గం నేతలు జోన్ల వారీగా పర్యవేక్షిస్తుంటే, దళిత మంత్రులు, దళిత వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు గంగిరెద్దుల్లా బస్సులెక్కి ఊరేగుతున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు. పోలీసులు చెప్పే నిబంధనలు, శాంతిభద్రత సమస్యలు, సెక్షన్ 30, 144 అన్నీ టిడిపి కార్యక్రమాలకేనా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ నేతలు, మంత్రులు నడిరోడ్డుపై మీటింగ్‌లు పెట్టినా, ప్రజల్ని ఇబ్బంది పెట్టి బస్సుయాత్రలు నిర్వహించినా పోలీసులు ఎందుకు పట్టించుకోవటం లేదని ఆనంద్‌బాబు నిలదీశారు.

అధికార పార్టీ చేపట్టే సభలు, సమావేశాలు, రోడ్‌షోలు దగ్గరుండి పోలీసులే కాపలాకాయటం, ప్రజలు పారిపోకుండా అడ్డుకోవటం ఎలాంటి చట్టమో ఖాకీలు సమాధానం చెప్పాలన్నారు. అధికార పక్షానికి ఒకచట్టం, ప్రతిపక్షాలకు మరో చట్టమన్నట్టు సిఎం నియంతృత్వంగా వ్యవహరిస్తుండటం పోలీసులు నిస్సిగ్గుగా ఆయనకు వత్తాసు పలుకుతున్నారని ధ్వజమెత్తారు. టిడిపి నేతల్ని అడుగడుగునా అడ్డుకుంటున్న పోలీసులు.. వైఎస్సార్సీ నేతలు, మంత్రుల సామాజిక సాధికార బస్సుయాత్రను మాత్రం దగ్గరుండి నడపిస్తున్నారని విమర్శించారు. గుంటూరులో తాజాగా జరిగిన సామా ≫2



ఆదివారం శ్రీకాళహస్తిలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గఫూర్

# మూడు పార్టీలు బిజెపి తొత్తులే

## ప్రజాసమస్యలు గాలికి వదిలి కొట్టుకుంటున్నారు

### సిఎం జగన్‌కు బటన్ నొక్కడం, భజనకొట్టడం అవసరమా? - సిపిఎం నేత గఫూర్

**తొట్టంబేడు, నవంబరు 5 ప్రభాతవార్త:** మోడీ పాలనకు సాగిలబడితే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడదనీ, తిరగబడి ఉద్యమిస్తేనే రాష్ట్ర హక్కులను కాపాడుకోగలమంటూ వైఎస్సార్సీ, టిడిపి జనసేనలకు మాజీ ఎంఎల్‌ఏ సిపిఎం కేంద్ర కమటీ సభ్యుడు ఎంఎ గఫూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి మోకాలడ్డుతున్న బిజెపికి ఈమూడుపార్టీలు తొత్తులేనని ప్రజా సమస్యలను గాలికొదిలేసి కుర్చీలకోసం కొట్లాడుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

సిపిఎం ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజారక్షణ బేరి బస్సుయాత్ర శ్రీకాళహస్తిలో ఆదివారం నిర్వహించారు. పిఆర్ అతిధిగృహంనుంచి ప్రారంభమైన ఈ యాత్ర పట్టణ వీధుల్లో సాగింది. ఈసందర్భంగా డప్పు కళాకారులు, భజన కళాకారులు తమ ప్రదర్శనలతో యాత్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభలో గఫూర్ మాట్లాడుతూ చిలక జోశ్యాన్ని ఉదహరిస్తూ'బటన్ నొక్కుడు..భజన కొట్టుడు' సిఎం మనకు అవసరం లేదని సిఎం జగన్‌ను ఉద్దేశించిదుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని రాష్ట్రమంతా కరువురక్కసి కాటేసిం ≫2

కర్ణాటకలో ప్రభుత్వ అధికారి దారుణ హత్య 5లో



ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని డొంగ్రాఘర్‌లో ఆచార్య విద్యాసాగర్‌జీ మహరాజ్ ఆశీర్వాదం అందుకుంటున్న ప్రధాని మోడీ

## ఎమ్మెల్యేలకు రూల్స్ వర్తించవా?

≫ జిక సాధికార బస్సుయాత్రలో జనంలేని దృశ్యాలు, ఖాళీ కుర్చీలను మీడియా ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీస్తుంటే.. వారిని పోలీసులు అడ్డుకో వటం ఎంత దుర్మార్గం అన్నారు.. గుంటూరులో రోడ్డు మొత్తం బ్లాక్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేసి బస్సుయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వటం, దగ్గరుండి కాపలా కాయటం ఎలాంటి చట్టమో వారే చెప్పాలన్నారు. దళిత మంత్రులు, దళిత ఎమ్మెల్యేలు జగన్ కాళ్లదగ్గర దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి పదవుల కోసం సొంతజాతిని బలిపెడుతున్నారని ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సామాజిక సాధికార బస్సుయాత్ర ప్రారంభానికి ముందు వైఎస్సార్సీ నేతలు రేపల్లెలో నిర్వహించిన అత్యంత అమానుషంగా బిసి వర్గానికి చెందిన బాలుడు అమర్నాథ్‌గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టారని, నిన్నటికి నిన్న కంచికచర్లలో కాండ్రు శ్యామ్ కుమార్ అనే దళిత యువకుడిని హారిశ్‌రెడ్డి దారుణంగా కొట్టి, హింసించి జాతీయ రహదారిపై గంటలపాటు తిప్పి, చివరకు దాహం వేస్తుందని బాధితుడు అంటే అతని ముఖాన మూత్రం పోసి, అతన్ని కులంపేరుతో దూషించా రని, తాజాగా మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులో దళితనేతను చిత్రహింసలకు గురిచేశారన్నారు. టిడిపి ఎస్సీ సెల్ నేత ముల్లంగి వెంకటరమణను కల్లూరు సిఐ కత్తి శ్రీనివాసులు అక్రమంగా నిర్బంధించి చేతులు వెనక్కికట్టి నోట్లో గుడ్డలు కుక్కి చిత్ర హింసలు పెట్టటం జరిగిందని అన్నారు. కంచికచర్లలో దళిత యువకుడిపై దాడిచేసి, మూత్రం పోసిన వారిపై పోలీసులు బెయిలబుల్ సెక్షన్లు పెట్టి తూతూమంత్రంగా అరెస్టు చూపించా రని అన్నారు. రేపో, ఎల్లుండో నిందితుల్ని పోలీసులే వదిలేస్తారన్నారు. దళితులు, ఇతర వర్గాలు ఎవరికీ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించిన విక్టర్ ప్రసాద్ ఈ ప్రభుత్వంలో తనకు రక్షణ లేదని వాపోయారన్నారు. దళిత మంత్రులు, అధికార పార్టీ దళిత ఎమ్మెల్యేలు జగన్ కాళ్ల దగ్గర దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి పదవుల కోసం సొంత జాతిని బలిపెడుతున్నారని ధ్వజమెత్తారు. రెడ్ల మధ్యలో నేలపై కూర్చోటానికి నారాయణస్వామికి సిగ్గులేకపోయినా, దళితజాతి సిగ్గుపడదా? అని నిలదీశారు. మంత్రి విశ్వరూప్ సిఎం ఎదుటే మోకాళ్లపై కూర్చొని దళితుల్ని అవమానించారని ఆనంద్‌బాబు ఆరోపించారు.

## ప్లాంట్ డాక్టర్లు

≫ నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.వారిని తొలగించడమే కాదు.. చట్టముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి.రైతులకు ఎక్కడ విత్తనాలు అందలేదనే మాట రాకూడదు. డిమాండ్ మేరకు రైతులకు విత్తనాల సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉండా ల్సిన పరికరాలపై హేతుబద్దత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్దతతో వాటిని అందుబాటులోకి తీసుకురా వాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.పశువులకు ఆర్గానిక్ ఫీడ్ కూడా అందుబాటులో ఉండాలి. ఆర్గానిక్ మిల్క్ మార్కెటింగ్‌పైన దృష్టిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి. అలాగే ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన కూడా దృష్టిపెట్టండి. జిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.విత్తనం నుంచి పంట అమ్ముకునే వరకే కాకుండా పంట వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు, వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా పెడు తుందన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్సందేహంగా చెబుతున్నామన్నారు. అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికి ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు.పంటల బీమా చెల్లింపు దమనెడి రైతులకు ఉచితంగా బీమాను మారకూడ దనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ప్రభుత్వం రైతులకు అన్ని సమ యాల్లోను అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు,రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు లకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు, రైతులకు పంట సాగు ప్రణాళిక,పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పింపూ,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు. రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామ న్నారు,ప్రత్యమ్నాయ పంటలపై రైతులకు అవగా హన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించిన రైతులకు మంచి ఆదాయంవచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు. సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహనపెంచాలి. రసాయన ఎరువులు, పురుగు మందులస్థానే ప్రత్యామ్నాయంగా సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటసాగును ప్రోత్సహించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురండి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసా యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సిల్లో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలను ఉంచాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రియ ఎరువుల తయారీ పరిశ్రమ లకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగో లులో మిల్లరుల పాత్రను పూర్తిగా తీసివేసామ న్నారు. రైకొనుగోళ్ళు కచ్చితంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాల్సి వుందన్నారు.రైతులకు గరిష్ట ప్రయోజనం జరిగే విధంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ఇందుకు ఇ-క్రాపింగ్‌ను డేటాను వాడుకోవాల్సి వుందన్నారు.



ఇంద్రసేనారెడ్డి దంపతులకు ప్రసాదం అందజేస్తున్న టిటిడి అధికారులు

## చిత్తశుద్ధితో బాధ్యతల నిర్వహణకు శక్తినివ్వమని వేడుకున్నా

### - త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**తిరుమల, నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీ స్సులతో త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా చిత్తశుద్ధితో తన బాధ్యతలు నిర్వర్తించే శక్తిని ప్రసాదించమని స్వామి వారిని వేడుకున్నట్లు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. స్వామివారి దయతోనే తనకు అరుదైన అవకాశం లభించిందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండా లని, వారికి మెరుగైన పాలన అందించే భాగ్యం కలిగించేలా చూడాలని ప్రార్థించినట్లు చెప్పారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి త్రిపుర రాష్ట్ర ప్రజల మనోభావాలను తెలుసుకుని వారికి కూడా శ్రీవేంకటేశ్వరస్వామి సేవలు మరింత చేరువచేసే అవకాశం ఇవ్వాలని కోరారన్నారు.ఆ దిశగా తాను ప్రయత్నం చేస్తానని ఇంద్రసేనారెడ్డి తెలిపారు. త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాతతొలిసారిగా కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరు కున్న గవర్నర్ దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం స్వామివారి మూలవిరా ట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, 2024 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఆయనతో బాటు టిటిడి బోర్డు మాజీ సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

## దొంగ ఓట్లపై హైకోర్టుకు వెళ్తాం

≫సరిచేయాలని ఆదేశించిందన్నారు. అయితే రీ వెరిఫికేషన్ తర్వాత కూడా రాప్తాడు నియోజకవర్గంలో అనర్హుల ఓట్లు అలాగే ఉన్నాయని పరిటాల సునీత అన్నారు. జిల్లా అధికారుల దగ్గర నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్ వరకు గ్రామాల్లో తిరిగి మీరు ఏం సాధించారని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులకు తోపుదుర్తితోపాటు అనంతపురంలోకూడా ఎలా ఓటు హక్కు ఉంటుం దని అన్నారు. అలాగే పామిడి వీరాంజినేయులుకు, పొద్దుటూరు వాసులకు తోపుదుర్తి గ్రామంలో ఎలా ఓటు హక్కు కల్పిస్తారని అధికారులను నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని జిల్లా అంతటా కరవు అలుముకుందని పరిటాల సునీత అన్నారు. అయితే జిల్లాని మొత్తం కరువుజిల్లాగా ప్రకటించకుండా 14 మండలాలను ఎందుకు మినహాయిం చారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యంగా రాప్తాడు నియోజక వర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లిమండలాలు ఏంపాపం చేశాయని ప్రశ్నించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 356279
2nd Prize Rs.7000/- 92372
3rd Prize Rs.3500/-
08994 50865 63499 64575 65023
71927 83093 86367 88134 93551
4th Prize Rs.200/-
0392 2053 2404 4166 4938 5416 6631
6668 7675 8036
5th Prize Rs.100/-
0664 1746 1968 2296 4201 5128 5472
7091 8499 8859
6th Prize Rs.50/-
0134 1365 3134 4004 5531 7479 8923
0140 1450 3168 4124 5724 7512 9272
0148 1516 3210 4529 6317 7623 9306
0334 1639 3229 4587 6586 7653 9468
0372 1781 3245 4780 6809 7780 9776
0403 1865 3298 4820 6879 7831 9780
0404 1887 3344 4894 6941 8376 9835
0530 2130 3511 4900 6963 8387 9933
0643 2252 3598 4957 7012 8418 9941
0690 2545 3629 5008 7113 8487 9943
0795 2631 3801 5109 7142 8578
0855 2635 3850 5312 7253 8688
0909 2897 3854 5358 7303 8752
1052 2934 3939 5363 7450 8769
1078 3049 3987 5389 7460 8921

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 429781
2nd Prize Rs.7000/- 01289
3rd Prize Rs.3500/-
02088 04604 19410 40284 44518
46470 52386 61263 63598 80065
4th Prize Rs.200/-
3137 3374 3968 4126 4139 4502 4741
5711 6436 8863
5th Prize Rs.100/-
0071 1351 1598 1714 4570 6162 6511
8250 8933 9453
6th Prize Rs.50/-
0004 1506 3358 4621 5734 6797 9169
0048 1570 3392 4678 5912 7029 9314
0131 1595 3486 4695 5936 7211 9400
0164 1729 3652 4708 5988 7348 9435
0192 1904 3767 4759 6005 7442 9576
0207 1915 3813 4763 6040 7641 9577
0258 2341 3872 4773 6051 7693 9609
0287 2392 3876 4816 6084 7904 9664
0628 2654 4006 4918 6133 8047 9854
0641 2817 4061 4993 6273 8145 9908
0779 2819 4084 5156 6632 8396
0929 2844 4228 5164 6650 8397
0931 3029 4385 5262 6656 8578
1148 3163 4418 5294 6721 8740
1267 3270 4469 5620 6754 8741

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 721490
2nd Prize Rs.7000/- 79063
3rd Prize Rs.3500/-
04027 13396 22596 37663 73697
76108 76277 81454 92291 98223
4th Prize Rs.200/-
0554 1920 3968 4200 4721 5850 7044
7665 9280 9904
5th Prize Rs.100/-
2840 2916 3095 3892 4077 7217 7620
7834 7897 8935
6th Prize Rs.50/-
0059 0902 2958 4291 5791 7399 9075
0142 1002 3018 4435 5885 7416 9093
0207 1504 3042 4530 5944 7707 9298
0240 1552 3143 4810 6113 7946 9427
0284 1555 3286 4862 6159 8063 9488
0307 1572 3324 4882 6180 8135 9565
0422 1733 3459 4917 6424 8144 9759
0634 2351 3498 5166 6859 8509 9882
0637 2391 3657 5178 6931 8759 9928
0695 2511 3728 5189 6961 8814 9947
0708 2556 3974 5317 6979 8885
0788 2624 4110 5399 7026 8920
0866 2709 4179 5521 7076 8939
0868 2850 4232 5577 7221 9011
0871 2906 4275 5642 7243 9069

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 522365
2nd Prize Rs.7000/- 70051
3rd Prize Rs.3500/-
02057 06468 24955 36053 45800
49786 64494 70582 71643 78804
4th Prize Rs.200/-
0538 0553 0746 1698 2113 2707 5493
5783 8405 8889
5th Prize Rs.100/-
1082 1419 1731 2435 2910 4597 4713
6465 8326 8443
6th Prize Rs.50/-
0044 1266 2837 4596 6050 7311 8807
0109 1604 2897 4618 6107 7400 8885
0210 1617 3442 4733 6136 7546 8976
0221 2034 3485 4905 6174 7561 9003
0266 2065 3486 4968 6184 7662 9035
0267 2183 3650 4997 6391 7670 9041
0294 2228 3677 5025 6539 7771 9075
0314 2535 3685 5111 6794 8003 9169
0507 2556 3777 5240 6821 8021 9594
0804 2559 3951 5297 6830 8103 9649
0950 2666 4076 5430 6885 8207
0953 2724 4098 5448 6948 8264
1075 2731 4329 5632 6998 8387
1098 2732 4377 5672 7183 8507
1142 2777 4378 5709 7209 8690

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 153124
2nd Prize Rs.7000/- 71931
3rd Prize Rs.3500/-
06316 06970 21434 30485 42715
61642 76096 81339 96420 99120
4th Prize Rs.200/-
0585 0894 2352 2871 2885 3241 3684
5121 6673 8547
5th Prize Rs.100/-
2813 3782 3845 5462 5758 7064 7969
8170 8818 9809
6th Prize Rs.50/-
0161 1308 2737 4021 5569 7112 8894
0176 1445 2741 4028 5653 7177 9012
0185 1551 2940 4032 5696 7199 9047
0228 1559 3048 4141 5785 7339 9152
0232 1897 3376 4143 5795 7401 9294
0373 2086 3380 4291 5871 7488 9564
0590 2190 3546 4560 6118 7598 9704
0654 2271 3631 4608 6306 7607 9710
0792 2469 3633 4657 6475 7768 9790
0808 2474 3682 4833 6644 7819 9831
1063 2494 3706 4858 6691 7941
1170 2503 3737 4859 6760 8057
1236 2517 3846 4975 6871 8377
1267 2540 3947 5234 6915 8419
1288 2645 3992 5306 6918 8526

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 697676
2nd Prize Rs.7000/- 60482
3rd Prize Rs.3500/-
00126 01929 09349 21930 61164
67505 74069 83814 89178 94205
4th Prize Rs.200/-
0544 0852 2441 3674 4177 4870 6263
6776 8155 8585
5th Prize Rs.100/-
3255 3859 4361 4607 4832 5257 7962
8518 8791 8907
6th Prize Rs.50/-
0196 1919 3577 5239 6576 7706 9125
0254 1996 3748 5251 6585 7735 9194
0269 2301 3882 5320 6609 7782 9478
0284 2383 3899 5338 6677 7792 9515
0327 2470 3902 5429 6802 7935 9619
0435 2627 3936 5499 6918 8056 9643
0511 2772 4043 5544 7019 8280 9665
0572 2900 4078 5578 7077 8404 9866
0645 3009 4121 5732 7105 8453 9964
0720 3018 4197 6025 7148 8592 9992
0771 3033 4446 6072 7156 8765
1022 3170 4504 6105 7170 8846
1151 3193 4566 6202 7227 8998
1288 3429 4687 6226 7261 9007
1782 3462 4695 6414 7692 9076

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 232437
2nd Prize Rs.7000/- 28734
3rd Prize Rs.3500/-
05772 08728 27780 41316 48902
52506 52714 57587 62619 92215
4th Prize Rs.200/-
1035 1780 2147 3806 4712 5857 6028
8006 8826 9665
5th Prize Rs.100/-
2040 2450 3294 3759 4345 5044 5828
6982 8335 8529
6th Prize Rs.50/-
0023 1346 2909 4045 5257 6716 8561
0128 1360 2953 4074 5331 6995 8827
0382 1537 3045 4226 5434 7064 8840
0406 1541 3074 4318 5525 7074 8852
0474 1562 3099 4443 5528 7240 8948
0514 1651 3110 4519 5735 7337 9007
0552 1788 3123 4534 5741 7484 9160
0758 1854 3422 4659 5864 7703 9447
0820 1908 3486 4687 5950 7774 9544
0843 1959 3517 4786 5998 7881 9572
0915 1963 3630 4789 6159 8001
0978 2095 3748 4901 6236 8066
1051 2123 3921 4954 6535 8287
1210 2588 3940 4972 6539 8428
1323 2649 4021 5025 6566 8478

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 386556
2nd Prize Rs.7000/- 14956
3rd Prize Rs.3500/-
17597 23136 49893 51458 59628
69319 75682 84039 93235 98439
4th Prize Rs.200/-
0016 0114 0535 0789 1189 2127 4116
4501 5836 7415
5th Prize Rs.100/-
0799 2011 2946 3900 5434 6447 6826
6899 9308 9403
6th Prize Rs.50/-
0128 1596 3389 5435 6639 8171 9247
0412 1683 3472 5499 6667 8176 9260
0500 1866 3742 5527 6891 8190 9289
0543 1944 3901 5570 6896 8216 9318
0573 2020 4045 5599 6926 8231 9486
0672 2101 4337 5624 6967 8324 9511
0743 2412 4588 5656 6995 8629 9588
0825 2517 4592 5708 7158 8663 9606
0917 2577 4603 5781 7299 8783 9692
0972 2853 4830 6060 7456 8859 9925
1291 2996 4844 6113 7570 8924
1329 3144 5377 6259 7715 8942
1342 3199 5396 6344 7735 8958
1506 3328 5402 6509 8100 9131
1587 3344 5406 6524 8106 9181

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 128209
2nd Prize Rs.7000/- 56963
3rd Prize Rs.3500/-
05271 17988 20344 23099 46081
69855 70608 77551 77905 99591
4th Prize Rs.200/-
2876 3763 4327 5629 5915 7368 7512
7892 8150 9618
5th Prize Rs.100/-
0765 0975 1720 2342 4474 6624 7064
7682 8461 9508
6th Prize Rs.50/-
0059 1897 3358 4510 6030 7465 8767
0334 1952 3426 4808 6038 7647 8902
0361 2018 3429 4872 6044 7720 8913
0510 2034 3442 4964 6074 7806 9139
0549 2052 3450 5059 6340 7819 9299
0582 2095 3456 5130 6508 8031 9303
0591 2273 3760 5408 6614 8129 9432
0901 2300 3917 5421 6751 8142 9475
1188 2338 4057 5562 6797 8148 9875
1305 2547 4111 5602 6819 8253 9888
1319 2813 4154 5699 6892 8505
1321 2854 4382 5852 6962 8516
1397 2887 4460 5896 7000 8563
1715 2943 4466 5910 7086 8659
1793 3022 4509 5936 7156 8662

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 837245
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
13552 22558 22858 34398 37344
45735 57981 61553 65840 75825
4th Prize Rs.200/-
2672 4937 5027 5440 5564 6263 7350
8065 8706 9510
5th Prize Rs.100/-
1634 1911 3448 4307 5753 6074 6207
6864 7771 9069
6th Prize Rs.50/-
0147 1436 2702 4088 5323 7234 8793
0151 1566 2817 4093 5348 7444 9028
0262 1815 3013 4179 5378 7590 9187
0278 1824 3052 4209 5588 7650 9324
0279 1867 3054 4277 5614 7673 9433
0386 1950 3142 4772 5938 7828 9566
0492 1996 3173 4820 6192 7913 9574
0578 2021 3406 4843 6453 8068 9616
0586 2309 3409 5076 6473 8185 9838
0625 2326 3464 5108 6495 8268 9953
0881 2345 3549 5129 6585 8363
1020 2346 3585 5130 6608 8465
1161 2458 3785 5183 6697 8506
1375 2506 3843 5264 6874 8664
1391 2663 3855 5268 7043 8769

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 276138
2nd Prize Rs.7000/- 98865
3rd Prize Rs.3500/-
19509 21252 21597 32391 32771
54496 65341 76631 87373 87746
4th Prize Rs.200/-
0364 0524 1346 1512 2134 3028 4438
8038 9518 9856
5th Prize Rs.100/-
4257 4850 4962 5351 6135 6746 7741
8468 8580 8631
6th Prize Rs.50/-
0160 2989 3998 4975 5844 7207 8589
0370 3063 4138 4981 6012 7422 8811
0377 3075 4201 4992 6032 7430 8909
0916 3183 4274 5029 6046 7566 8966
0918 3275 4342 5034 6048 7617 9114
1087 3356 4384 5060 6145 7722 9207
1430 3361 4394 5150 6248 7756 9231
1590 3516 4494 5181 6346 7775 9357
1798 3534 4497 5294 6384 7896 9364
2216 3558 4538 5505 6422 7918 9715
2248 3601 4616 5512 6477 7922
2348 3652 4662 5586 6513 8101
2526 3807 4705 5604 6737 8294
2883 3853 4717 5759 7064 8386
2924 3897 4753 5813 7187 8512

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 831304
2nd Prize Rs.7000/- 75745
3rd Prize Rs.3500/-
18417 29385 31675 42781 53524
64140 64716 75498 86525 97659
4th Prize Rs.200/-
0642 2308 2652 4130 4862 5590 6127
7056 7539 9105
5th Prize Rs.100/-
1254 1458 3755 3909 5490 5758 6443
6500 6947 7561
6th Prize Rs.50/-
0145 1191 2422 3723 4978 6951 8856
0154 1335 2490 3775 5155 7003 9031
0189 1418 2604 3783 5424 7103 9072
0191 1585 2610 3898 5425 7581 9074
0218 1598 2616 3906 5593 7585 9090
0405 1664 2820 3925 5759 7652 9383
0431 1667 2994 3952 5768 7674 9697
0530 1700 3043 3963 5845 7705 9759
0569 1822 3171 4100 5847 7727 9797
0599 1867 3184 4235 5872 8002 9888
0653 2050 3407 4623 5981 8243
0816 2057 3411 4646 6079 8285
0892 2312 3456 4778 6286 8480
0953 2318 3495 4886 6420 8528
1061 2341 3661 4928 6485 8725

## మూడు పార్టీలు బిజెపి తొత్తులే

≫ దంటే జగన్ సర్కార్ మాత్రం చంద్రబాబు జైలు, కేసులను పట్టుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు. సిపిఎం బస్సుయాత్ర గత వారం రోజులుగా రాయలసీమ జిల్లాలో సాగుతోందని ఏజిల్లాలో చూసినా పంటల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లేక వ్యవసాయ కూలీలు పొరుగు రాష్ట్రాలుకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై కేసులు గురించి తాము పట్టించుకోమని, ప్రజా సమస్యలను గాలికొదిలేస్తే మాత్రం ఊరుకోమని స్పష్టం చేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా బాహుబలి రాజధాని అక్కర్లేదని సిపిఎంగా సూచించామని తెలిపారు. ప్రాంతాల వారీగా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని సూచిస్తే చంద్రబాబు పెడచెవిన పట్టాడన్నారు. అందుకే ప్రజలు బాబును ఇంటికి పంపారంటూ గుర్తుచేశారు. అయితే ఒక్కఛాన్స్ పేరుతో తండ్రి పాల నంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. 25ఎంపిలను ఇస్తే మోడీ గల్లా పట్టుకుని ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ చివరికి మోదీ కాళ్లముందు మోకారిల్లారని ఎద్దేవాచేశారు. కేసుల మాఫీ కోసమే జగన్ రాష్ట్ర భవిష్యత్తును కేంద్రం ముందు తాకట్టుపెట్టాడంటూ ఆరోపించారు. ప్రత్యేకహోదా వస్తే రాష్ట్రానికి పన్ను రాయితీ వెసులుబాటు కలిగి కొత్తగా పరిశ్రమలు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ వచ్చేవని అయితే జగన్ పాలనలో చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఎక్కడైనా కొత్తపరిశ్రమలు వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. పరిశ్రమలు రాక, ఉపాధి, ఉద్యోగాకాశాలు లేకపోవడంతో ఎంఎ, బిఈడీలు చేసిన యువత చివరకు ఆటోలు నడుపుకోవాల్సి న దుస్థితి ఏర్పడిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రశ్నించే స్థితిలో వైఎస్సార్సీ, టిడిపి జనసేనలు ఉంటే రాష్ట్రానికి తలమానికమై పోలవరం, కడప ఉక్కు, రైల్వేజోన్, రాయలసీ మకు ప్రత్యేక ప్యాకేజీ సాధించుకునే వాళ్లమన్నారు. కేంద్రానికి భజన చేసే ప్రభుత్వాలున్నంత వరకు రాష్ట్రం అధోగతి పాలవు తోందని విమర్శించారు.

ఈనెల 15న విజయవాడలో తలపెట్టనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అన్ని వర్గాలకు సమన్యాయం

≫ అంతకోపం, చిరాకు, అని ఎద్దేవా చేస్తూ మత్స్యకారులకు తొక్కతీస్తాం, తోలుతీస్తామని అన్నారన్నారు. నాయి బ్రాహ్మణులకు తోకలు కట్ చేస్తామన్నారు. బిసిలు జడ్జీలుగా పనికిరారని లెటర్ రాశారన్నారు. జడ్జిలవ్వాలంటే చంద్రబాబు కులంలో మాత్రమే పుట్టాలంట అన్నారు. దళితులుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని అపహ్యాంచుకోవడం అందరికీ తెలిసిందే అని అన్నారు. రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ సిఎం జగన్ ఆలోచనల దగ్గరకు 14 ఏళ్ల సిఎంగా పనిచేసిన చంద్రబాబు సరిపోలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడి జీవన ప్రమాణాలు పెంపొందించడంలో సఫలమైన వ్యక్తి సిఎం జగన్ అన్నారు. ఎక్కడ ఎటువంటి అవినీతికి తావు లేకుండా పార్టీలకు అతీతంగా నేరుగా అర్హులైన లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలోకే సొమ్మును జమ చేసి ప్రతిపక్ష నాయకుల నోళ్లు మూయించిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. చదువుతోనే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని నమ్మిన వ్యక్తి సిఎం జగన్ అని అందుకే రాష్ట్రంలోని ప్రతి పేదవిద్యార్థికి ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఉద్దాన ప్రాంత ప్రజలకు రూ.700 కోట్లతో ఇంటింటికి మంచినీటి పథకం ప్రారంభించి పూర్తి చేసిన ప్రభుత్వం వైఎస్సార్సీ అన్నారు. కిడ్నీ రోగులకు పలాసలో 200 పడకల కిడ్నీ రిసెర్చ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా ఈ నెల చివరి వారంలో సిఎం జగన్ ప్రారంభోత్సవానికి వస్తారన్నారు. సిఎం జగన్ పాలన మెచ్చిన చంద్రబాబు, రాజమండ్రిలో మాట్లాడుతూ టిడిపి అధికారంలో కొస్తే వైఎస్సార్సీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా మరిన్ని పథకాలు ఇస్తానని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రపంచంలో ఇద్దరే మామలని ఒకరు చందమామ అయితే ఇంకొకరు జగన్ మామ అని ప్రతి పేదవిద్యార్థి నేడు ఇంగ్లీషులో మాట్లాడుతూ చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు మన మాతృ భాష అయితే ఇంగ్లీషు ప్రపంచంతో సంబంధం కలుపుకునేందుకు లింక్ భాష అని గుర్తు చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో మీ కుటుంబానికి ఏ ఒక్క మంచి జరిగి ఉంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీకి ఓటు వేయండి అని సిఎం జగన్ మాటలు గుర్తు చేశారు.

## పురందేశ్వరి వైఖరి ఆశ్చర్యకరం!

≫విద్యుత్తు సబ్‌స్టేషన్లను ప్రారంభించారు.మొత్తం నియోజకవర్గంలో రూ.40కోట్లుతో అభివృద్ధి పనులను ఆయన ఆరంభించారు.పశ్చిమ నియోజకవర్గంలో కాళేశ్వరరావు మార్కెట్ పాత శివాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిడిసిఎల్ ప్రయోగాత్మకంగా ఎంసిబి బాక్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.దేశంలోనే తొలిసారి ఈ తరహాలో ఎంసిబిలు ఇక్కడ ఏర్పాటు చేసామన్నారు.. ఇలాంటివి మరిన్ని చోట్లు ఏర్పాటు చేస్తామన్నారు. చంద్రబాబు ఏదో చేస్తాడని విజయవాడ ప్రజలు ఆశపడ్డారు.విజయవాడలో గుళ్లు కూల్చేసాడన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి వచ్చిన తరువాత ఈ గుళ్లు కట్టిస్తున్నారన్నారు. కృష్ణానదిలో రిటైనింగ్ వాల్ నిర్మించి ఇక్కడి ప్రజల కష్టాలను తీర్చారన్నారు. ఆరోగ్య కారణాలతో బెయిల్‌పై వచ్చి చంద్రబాబు నిబంధనలను ఉల్లంఘించారన్నారు.జైలు నుంచి వచ్చిన మరుక్షణమే సంబరాలు,ర్యాలీలు చేసారు. పరామర్శల పేరుతో రాజకీయ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇవన్ని బెయిల్ షరత్తుల ఉల్లంఘనలే అన్నారు.వచ్చే ఎన్నికల తరువాత చంద్రబాబు ఎపి రాజకీయాల్లో కన్పించరన్నారు.పురందేశ్వరి చంద్రబాబు కలిసి ఒకప్పుడు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచారన్నారు.తరువాత దగ్గుపాటి పురందేశ్వరిని ఆమె భర్తతో సహా ఆ కుటుంబాన్ని టిడిపి నుంచి చంద్రబాబు బయటకు పంపించాడన్నారు.దాంతో కాంగ్రెస్‌లో చేరి కేంద్రమంత్రి పదవిని స్వీకరించిందన్నారు.ఆ పార్టీని మోసం చేసి బిజెపిలో చేరిందన్నారు. మోసగాళ్లు, మోసగాళ్లు ఒక్కటన్న చందంగా చంద్రబాబు గతంలో తమ కుటుంబానికి చేసిన అన్యాయం మరిచి,కేవలం అణగారిన వర్గాల సంక్షేమ ప్రభుత్వాన్ని కులద్రోయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. సిఎం జగన్ పేద ప్రజల కోసం శ్రమిస్తున్నారు. ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి చూపిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వాన్ని ఎన్ని కూటములు కలిసినా ఏమీ చేయలేవన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వెల్లంపల్లిని,తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్‌ను వచ్చే ఎన్నికల్లో మంచి మేజార్టీతో గెలిపించాలన్నారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, సీఎం జగన్ కార్యాక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్,విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,నగర కార్పోరేటర్లు మండేపూడి చటర్జీ, కొనకళ్ళ విద్యాధరరావు, కొండపల్లి బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 06-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
నవమి తె.5.51, ఆశ్లేష మ.1.22,
వ.రా.2.53-4.41
దు.మ.12.13-12.59
2) మ.2.31-3.16
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** సంగీత, సాహిత్యాలు మీ మనసును ఆకర్షిస్తాయి. నూతన వస్తువులు, ఆభరణాల కొనుగోలు.

**వృషభం :** సమాజంలోని ఉపయుక్తమైన వారితో మిత్రత్వాన్ని ఏర్పరచుకుంటారు.

**మిథునం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉన్నాయి. స్త్రీల సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం :** వ్యాపారాలలో ప్రచార మాధ్యమాలకు అధిక ప్రాముఖ్యతను ఇస్తారు.

**సింహం :** మొండిధైర్యంతో మీ పనిని మీరు చేసుకుపోతారు. ఆత్మాభిమానానికే ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** శుభ కార్యాల విషయంలో మీ మాటనే అందరూ గౌరవిస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలలో తొందరపాటు నిర్ణయాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం :** లేట్ నైట్ పార్టీలలో అపశృతులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**ధనుస్సు :** గడిచిపోయిన కాలాన్ని పట్టించు కోకుండా భవిష్యత్తుకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

**మకరం :** ఈ రోజు ఉదయం కన్నా సాయంత్రం అనుకూలంగా ఉంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం :** ఈ రోజు ఎంతటి వారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకొని పనులు పూర్తి చేయగలుగుతారు.

**మీనం :** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో.హైదరాబాద్

# ప్రధాని,ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలి

## ఎమ్మెల్యేలు అమ్ముడుపోతే ఓటర్లూ అంతే: ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి సంచలన వ్యాఖ్యలు

**తిరుమల, నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని, అప్పుడే ప్రజలకు మరింత పారదర్శకంగా పాలన అందించే అవకాశం కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ తరహాలో ఎన్నికలు నిర్వహిస్తే ఎమ్మెల్యేలు మరో పార్టీకి అమ్ముడుపోరని, ఓటర్లు కూడా అమ్ముడుపోయినట్లేనని ఆయన ఘాటుగా వ్యాఖ్యలు చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. 1982లో అప్పట్లో ఎన్టీరామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించి అనతికాలంలోనే ఎన్నికల్లో విజయం అందుకుని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని, అయితే అప్పట్లో కొందరు టిడిపి ఎమ్మెల్యేలు అమ్ముడుపోయి చంద్రబాబుకు మద్దతు తెలియజేశారన్నారు. దీనివల్ల సుపరిపాలన అందించిన ఎన్టీరామారావు పదవిని



కోల్పోయారన్నారు. ఇప్పుడు పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రంలో వైసిపిని స్థాపించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొంతకాలం తరువాత ముఖ్యమంత్రి అయ్యాడని, ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు ఓట్లేసి సిఎం చేశారన్నారు. అయితే గత ఎన్నికల్లో 23మంది ఎమ్మెల్యేలను చంద్ర బాబు కొనుగోలుచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేలు కొందరు పార్టీ మారారని, అమ్ముడు పోతే ఓటర్లు కూడా అమ్ముడుపోయినట్లే అవుతుందన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ప్రధాని, ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగితే మంచిదని సూచన చేశారు. టిడిపి అధినేత చంద్రబాబుపై ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ఉదయం తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన నారాయణస్వామి ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# నేటి నుంచి ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి ప్రత్యేక కౌన్సెలింగ్

## కన్వీనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఈ నెల ఆరు నుంచి నిర్వహించనున్నారు. ఈఏపీసెట్ కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో కౌన్సెలింగ్ ఆప్షన్స్ నమోదుకు అవకాశం కల్పించినట్లు నాగరాణి మీడియాకు తెలిపారు. 8న ఆప్షన్ మార్పుకు అవకాశం కల్పిస్తారు. 10న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన అభ్యర్థులు 11 నుంచి 13లోపు కాలేజీల్లో చేరాల్సి వుంటుంది. ఈ ఒక్క ఏడాదే ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన రెండు విడతల కన్వీనర్ కోటా, స్పాట్ కేటగిరి కౌన్సెలింగ్‌లో ప్రవేశం పొందలేక పోయిన విద్యార్థులు మాత్రమే దీనికి అర్హులని నాగరాణి వివరించారు. ప్రవేశాల కోసం ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇంజినీరింగ్‌కు సంబంధించి ఇక కౌన్సెలింగ్ ఉండదనే సమాచారం ప్రచారంలో ఉన్న సమయంలో సాంకేతిక విద్యాశాఖ ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు సాంకేతిక విద్యాశాఖ ద్వారా వెబ్‌సైట్ ద్వారాను తెలుసుకోవచ్చునన్నారు.

# ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి!

## కమిటి సమావేశంలో తీర్మానం, డిసెంబర్ 3న చాటింపు, 6న జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి నిర్వహించాలని ఆదివారం ఏడుగంగమ్మల కమిటీ సమావేశంలో తీర్మానించారు. సమావేశం దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మగుడి కళ్యాణమండపంలో గ్రామ పెద్ద బాలసుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. డిసెంబర్ 3న చాటింపు, 6న జాతర నిర్వహణకు దేవస్థానం తీర్మానించిందని శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సూచనలు చైర్మెన్ దృష్టికి తెచ్చారు. తిరుపతి,వెంకటగిరి జాతరలను ఘనంగా నిర్వహిస్తారని అయితే అక్కడ ఒకే ఒక గంగమ్మను ప్రతిష్టించి జాతరను నిర్వహిస్తారని కానీ శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మలను ప్రతిష్టించి రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తారని వివరించారు. ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణానికి నిర్ణయించామని అయితే టెండర్ల ప్రక్రియలో జాప్యంతో ఆలస్యం అయ్యిందని జాతర సందర్భంగానే కొత్త ఆలయ



ఏడుగంగమ్మల కమిటీ సమావేశం తరువాత విలేకరులతో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహణకు కమిటి ఏర్పాట్లు చేయాలని చైర్మెన్ శ్రీనివాసులు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి దేవాదాయశాఖ నుంచి టెక్నికల్ మంజూరు టెండర్ల ప్రక్రియ అమలులో ఉందన్నారు. ప్రభుత్వం తిరుపతిలోని తాతయ్య గుంట వెంకటగిరి పోలేరమ్మల జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించారని అలాగే శ్రీకాళహస్తి జాతరను కూడా ప్రకటించే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పిస్తామని శ్రీనివాసులు వివరించారు. ఈ మేరకు త్వరలో జరగబోయే ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేస్తామన్నారు. ఈ సమావేశంలో అంజూరు బాల సుబ్రమణ్యం, స్వర్ణమూర్తి, ఏడుగంగమ్మల కమిటి అధ్యక్షులు కరుణాకర్ గురుకుల్, పాలమంగళం రవి, నాదముని, సెన్నిరు కుప్పం శేఖర్, షణ్ముగం, మొగరాల గణేష్, కొళ్ళూరు హరినాథ్‌నాయుడు, కార్తీకేయ, జలకంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా నేవీ మారథాన్: పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు, యువత



**విశాఖపట్నం, నవంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ నగరంలో ఆదివారం ఎనిమిదివ ఎడిషన్ నేవి మారథాన్ ఉత్సాహంగా జరిగింది. ఆర్కే బీచ్‌లో ఫుల్ మారథాన్, హాఫ్ మారథాన్ , 10కే, కేటగిరీల్లో నిర్వహించారు. ఫుల్ మారథాన్‌ను చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెండర్కార్ జెండా ఊపి ప్రారంభించారు. హాఫ్ మారథాన్‌ను వైస్ అడ్మిరల్ శ్రీనివాసన్ జెండా ఊపి ప్రారంభించారు. 10కే రన్నును నగర సీపీ రవిశంకర్ ప్రారంభించారు. ఈ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వైజాగ్ మారథాన్ 2023 పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో నగర వాసులే కాకుండా చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. దీంతో రామకృష్ణ బీచ్ సందడిగా మారింది. నగర ప్రాముఖ్యతను తెలపడానికి ఈ మారథాన్ ఎంతగానో ఉపయోగపడుతుందని నేవీ అధికార్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత,అథ్లెట్స్, నేవీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి యేడాది నేవీ డే ఉత్సవాలకు ముందు నేవీ మారథాన్ నిర్వహిస్తారు.

# జగన్ పాలనలో దళితులపై ఆరువేల దాడులు

## ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్




**జగ్గయ్యపేట, నవంబరు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో నియంత జగన్మోహనరెడ్డి పాలనలో దళితులు,బలహీనవర్గాలు, మైనార్టీలపై దాడులు నిత్యకృత్యమైపోయాయని, ఈ నికృష్టపరిపాలనకు అంత్య ఘడియలు సమీపిస్తున్నాయని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసం వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాలుగున్నరేండ్ల పాలనలో సమాజంలోవున్న అన్ని వర్గాలను మోసంచేశారని, రాష్ట్రంలోని ప్రతి కులం, ప్రతి వర్గం కూడా ఎంతో నష్టపోయిందన్నారు. జగన్ సిఎం అయినప్పటి నుండి గమనిస్తే నిరంతరం అధికార మదంతో దాడులు జరుగుతూనే ఉన్నాయని, నాలుగున్నరేండ్ల పరిపాలనలో దళితులపై ఆరు వేల దాడులు జరిగాయని విచారం వ్యక్తంచేశారు. ప్రతి సభలోనూ నా ఎస్‌సిలు, నా ఎస్‌టిలు, నా మైనార్టీలు అంటూ ఎలుగెత్తి మాట్లాడే జగన్మోహనరెడ్డి వారిపై దాడులు జరుగుతుంటే ఇంత వరకు ఒక్కసారి కూడా ప్రతిస్పందించలేదని విమర్శించారు. మొన్న కంచికచర్లలో దళిత యువకుడు కాండ్రు శ్యాంకుమార్‌పై జరిగిన అమానుష దాడికి నిజంగా ఏ1 ముద్దాయి జగన్మోహనరెడ్డి అయితే ఏ2 ముద్దాయి హర్షవర్ధన్‌రెడ్డిగా మనం పేర్కొనాలని, దళిత యువకునిపై దాడిచేసి నోట్లో మూత్రం పోసి తాగమనటం ఎంతటి దుర్మార్గమో, నీచమో అందరూ ఆలోచించాలన్నారు. ఇటీవల ఒంగోలులో కూడా నవీన్ అనే గిరిజన యువకుడి నోట్లో మూత్రం పోసి అవమానించిన సంఘటన జరిగిందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులన్నింటి వెనుక ఒకే ఒక సామాజికవర్గం ఉందని కనబడుతోందన్నారు. ఎందుకు ఈ సామాజికవర్గానికి అంతటి అహంకారం, మదం వచ్చిందని నిందించారు. పాలకుడి వ్యవహార తీరును బట్టి కిందిస్థాయిలోని వారి ప్రవర్తన ఆధారపడి ఉంటుందని, ఇప్పటి వరకు జరిగిన దాడులను గమనిస్తే ఇది సుస్పష్టంగా తేటతెల్లం అవుతుందన్నారు.

దళితులపై నిరంతర జరుగు తున్న దాడులను చూస్తే ఏరకంగానూ జగన్మోహ నరెడ్డికి సామాజిక సాధికారిక బస్సు యాత్ర జరిపే అర్హతలేదన్నారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమస్థానంలో ఉందన్నారు. నాలుగు జిల్లాల మధ్యలో 15 దళిత నియోజక వర్గాల మధ్యలోవున్న ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని నీరుగార్చి రాక్షసానందం పొందు తున్న జగన్మోహనరెడ్డి దుర్మార్గాని నిరసిస్తూ ప్రభుత్వానికి బుద్ధివచ్చే వరకు దళితుల పక్షాన ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ నిలబడి పోరాడుతుందన్నారు.

# దుర్గమ్మ సేవలో సైనా సెహ్వాల్



నైనా సెహ్వాల్ మరియు ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌ట్యాక్స్ మిదాలి మధుస్మితలకు వేదాశీర్వచనములు అందజేస్తున్న పండితులు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 5, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను ప్రముఖ టెన్నిస్ క్రీడా కారిణి నైనా సెహ్వాల్ దర్శించుకున్నారు. అలాగే ఏపి, తెలంగాణ ఇన్‌కంటాక్స్ కమిషనర్ మిథాలి మధుస్మిత ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు శ్రీ దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



చైర్మన్‌కు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన తమ్మన వెంక కిరణ్‌కుమార్ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రు.1లక్ష విరాళాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి ఆలయ అధికారులు శ్రీ దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆదివారం సూర్యోపాసనను అర్చకస్వాములు ఆదివారం నిర్వహించారు. సూర్యనమస్కారములు,ఆదిత్య హృదయం, అరుణ పారాయణ నిర్వహించిన తదుపరి నివేదనలు సమర్పించారు. ధూప,దీపనైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు రేపు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 9న అంకురార్పణ

**తిరుపతి,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈనెల 10వతేదీ నుండి మొదలయ్యే కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం(రేపు)ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. 7వతేదీ మంగళవారం ఉదయం ఆలయంలో శాస్త్రోక్తంగా ఈ శుద్ధి కార్యక్రమం ఆలయ అధికారులు, అర్చకులు చేపడతారు. ఈ సందర్భంగా కుంకుమార్చనసేవ, విఐపి బ్రేక్ రద్దయ్యాయి. 10వతేదీ నుండి 18వరకు జరగనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14న మంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా



18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు ఉంటాయి.

### 12న దీపావళి ఆస్థానం, ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయం లోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. ఆరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేపడతారు. వేంకటేశ్వర స్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఈ సందర్భంగా 12వతేదీ ఆదివారం ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

### వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

#### బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీకాంత్



**తిరుమల, నవంబర్ 5ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామి వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన సాంప్రదాయ దుస్తుల్లో శ్రీవారిని దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు 5,ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకటజ్యోతిర్మయి కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయ బద్ధంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి.మొహన్,హరిదాసులు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందించారు. తదుపరి ఆలయ అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అదించిన శ్రీస్వామి అమ్మవార్ల చిత్ర పటమును బహూకరించారు.



# శివయ్యను దర్శించుకున్న 30వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసు కున్నట్లు వెల్లడించారు. గత రెండు రోజులుగా రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు.ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ఆదివారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3001 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. 94 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 22జరిగాయి.అర్చనలు 131, గోపూజలకు 84మంది దీపారాధన 36 హోమాలు 17 జరిగినట్లు అధికారులు వివరించారు.

# విఆర్వోస్ సంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలి: ఎపి అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు




సమావేశంలో మాట్లాడుతున్న భూపతిరాజు రవీంద్రరాజు

**గుంటూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** సీనియర్ అసిస్టెంట్ పదోన్నతుల్లో విఆర్వోలకు ప్రస్తుతం ఉన్న 40శాతాన్ని 70శాతానికి పెంచాలని, ఖాళీగా ఉన్న సీనియర్ సహాయకుల పోస్టుల్లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ క్రింద 70శాతం పదోన్నతులు విఆర్వోలకు కేటాయించాలని, ఆసక్తిగల విఆర్వోలు జూనియర్ సహాయకులుగా వెళ్లడానికి అవకాశం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు కోరారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో విజయవాడలో విజయోత్సవ సభను నిర్వహిస్తామని తెలిపారు. విఆర్‌వోలు అధిక పనిభారం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులు నిర్ణయించేలా చర్యలు తీసుకొని, విఆర్వో'ల ఖాతాల్లో రీసర్వే బిల్లులు వెంటనే జమచేయాలని కోరారు. సెలవు రోజుల్లో కాకుండా బిఎల్‌వోల డ్యూటీలు పనిదినాల్లోనే స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని బిఎల్‌వో'ల గౌరవ వేతనం వెంటనే మంజూరు చేయాలని, విఆర్వోల సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలపై జాప్యం లేకుండా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేసే వారిపై నాన్ బయిలబుల్ కేసులుపెట్టి తక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు. అంతేగాక రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పేరు మార్చాలని ఎపి ఆర్ ఎస్‌ఎ నిర్ణయాన్ని రాష్ట్ర విఆర్వోల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రభుత్వం పేరుమార్పుపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని తెలిపారు. 3వ శుక్రవారం ఉద్యోగుల ఫిర్యాదుల దినంగా ప్రకటించినప్పటికి ఒక్కసమస్య కూడా పరిష్కరించలేదు.

ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం.అప్పలనాయుడు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలాజీ రెడ్డి, రాష్ట్ర కోశాదికారి ఎ.మౌళిభాష, ఉపాధ్యక్షులు ఎంలక్ష్మీ నారాయణ, ప్రచార కార్యదర్శి ఎం.బాపూజీ రాష్ట్ర నాయకులు మరియు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

వార్త


గొప్పవారిలోని లోపాలు మూర్ఖులకు ఓదార్పు.

-ఐజాక్ డి(్రాయలి

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా రాజకీయ నేతలతోపాటు ప్రజలకు కూడా తెలుసు. కానీ అవిలేకుండా ఎన్నికల్లో విజయం సాధించ లేమనే వాస్తవం కూడా నేతలకు తెలియంది కాదు. అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో ఈ పార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశాలుంటే అక్కడ నిబంధనలను తుంగలోతొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, మిజోరం శాసనసభలకు జరుగుతున్న ఎన్నికల్లో ఇప్పటికే పెడుతున్న ఖర్చు ఊహలకు అందడంలేదు. ఇప్పటివరకు తెలంగాణలో దాదాపు రూ. 350కోట్లకుపైగా విలువకలిగిన మద్యం,చీరలు, బంగారం, డబ్బు పట్టుబడింది. కేవలం పోలీసుల తనిఖీల్లో ఇవి పట్టుబడ్డాయి. పట్టుబడింది సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు. వాస్తవంగా శాసనసభ నియోజకవర్గంలో ఒక్కొక్క అభ్యర్థి నలభైలక్షల రూపాయలకుమించి వెచ్చించడానికి చట్టం అంగీకరించదు.కానీ కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదుల్లో విస్మయం కలిగిస్తున్నది. తెలంగాణలోనే కాదు అటు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోనూ విచ్చలవిడిగా వెచ్చిస్తున్నారనే వార్తలు అందుతున్నాయి.దాదాపు ప్రతి నియోజక వర్గంలో కనిష్టంగా పదికోట్ల రూపాయలకు తక్కువ కాకుండా మొదలై వంద, రెండువందలకోట్లకు చేరుకునే అవకాశాలున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరొకపక్క జంకుబొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. బుజ్జగింపుల పర్వంలో కూడా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు చెబుతున్నారు.ఈ పర్వంలోనే ఐదారు కోట్లు ఖర్చుపెట్టిన అభ్యర్థులు ఇప్పటికే ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి.ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలుచేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టుచేస్తున్నా ఇవేమీ ఆగడంలేదు.అసలు పోలీసులన్నా, ఈ చట్టాలన్నా ఏ మాత్రం భయభక్తులు లేకుండా పోతున్నాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటమే కారణం కావచ్చు.ఇప్పుడే కాదు ఏఎన్నికలు వచ్చినా కోట్లాది రూపాయలు పట్టు బడుతూనే ఉన్నాయి. కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫల మవుతున్నారని చెప్పొచ్చు. కేసులు ఏళ్లకొద్దీ పెండింగులో ఉంటున్నాయి. 2014సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 1649కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఐదువందలోపు కేసులకు మాత్రమే. వీటిలో కూడాకొన్ని హైకోర్టుకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవిచారణలో ఎన్నోవందలాది కేసులు నేటికీ పెండింగ్‌లో ఉండగా,మరికొన్ని దర్యాప్తు దశలోనే కొనసాగుతున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇచ్చి ఆశ చూపడం భారతీయ శిక్షాస్మృతి ఐపిసిసెక్షన్ 171/బి,171ఇ ప్రకారం ఒకసంవత్సరం జైలుశిక్ష వేయాలి.ఇకవివిధమతాలు,ప్రాంతాలు,కులాలు జాతుల మధ్య వైష్యమాలు రెచ్చగొట్టేలా ప్రచారంచేసినా కరపత్రాలు పంపిణీ చేసినాఐపిసి సెక్షన్ 505ప్రకారం ఐదేళ్ల జైలుశిక్ష,ఎన్నికల్లో విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడికి పాల్పడితే ఐపిసి సెక్షన్ 332, 333,353 ప్రకారంపదేళ్ల జైలుశిక్ష.ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలు స్పష్టంగాఉన్నాయి.వాటిని ఏమాత్రంపాటిస్తున్నారు?సభలు నిర్వహించాలంటే ఇప్పుడు కోట్లల్లో ఖర్చుపెట్టాల్సిందే. రోజువారీ కూలి చెల్లించి బీరు,బిర్యానీ ఇస్తే తప్ప కదలిరావడం లేదు.ఇది అందరికి తెలిసిన రహస్యమే.ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకుచర్యలు తీసుకుంటున్నారో పరిశీలిస్తే ఎలక్షన్ కమిషన్‌సామర్థ్యం చెప్పకనే చెబుతున్నది.అందుకే ఈ డబ్బు,మద్యం పంపిణీ యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఏదోఒక్క తెలంగాణలోనే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదేపరిస్థితి.2014లోకసభ ఎన్నికల్లో అన్నిపార్టీలు కలిసిదాదాపు రూ.35వేలకోట్లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారఅంచనాలే చెబుతున్నాయి. 2019ఎన్నికలు వచ్చేసరికి అదిరూ.50 వేల కోట్లకుపైగా చేరుకున్నదని అంచనా.2024లోజరగబోనున్న ఎన్నికల్లో అదిలక్షకోట్లకుచేరినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల్లో ఇలా ఖర్చుపెట్టడం,తిరిగి సంపాదించుకోవడంలో కూడా నేతలు పోటీపడుతున్నారు.అందుకే కొందరు రాజకీయ నాయకుల ఆస్తులు అంచనాలకుమించి ఊహకందకుండా వందలాది రెట్లుపెరుగుతున్నాయి.ఫలితంగా ఎన్నికల ప్రక్రియ ఒకమిథ్యగా మారిపోతున్నదని ప్రజాస్వామ్య వాదుల ఆందోళన. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణంవంటివి.ఆ ఎన్నికలే రాను రాను ఖరీదైన వ్యాపారంగా మారిపోయాయి.ఓట్లకు వెలకట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి.అందుకే భవిష్యత్‌ను దృష్టిలోఉంచుకొని రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకుఎన్నికలు నిర్వహించేందుకురాజ్యాంగ నిర్మాతలు కేంద్రఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేయగలిగితే కొంతవరకైనా ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుంది. ఇలాగే కొనసాగితే పైసల స్వామ్యంగా మారిపోకతప్పదు.

ఈ లోకానికి కొత్తవాళ్లంగా వస్తాం, అతిథుల్లా ఉంటాం, స్నేహితుల్లా వెళ్లిపోతాం.



రవీంద్రనాథ్ ఠాగూర్

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ,ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన ఆర్జిత సెలవులను నగదు, జిపిఎఫ్, ప్రయాణ భత్యాలు, వైద్యఖర్చుల బిల్లులు, గ్రాట్యుటీ, 11వ పీఆర్సీ, డిఏ తదితర బకాయిలను విడుదల చేయాలి. బిలుల్లన్నీ పెండింగ్లో ఉండడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఉద్యోగులు తమ పిల్లల చదువు కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం, గృహ నిర్మాణం కోసం,ఆస్పత్రుల ఖర్చుల కోసం తాము దాచుకున్న భవిష్య నిధిలోన్లు సకాలంలో రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అవసరాల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. జిపిఎఫ్, పిఎఫ్ బిల్లులు రాకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల బకాయిలన్నీ సెప్టెంబరులో చెల్లిస్తామని చెప్పినా అమలుకాలేదు. తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఎన్నిల బాండ్లు

ఎన్నికల బాండ్ల విధానంలో తప్పొప్పులపై ఐదుగురు సుప్రీం న్యాయమూర్తుల బెంచ్ వాదనలు వింటోంది. ఐదేళ్ల క్రితం మొదలైన ఈ విధానం అనతికాలంలోనే ఎన్నికల ఫండింగ్‌లో కీలకంగా మారింది. పార్టీలకు వచ్చే నిధుల్లో అరవై శాతం ఇదే మార్గాన వస్తుండడం విశేషం. అనుకున్నట్టుగానే వచ్చే నిధుల్లో 56 శాతం అంటే మిగతా పార్టీకు వచ్చే నిధులకన్నా ఎక్కువ శాతంఅధికార పార్టీకే దక్కుతున్నాయి.ఈ విధానంలో ఎవరైనా సంస్థలు,వ్యక్తులు తమపేర్లు వెల్లడించకుండా స్టేట్ బ్యాంకులో డబ్బు చెల్లించి బాండ్లు కొని వాటిని తమకు నచ్చిన పార్టీకి డొనేట్ చేయవచ్చు. ఆపార్టీ వాటిని డబ్బుగా మార్చి ఎన్నికలకైనా, ఇతర సంబంధిత అవసరాలకైనా వాడుకోవచ్చు. ఇంతకు ముందు అలా డబ్బు రూపంలో అయితే డొనేట్ చేయడానికి ఆ సంస్థ లాభాల్లో 7.5 శాతం మించకుండా ఉండాలన్న నియమం ఉండేది. ఈ విధానంలో అలాంటిదేమీ లేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కూలీల కొరత

ఎన్నికల ప్రచార ప్రభావం వ్యవసాయ పనులపై పడింది. రాజకీయ పార్టీలు గ్రామాలలో ప్రచారం ఉదయం, సాయంత్రం నిర్వహించితే వ్యవసాయ కూలీల సమయం వృధా కాదు. వ్యవసాయపనులకు కూడా ఎలాంటి ఇబ్బందిఉండదు. మధ్యాహ్నం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం వలన వ్యవసాయ పనులకు కొరత ఏర్పడుతుంది. కూలీలు దొరకడం లేదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### భగ్గుమంటున్న ఉల్లిధరలు

ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి ధర అమాంతం పెరుగుతూ ఉంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెరిగిన ఉల్లి ధరలకు జనం గగ్గోలు పెడుతున్నారు. ఉల్లిపంట దిగుబడి లేకపోవడంపక్కరాష్ట్రాల నుండి రాకపోవడంవల్ల ఇక్కడ వ్యాపారస్తులు అమాంతం ధరలు పెంచేశారు. మొన్నటి దాకా కిలోకి 40 రూపాయల ధర ఉన్న ఉల్లి నేడు అమాంతం 80 రూపాయలవరకు పెరిగింది. రాబోయే రోజుల్లో 150రూపాయల వరకుకూడాపెరుగుతుందనిఅంటున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ఉల్లిధరలు తగ్గించే విధంగా ప్రయత్నాలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మార్గదర్శకాలు అమలు చేయాలి

నేరాలు చేసి కారగారాల్లో కొన్ని సంవత్సరాల తరబడి శిక్షను అనుభవిస్తూ ఆర్థిక ఇబ్బందులతో జరిమానా చెల్లించలేక, బెయిల్‌కు పూచీకత్తు సమర్పించుకోలేక జైళ్లలో మగ్గిపోతున్నవారు కొన్ని వేలమంది ఉన్నారు.ఇలాంటి వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి నిధులను కూడా సిద్ధం చేసి విడుదల చేయడానికి కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాల్లోని జైళ్లలో ఉంటున్న ఖైదీల వివరాలు తెలియచేయాలనీ అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. దీని కోసంఅన్ని జిల్లాస్థాయిల్లో సాధికార కమిటీలను త్వరగా ఏర్పాటుచేసి అర్హులైన ఖైదీలను గుర్తించి వారి వివరాలను సిద్ధం చేసి పంపించమని కోరింది. కావునా కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలను దేశంలోని అన్నిరాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారుల వీలైనంత తొందరగా జాబితాను రూపొందించి ఇందుకు సంబంధించినమార్గదర్శకాలను పాటించి ఖైదీలవిడుదలకు సహకరించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసికఒత్తిడిని తగ్గించివారిలో ఏకాగ్రత, చొరవ, ఆత్మవిశ్వాసం,పోటీతత్వం పెంపొందించడానికిపాఠశాలల్లో ఆట విడుపు దోహదపడాలి. కానీదేశంలో ప్రస్తుతమున్న విద్యా వ్యవస్థల్లోఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరగవుతూ వస్తున్నాయి.మనదేశంలో 62శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలులేవు. అలాగే 52 శాతానికి పైగా ప్రైవేట్ స్కూళ్లలోను ఇదే దుస్థితి నెలకొంది. ఆటపాటలతో కూడిన చదువులు ప్రగతికి మెట్లుగా బాసిస్తాయి. కావునా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలాలను ఏర్పాటు చేసి అవసరమైన క్రీడా పరికరాలను అందచేయాలి. అప్పుడు విద్యార్థులందరూ చదువుతో పాటుగా క్రీడల్లో రాణిస్తారు.

-చింతల ప్రశాంత్, జనగామ జిల్లా

# ధాన్యం కొనుగోలు సమస్యలు తీరేదెప్పుడు?

*కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిం ది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభు త్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయి స్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది.*

**కె.శ్రీనివాస్**

రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో సుమారుగా 15 లక్షల ఎకరాలలో రైతులు వరిపంట సాగు చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, అమలాపురం, ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా,గుంటూరు తదితర జిల్లాల్లో అత్యధికంగా వరిసాగు అయింది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు మరోవైపు విద్యుత్ కోతలు ఫలితంగా సాగునీరు అందక పొట్టఈనిక దశలో ఉన్న వరిపంట దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సాగునీటి కోసం రాత్రనకా, పగలనకా పంట పొలాల గట్లపై కాపలా ఉండి ఎంతో కష్టపడి రైతులుపంట పండిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి నుండి కిందిస్థాయి అధికారుల వరకు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు జిఎల్టి(గన్నీ బ్యాగులు, లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్) రూపంలో రూ.250 లబ్ధి చేకూరుస్తున్నామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా స్థాయిలో అధికారులు ప్రకటిస్తున్నారు. అయితే గత అనుభవాల రీత్యాచూసినా ప్రభుత్వం చెప్పేదానికి ఆచరణకు పొంతన ఉండడం లేదు. అనివార్యంగా రైతు రోడ్డెక్కితే కానీ ధాన్యంకొనుగోలు సమస్యలు తీరడం లేదు. ఆరుగాలం కష్టపడి పంట పండించడం కంటే ఆ పంటను అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది.పంట పండించడానికే కాదు అమ్ముకోవడానికి కూడా రైతు పెట్టుబడి పెట్టవలసి వస్తోంది. ధాన్యం కొనుగోలు నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయి. దళారీ వ్యవస్థ పూర్తిగా రద్దు చేశామని ప్రభుత్వం చెబుతోంది. కల్లాల నుండే ధాన్యాన్ని సేకరిస్తున్నామని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు.మరి కల్లాల వద్ద రైతులు కన్నీళ్లు ఎందుకు పెట్టుకుంటున్నారు.దీనికి ప్రభుత్వంవైపు నుండి సమాధానంలేదు. కల్లాల నుండి ధాన్యం కొనుగోలు జరగడం లేదు. ఆ విధంగా జరిగితే నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతుల నుండి మిల్లర్లు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు. రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లనవసరం లేదని ముఖ్యమంత్రి, పౌర సరఫరాల మంత్రి చెబుతున్నారు. ధాన్యం రైస్ మిల్లుకు చేరిన తర్వాత రైతు భరోసా కేంద్రం అధికారి రైతుకు ఫోన్ చేసి మీ ధాన్యం ఫలానా మిల్లు దగ్గర ఉంది. ఆ మిల్లు యజమానితో మాట్లాడుకోమని చెబుతారు. తేమ శాతం, నూక శాతం ఎక్కువ ఉందని, బరువు తక్కువ ఉందని డబ్బులు చెల్లిస్తే కానీ ధాన్యాన్ని అన్లోడ్ చేయమని మిల్లర్లుచెప్పడంతో అనివార్యంగా రైతులు డబ్బులు కట్టాల్సివస్తోంది. లారీ మిల్లుకు చేరే నాటికి కొంత డీజిల్ ఖర్చు అవుతుంది.ఈ తగ్గిన డీజిల్ మేరకు మిల్లు వద్ద తూకంలో కొంత బరువు తగ్గుతుంది.ఆ పేరుతో కూడా రైతులను మోసగిస్తున్నారు. ఏ రైతైనా ప్రశ్నిస్తే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తరగాల్సిందే. ఒకసారి మిల్లుకు చేరిన ధాన్యం మరలా ఆన్‌లైన్ కావడానికి వారం, పదిరోజులు పడుతుంది. చేసేదిలేక గొడవ పడలేక మిల్లర్లకు రైతులు డబ్బులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రైతుకు మద్దతు ధర చెల్లించామని గొప్పగా చెబుతోంది. రైతు భరోసా కేంద్రం వద్ద తేమశాతం,నూకశాతం నిర్ణయిస్తున్నారు. ఆర్‌బికేలకు కేటాయించిన వేబ్రిడ్జి కాటాల వద్ద తూకం వేసి రైతులకు ట్రక్‌షీట్లు ఇస్తున్నారు. ట్రక్‌షీట్ ఇచ్చిన తర్వాత రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి అప్పగించినట్లే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్‌మిల్లు వద్దకు ధాన్యం చేరిన తర్వాత రైతుకు ఎటువంటి సంబంధంలేదు.మరి ఆచరణలో ప్రభుత్వ అధికారులు ఈ నిబంధన ఎందుకు అమలు చేయడం లేదు. ధాన్యం కల్లాల వద్దే నాణ్యతా ప్రమాణాలు చూసుకోవాలి తప్ప మిల్లుకు చేరిన తర్వాత ఇబ్బందులకు గురిచేయడం తగదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం



లేదు. ఆర్‌బికెల వద్ద ఉన్న తేమశాతం లెక్కింపు మిషన్లు రైస్ మిల్లుల వద్ద ఉన్నమిషన్లు ఒకేరకమైనవికావు.ఈ తేడాలు రాకుండా ఆర్‌బికే నిర్ణయించిన తేమశాతం, నూకశాతం,వేబ్రిడ్జి తూకం ఆధారంగానే మిల్లుల వద్ద ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలి. గన్నీ బ్యాగులు, లోడింగ్, రవాణా పేరుతో రూ.250లు రైతుకు లబ్ధి చేకూరుస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్న దాంట్లో పూర్తి వాస్తవం లేదు. గోనెసంచులు రైస్ మిల్లర్లు రైతు భరోసా కేంద్రాలకు అందిస్తున్నారు. ప్రభుత్వం మాకు ఎటువంటి అద్దె చెల్లించడం లేదని మిల్లర్లు చెబుతున్నారు. రైతులకు ఇస్తున్న గోనె సంచులలో దాదాపు 30 శాతం చినిగిన సంచులు ఇస్తున్నారు. వాటిని మరమ్మతులు కూడా చేయడం లేదు.చినిగిన గోనె సంచులలో పట్టిన ధాన్యం నేలపాలై రైతులు నష్టపోతున్నారు. క్వింటాకు హమాలీ ఛార్జీలు రూ.25 ఇస్తున్నారు. ధాన్యం సొమ్ములతోరైతుల ఖాతాలకు జమ చేస్తామని చెబుతున్నా ఆచరణలో పూర్తిగా రైతులకు చేరడంలేదు. రవాణాకు సంబంధించి క్వింటాకు రూ.50 లోపే ఖర్చవుతుంది. ఏ విధంగా చూసినా క్వింటాకు రూ.100 లోపే జిఎల్టి రూపంలో రైతుకు అందుతోంది.జిఎల్‌టి పేరుతో రూ.150లు ఎవరికి చేరుతున్నాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ధాన్యంకల్లాల వద్దకు చేరిన తర్వాత కొనుగోలు కేంద్రాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేయాల్సివస్తోంది. గోనెసంచులు అందుబాటులో ఉండవు. సంచులు ఇచ్చినా రవాణాకు లారీలు ఏర్పాటు చేయరు. వర్షాలు పడి ధాన్యం తడిచిపోతే నానా ఇబ్బందులు పడాల్సివస్తోంది. సామూహిక కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. సకాలంలో ధాన్యంకొనుగోలు చేయకపోవడంతో ఆ ధాన్యాన్నికాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలా కాయాల్సివస్తోంది.సరైనటార్పాలిన్లు రైతుకు అందుబాటులో లేవు. ఎరువుల సంచులతో కుట్టిన బరకాలనే వాడుతున్నారు. రైతు ధాన్యం అమ్మిన 21 రోజులలో నగదు బ్యాంకులలో జమచేస్తామని చెప్తున్నా ఆచరణలో నెల దాటిపోతుంది. ధాన్యం మిల్లుకు చేరి అన్లోడ్ అయిన తర్వాత వెంటనే ఆన్‌లైన్ కావడం లేదు. ఫలితంగా నగదు చెల్లించడం ఆలస్యం అవుతోంది.నవంబర్, డిసెంబర్ నెలలు తుఫాన్ల కాలం కావడంతో కొనుగోలు నిబంధన ప్రకారం ధాన్యం 17శాతం తేమ వచ్చే వరకు ఆరబెట్టడానికి రైతు చాలా ఇబ్బంది పడాల్సివస్తోంది. తేమ శాతం నిబంధనలు సడలించాలి. ధాన్యం అమ్మకాలు సందర్భంగా కౌలు రైతులు మరింతగా నలిగిపోతున్నారు. 80 శాతం ధాన్యం ఉత్పత్తి కౌలు రైతుల కష్టమే.పంట సాగుదారు హక్కుపత్రాలు ఇవ్వకపోవడంలో ఈ-క్రాప్‌లో భూ యజమానుల పేర్లనే నమోదు చేస్తున్నారు. యజమానుల పేరుతో ధాన్యం కొనుగోలు చేసి వారి బ్యాంకు అకౌంట్‌లకే నగదు జమ చేస్తున్నారు. కష్టపడి పంట పండించిన కౌలు రైతు పేరుతోధాన్యం కొనుగోలు చేయకపోవడం అన్యాయం. గతంలో వలె గ్రామ రెవెన్యూ అధికారి ధ్రువపత్రం ఆధారంగా కౌలు రైతులనుండి ధాన్యం కొనుగోలుచేయాలి. ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతులు, రైతు సంఘాలతో ప్రభుత్వం చర్చించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులతో నియమించిన వ్యవసాయ సలహామండలి సభ్యులతో మాత్రమే మాట్లాడుతున్నారు. ఫలితంగా వాస్తవ సమస్యలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి వెళ్లడం లేదు.ఖరీఫ్‌సాగుకు ఒకఎకరాకు సుమారుగారూ.38,700 వరకు ఖర్చుఅవుతుంది. కౌలు 13నుండి 16బస్తాల వరకు చెల్లిస్తున్నారు. ఖరీఫ్‌లో సరాసరి దిగుబడి 26 నుండి 28 క్వింటాళ్లకు వస్తోంది. కౌలు రైతుకు గడ్డి కూడా మిగలడం లేదు. కౌలుతో కలుపుకుని సరాసరి పెట్టుబడి రూ.63,255లు అవుతోంది. 28 క్వింటాళ్ల దిగుబడి వస్తే రూ.61,124లు ఆదాయం వస్తుంది. ఖరీఫ్‌లో నష్టాలు వచ్చినా రబీలో కాస్త మిగులుతుందని, అప్పులు పుడతాయని, పాడి పశువులకు కాస్త గడ్డి దొరుకుతుందని ఆశతో ప్రత్యామ్నాయ ఉపాధి లేక కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు.నష్టాలపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయిస్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది. ●

# మన విదేశాంగ విధాన పయనం ఎటువైపు?

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను వెంటనే నిలుపుదల చేసి సైన్యాలను యధాస్థానానికి మళ్లించాలని ప్రపంచ దేశాల పౌరులందరూ ముందుకు వచ్చి ప్రపంచ శాంతికై ప్లకార్డులతో, బ్యానర్లతో,నినాదాలతో ర్యాలీలు చేస్తున్నారు. గాజాలో పౌరుల హత్యలు దమనకాండకు తక్షణం ముగింపు పలకాలని అంతర్జాతీయ సమాజం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తుంది. ఇప్పటికే పాలస్తీనాలో మృతుల సంఖ్య 8000పైచిలుకు చేరింది.లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారు. స్త్రీలు, వృద్ధులు, పసిబిడ్డలు సహాయం కోసం ఆర్తనాధాలు చేస్తున్నారు. నిరాయుధులైన అమాయక ప్రజలపై, ప్రజలనివాస గృహాలపై, ఆస్పత్రులపై, స్కూళ్లపై బాంబుదాడులు, మిసైళ్లను రాత్రింబవళ్లు ఎడతెరపి లేకుండా ప్రయోగిస్తున్నారు.మానవత్వం, కనికరంలేకుండా ముక్కుపచ్చలారని పసిపిల్లలపై ఈ అమానుష ప్రతీకారదాడులు చేయడం ఏమిటి?యుద్ధానికి కూడా ఒక నీతి,కట్టుబాటు, నియంత్రణలు లేవా? అంతర్జాతీయ యుద్ధ నియమాలు లేవా? యుద్ధ బాధితుల పునరావాసానికి అవకాశం లేదా? రెడ్‌క్రాస్ సహాయం, యూ.యన్.ఓ వైద్యసహకారం ఏమాత్రం చాలడంలేదు. ప్రజలకు తాగడానికి నీరు,దుస్తులు,ఆహారం పిల్లలకు పాలు, మందులు, కరెంట్, ఇంటర్‌నెట్ మొదలైనవి లభ్యంకావడంలేదు. సాధారణ పౌరులకు దాడుల నుండి రక్షణ లభించడం లేదు. కనీస కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగు ప్రదేశంలేదు. సుమారు 23 లక్షల మంది సాధారణ పౌరులు గాజా ఓపెన్ జైలులో నిర్బంధించబడి ఉన్నారు. అసహనంతో యువత 'హమాస్' రూపంలో తలెత్తింది.ఇదివరలో చేసిన అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ ఒప్పందాలను ఇజ్రాయిల్ ఏకపక్షంగా ఉల్లంఘించింది. తన సైనిక మదంతో రోజురోజుకు ఇజ్రాయిల్ సరిహద్దులు దాటి పాలస్తీనా భూభాగాలను ఆక్రమించుకుంటూ పాలస్తీనాప్రజలను రెండు వైపులా ఒకమూలకు నెట్టివేసింది.హమాస్ యువకులు ఉగ్రవాదులు అని ముద్ర వేసింది. హమాస్ ప్రజలు నిజానికి ఉగ్రవాదులు కారు. వారు పాలస్తీనా దేశభక్తులు. పాలస్తీనా భూభాగ హక్కులు, మానవ హక్కులు పరిరక్షణకు ప్రదర్శనకారులు పెద్దఎత్తున పిలుపునిచ్చారు. పాలస్తీనా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడానికి తొలిప్రాధాన్యత ఇవ్వాలని నినాదాలు మారుమ్రోగాయి. టర్కీరాజధాని ఇస్తాంబుల్‌లో జరిగినర్యాలీలో వేలాదిమంది స్త్రీ, పురుషులు, వృద్ధులు సైతం పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి అధ్యక్షుడు 'రిసెన్ తయ్యప్ ఎర్డోగన్' ప్రసంగిస్తూ ఇజ్రాయిల్‌ను దురాక్రమణదారు దేశంగా అభివర్ణించారు. హమాస్ ఇజ్రాయెల్ ప్రజలపై ఆకస్మిక దాడులను ఖండించారు. దానిని ప్రపంచంలో ఏదేశంలో కూడా, ఎవరు కూడా సమర్థించడంలేదు. అయితే తమదేశ విముక్తి కోసం తమ దేశ భూభాగాల విముక్తి స్వాతంత్ర్యంకోసం, పోరాటంచేసే హమాస్ యువకులను స్వాతంత్ర్య పోరాట యోధులుగా గుర్తించాలనీ, వారి చారిత్రక పోరాట చర్యలను ఉగ్రవాదంతో ముడిపెట్టరాదనీ, ఆయన విజ్ఞప్తి చేశారు. హమాస్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించడం సరికాదన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో హెబ్రోన్‌తోపాటు యూరోప్‌లోని కోపెన్‌హాగన్, రోమ్ స్టాక్ హాల్మ్,ఫ్రాన్స్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దఎత్తున ర్యాలీలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. పారిస్‌లో అక్కడి ప్రభుత్వం ప్రదర్శనలపై నిషేధం విధించినప్పటికీ వేలాది మంది ప్రజలు క్యాండిల్ ర్యాలీలతో రోడ్డుపై కొచ్చి గాజాలో యుద్ధ విరమణపై మొత్తంగా పాలస్తీన విమోచనకు తమ మద్దతును తెలుపుతూ, నిరసన ప్రదర్శనలుచేశారు.అయితే మనదేశంలో పెద్దగా స్పందన లేదు ప్రధాని మోడీ హమాస్ దాడిని ఖండించి ఇజ్రాయిల్‌కు తన పూర్తిమద్దతు ప్రకటించారు. మనదేశం ప్రజాస్వామిక దేశంగా చెప్పుకుంటున్నా అలీనదేశాలకు లీడర్‌షిప్ వహించిన దేశంగా పేరుపొందినా,శాంతికాముక దేశంగా ప్రసిద్ధిగాంచినా, నెహ్రూకాలం నుండి వాజ్‌పాయ్ వరకు పాలస్తీనా విమోచనకు,వారి స్వాతంత్ర్య పోరాటానికి మనదేశం మద్దతు పలికింది. ఇజ్రాయెల్ సైనిక దురాక్రమణ చర్యలను మొదటి నుండి మన దేశం ఖండించింది. ఇప్పుడు మనదేశం ఇజ్రాయెల్, అమెరికా, యూరప్ దేశాలతో మనదేశం వర్తక వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా తన విదేశాంగ విధానాన్ని సంపూర్ణంగా మార్చివేసిందా? మనదేశ పూర్వ ఆశయాలకు,లక్ష్యాలకు, ఆదర్శాలకు తిలోదకాలు ఇచ్చిందా? అమెరికా, యూరప్ దేశాల నాటోకూటమి పంచన చేరిందా? మనదేశ పౌరులకు ప్రపంచ దేశాలకు ఇంకా స్పష్టత రాలేదు. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితి సాధారణసభ ఓ తీర్మానాన్ని ఆమోదించింది.ఈ తీర్మానానికి అనుకూలంగా 120దేశాలు ఓటువేశాయి. కేవలం వ్యతిరేకంగా 14 దేశాలు మాత్రమే ఓటు వేశాయి.మన భారతదేశంతో సహా 45 దేశాలు మాత్రంఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. ఐక్యరాజ్యసమితిలో భారత వైఖరిని ప్రతిపక్ష పార్టీలు మానవతావాదులందరూ ముక్తకంఠంతో ఖండించారు. ●

# రాజకీయ అవినీతిని అరికట్టలేమా?

**కోట దామోదర్**

తరాలు మారినా పేదోడి తలరాత మారడం లేదన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ప్రభుత్వ వైఫల్యమా లేదా ప్రజల వైఫల్యమా అనేది అతికొద్ది మందికి తెలిసిన విషయం.నీతి,నిజాయితీ, న్యాయం పట్ల నిబద్ధత ఉన్న వారిని ఎన్నుకోకుండా, డబ్బులు ఇచ్చిన వారినే ఎన్నుకోవడమే దీనంతటికి కారణం. దీన్ని బట్టి మనం గమనించవలసిన విషయమేమిటంటే ప్రజలు అభివృద్ధి కోరుతున్నారా! అవినీతి కోరుతున్నారనేది అర్థం కానీ ప్రశ్నగా మారింది. ప్రజలు అభివృద్ధి కోరుకున్నట్లయితే అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలి. అవినీతి కోరుకున్నట్లయితే అవినీతిపరుడైన నాయకున్ని ఎన్నుకోవాలి. ఈ రోజుల్లో అన్ని పార్టీలు డబ్బులు పంచడం మామూలే. అయితే ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అనేది ఆలోచించవలసిన ప్రశ్న. డబ్బులు ఎక్కువ ఇచ్చే వాడికా లేదా డబ్బులు తక్కువ ఇచ్చేవాడికా లేదా అభివృద్ధి చేయగలిగే సత్తా ఉన్న నాయకుడికి వేయాలనేది ప్రజల నిర్ణయం. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లుగా ఓటు వేసే సమయంలోనే సరైన నిర్ణయంతీసుకోవాలి. సరైన నాయకున్ని ఎన్నుకోవాలంటే ప్రజల్లో ఓటుహక్కు ప్రాధాన్యత అవగాహన తప్పనిసరి. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలు సంతోషంగా ఓటు వినియోగించడానికి ముందడుగు వేసేవారు. ఇచ్చిన హామీలు నెరవేరుతాయని నిరుపేదలకు చేయూత అందుతుందని, ఎన్నికల సమయంలోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనే కలలు కంటారు. అప్పట్లో నాయకులు ఇచ్చే హామీలు నమ్మదగినవిగా ఉండేవి. అందులో కొంతైనా హామీలు నెరవేరేవి. కానీ నేడు రాజకీయ నాయకులిచ్చే హామీలు అమలు అవుతాయనేది పై నున్న దేవుడికే తెలియాలి. హామీలిచ్చిన నాయకుడికి తెలియాలి. అంత నమ్మశక్యంగా ఉంటాయనేది ప్రతి ఓటరుకు తెలిసిందే. ఒక పార్టీ తాము గెలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తక్కువ చేస్తామని, ఇంకో పార్టీ మేలు అధికారంలోకి వస్తే అంతకంటే తక్కువకు ఇస్తామని హామీలిస్తున్నారు. అది సాధ్యమయ్యే పనేనా అనేది ఓటరు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో జనాలు అయోమయం అవడమేతప్ప అవసరానికి ఒక పథకం కూడా పేదోడికి అందదు. నిత్యావసర వస్తువుల ధరలు మండుతూనే ఉంటాయి. ధరలు పెరగడానికి కారణాలు వెతుకుతూ ప్రజలను మభ్య పెట్టడం తప్ప ప్రయోజనం ఉండదు. అది నాయకుల కనికట్టు మంత్రం. ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఉపయోగపడే ఉపన్యాసం ఒకటి ఉండదు. ఇది జగమెరిగిన సత్యం. ఓట్లు దగ్గర పడ్డాక జనాలలోవ్యతిరేకత రాకుండా ఉండడం కోసం నిత్య అవసర వస్తువుల ధరలు తగ్గించి ఎన్నికలు అయినాక అంతకంత పెంచడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. అంతేకాకుండా ఓట్లకు ప్రతిగ్రామంలో మద్యం ఏరులైపారుతుంది. తాగనివాడికి కూడా తాగడం నేర్పుతారు. ఫ్రీగానే వస్తుంది కదా అలా మద్యానికి అలవాటు చేసి ఓట్లయినాక మద్యం రేట్లు పెంచుతారు. తాగుడుకు బానిసైన వారు అప్పుచేసి అయినా తాగుతారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తారు. ఇది నాయకులకు తెలుసు. మందు ఫ్రీగా పోస్తే మళ్లీ ప్రభుత్వానికి తిరిగి డబ్బులు వస్తాయని, ఓట్లేసే జనాలు ఎర్రిపప్పలు అనుకుంటారేమోగాని జనాలు తిరగబడితే అదేలా ఉంటుందో సంగతి నాయకులు ఎరుగరు. ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, ఉచిత రేషన్ లాంటి పథకాలు ప్రజలకు అవసరం.అంతేగాని పెన్షన్ పథకాలు పెట్టి సోమరిపోతులను చేస్తున్నారు.ఏ పని చేయక అనారోగ్యానికి గురవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తుండగా నాయకులు నటన అత్యంత అద్భుతంగా ఉంటాయి. నిజ జీవితంలో సినిమా నటుడు కూడా నటించనిది నాయకులు నటించి నటనలో జీవిస్తారు.ప్రజలు అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకుంటే నిరుపేదలకు న్యాయం జరుగుతుందనేది ముమ్మాటికీ నిజం.నిజాయతీ గల నాయకుడిని ఎన్నుకోవడం ఎలా అనేది ప్రజలకు పెద్దసవాలే. నిజాయితీ నాయకుడిని గుర్తించడం ఎలా? ఇలాఎన్నో ప్రశ్నలు ఓటరు మదిలో ఉన్నాయి. ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ప్రజాధనం వృధా చేయడం వల్ల రానున్న రోజుల్లో పేదలు తినడానికి తిండి లేని పరిస్థితి చూడాల్సివస్తోంది. ఎన్నికల్లో డబ్బు ప్రభావం పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉండాలి. సోషల్‌మీడియా ప్రచారాలు కూడా చాలా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఓటర్లు తమ ఓటును సక్రమంగా వినియోగించుకునేలా ఎన్నికల సమయానికి ఒక నెల ముందే మద్యాన్ని నిషేధించాలి. మనీలాండరింగ్‌ను అరికట్టేందుకు ఎన్నికల సంఘం వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించాలి. ప్రజాప్రతినిధుల నేరచరిత్ర ఎన్నికల సంఘం పరిధిలోకి చేర్చడమే కాకుండా ఓటర్లు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉండేలా ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో అన్ని అంశాలను పొందుపరచాలి. అప్పుడే ఓటరుసరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశముంది.అంతే కాకుండా అభ్యర్థి గెలిచిన తర్వాత అవినీతికి పాల్పడినట్లయితే ఆ సమయంలో ఓటరు రీకాల్ చేసుకొని మరొకరిని ఎన్నుకునే వెసులు బాటు కల్పించాలి.ప్రస్తుతం కొన్నిదేశాల్లో రీకాల్ సిస్టమ్ అమలులో ఉంది.ఇలాంటి దేశాలలో మాత్రమే సుపరిపాలన పరుగులు పెడుతుంది. ఇలాంటి చట్టాల కోసం యువత కృషి చేయాలి. 90 శాతం నాయకులు అవినీతిపరులు అయితే 10శాతం మంది నిజాయితీగల నాయకులు అనిచెప్పవచ్చు. ఈరోజుల్లో ఒకసారిఎమ్మెల్యే అయితేనే తరాలకు సరిపడా సంపాదన వెనకేసుకుంటున్నారు. సమాజంలో మార్పు రావాలంటే సమస్యపై పోరాడే నాయకులు రావాలి. అప్పుడే పేదలకు సరైన సంక్షేమ పథకాలు అందుతాయి. ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దాడులు ఆపితే హమాస్ రెచ్చిపోవచ్చు!



## అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ వ్యాఖ్య

**అమ్మాన్, నవంబరు 5:** గాజాలో ఇజ్రాయెల్ దాడులపై అరబ్ దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తే హమాస్ మరింత శక్తిని కూడగట్టుకుని దాడులకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడుల్లో సామాన్య పౌరుల మరణాలు పెరిగిపోతున్నాయని అరబ్ దేశాలు తెలిపాయి. వెంటనే ఇరువైపులా దాడులను విరమించుకోవాలని పిలుపునిచ్చాయి. అమెరికా విదేశాంగ మంత్రి అంటోని బ్లింకెన్‌తో భేటీ సందర్భంగా శనివారం వారు తమ ఆందోళనలను ఆయన ముందుంచారు. అయితే, కాల్పుల విరమణ వల్ల హమాస్‌కు పైచేయి లభిస్తుందని బ్లింకెన్ వివరించారు. వారు తిరిగి శక్తిని కూడగట్టుకుని మరింత తీవ్రమైన దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దౌత్యవేత్తలతో పాటు పాలస్తీనా అథారిటీ అధికారితో బ్లింకెన్ చర్చలు జరిపారు.

ఆత్మరక్షణ కోసమే గాజాలో దాడులు చేస్తున్నట్లుగా చెబుతున్న ఇజ్రాయెల్ వాదనను అంగీకరించలేమని ఈజిప్టు ప్రతినిధి అన్నారు. గాజాలోని పాలస్తీనా వాసులకు సామూహిక శిక్ష విధిస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. దీన్ని చట్టబద్ధ ఆత్మరక్షణగా పేర్కొనలేమని తెలిపారు. అయితే, బ్లింకెన్ మాత్రం తన వాదనను బలంగా వినిపించారు. గత నెల 7న హమాస్ జరిపిన హేయమైన దాడికి ఆత్మరక్షణగా ఇజ్రాయెల్ చేపడుతున్న చర్యలు వారి హక్కు అని పునరుద్ఘాటించారు. కాల్పుల విరమణ వల్ల వారి హక్కుకు భంగం కలిగించడమే అవుతుందని అరబ్ దేశాల దౌత్యవేత్తల సమక్షంలో బ్లింకెన్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ఆత్మరక్షణ హక్కుపై తమ మద్దతులో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. అయితే, మానవతా సాయం దృష్ట్యా ఇజ్రాయెల్ సైనిక చర్యలను తాత్కాలికంగా నిలిపివేయాలనే ప్రతిపాదనపై మాత్రం తాము సానుకూలంగా ఉన్నామన్నారు. తద్వారా గాజాలోకి పౌరులకు అవసరమైన సామగ్రి చేరేందుకు, విదేశీయులు ఈజిప్టుకి వచ్చేందుకు అవకాశం లభిస్తుందని ఆకాక్షించారు.

ఇజ్రాయెల్ మాత్రం దాడుల తాత్కాలిక నిలిపివేతకు కూడా సుముఖంగా లేనట్లు స్పష్టమవుతోంది. ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఈ విషయాన్ని శుక్రవారం స్పష్టం చేశారు. బందీలుగా చేసుకున్న తమ పౌరులను హమాస్ విడిచిపెట్టే వరకు దాడులను ఆపేది లేదని తేల్చి చెప్పారు. గాజాలో సామాన్యుల మరణాల పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఓ వర్గం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో దాడుల తాత్కాలిక నిలిపివేత వల్ల దీన్ని కొంతవరకు చల్లార్చే అవకాశం ఉందని అమెరికా భావిస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదే సమయంలో హమాస్ శక్తిని కూడగట్టుకునే ప్రమాదమూ ఉందన్న ఆందోళన వ్యక్తమవుతున్నాయని స్పష్టం చేశారు.



### ఆదాచేసిన సొమ్ముతో

# గరీబ్ కల్యాణ్ అన్నయోజన

### - ప్రధాని మోడీ

**భోపాల్, నవంబరు 5:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇద్దరు తమకుమారులకు ప్రాధాన్యం కల్పించేందుకు పార్టీలో ఆధిపత్యం కోసం ఒకరితో ఒకరు పోటీపడుతున్నారని ప్రధాని మోడీ విమర్శించారు. స్కామ్‌లు చేయకుండా ఆదా చేసిన నగదుతోనే గరీబ్ కల్యాణ్ అన్న యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సుమారు ఆరు దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాకే గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటయిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్‌లోని సివ్‌ని జిల్లాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో లక్షల కోట్ల రూపాయల స్కామ్‌లు జరిగాయి. కానీ బిజెపి అధికారంలోకి వచ్చాక అలాంటివి జరగలేదు. అలా ఆదా చేసిన నగదుతోనే భారత్‌లోని 80 కోట్ల మంది పేదలకు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ అందిస్తున్నాం. నేను పేద కుటుంబం నుంచి వచ్చాను. కరోనా సమయంలో అన్ని మూతపడితే పేదవారు తమ పిల్లలకు ఆహారం ఎలా పెడతారని ఆలోచించా. వారి కోసం ఉచిత రేషన్ అందించాలని నిర్ణయించి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ప్రారంభించాం. దీని ద్వారా ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు ఆహారం అందివ్వగలుగుతున్నారు. దీన్ని మరో ఐదేళ్లపాటు కొనసాగిస్తాం అని ప్రధాని తెలిపారు.

### కర్ణాటకలో ప్రభుత్వ అధికారి

# దారుణ హత్య

**బెంగళూరు, నవంబరు 5:** కర్ణాటక రాజధాని బెంగళూరులో దారుణం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ ప్రభుత్వ అధికారిణిని ఆమె ఇంట్లోనే హత్య చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రతిమ అనే 37 యేళ్ల మహిళ బెంగ ళూరులో మైన్స్ అండ్ ఎర్త్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తు న్నారు. ఇక ప్రతిమ బెంగళూరులోని సుబ్రహ్మణ్య పూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఉన్న దొడ్డకలసంద్ర లోని గోకుల అపార్ట్‌మెంట్‌లో ఒక్కరే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలోనే రోజు లాగే ఆఫీసుకు వెళ్లిన ప్రతిమ శనివారం రాత్రి8గంటలకు ఇంటికివచ్చింది. ప్రతిమను కారులో ఆఫీస్ నుంచి ఇంటికి తీసుకువచ్చిన డ్రైవర్ ఇంటి వద్ద దింపేసి వెళ్లి పోయాడు. ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లిన ప్రతిమ ఇక బయటికి రాలేదు. అయితే అర్ధరాత్రి వేల గుర్తుతెలి యని వ్యక్తులు ప్రతిమ ఇంట్లోకి ప్రవేశించి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే ఉదయం అయినా ఆమె ఇంట్లో నుంచి బయటికి రాలేదు. ఈ క్రమంలోనే ప్రతిమ సోదరుడు ఆమెకు ఫోన్ చేశాడు అయితే ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రతిమ ఫోన్ ఎత్తకపోవడంతో అతడు ప్రతిమ ఇంటికి వెళ్లాడు. అప్పుడే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇంటికి వెళ్లి ప్రతిమ సోద రుడు చూడగా ఆమె రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. దీంతో ఆమె చనిపోయినట్లు గుర్తిం చారు. ప్రతిమ దారుణ హత్యకు గురి కావడంతో ఆమె సోదరుడు విషయాన్ని పోలీసులకు చేర వేశాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. అయితే సంఘ టనా స్థలంలో వారికిఎలాంటి ఆధారాలు దొరక లేదు. దీంతో ప్రతిమకు బాగా తెలిసినవారే హత్యను చేసిఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# గాజాపై అణుబాంబు ప్రయోగించం

## మంత్రి వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



**ఇజ్రాయెల్, నవంబరు 5:** గాజాపై కొనసాగుతున్న యుద్ధంలో అణుబాంబును వదలడం తమ వద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని ఇజ్రాయెల్ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రధాని నెతన్యాహు తోసిపుచ్చారు. గాజాపై ప్రతిదాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ హమాస్ ఉగ్రవాదులను అంతంచేసే వరకు తమ పోరు కొనసాగుతుందని ఇజ్రాయెల్ స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ మంత్రి తాజా చేసిన వ్యాఖ్యలు మరింత కలవరపెట్టాయి. గాజాపై కొనసాగుతోన్న యుద్ధంలో అణుబాంబును ప్రయోగించడం కూడా తమవద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే, దీనిపై ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తక్షణమే స్పందిస్తూ.. మంత్రి చెప్పిన మాటలు వాస్తవదూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు లోబడి వ్యవహరిస్తున్నామన్నారు.

'గాజాపై జరుగుతోన్న యుద్ధంలో అణ్వాయుధాన్ని వినియోగించడం కూడా మా వద్ద ఉన్న ఒక ఆప్షన్. అక్కడ సామాన్యులు ఎవరూ లేరు. గాజాకు మానవతా సాయం అందించడం ఓ వైఫల్యమే అవుతుంది' అని స్థానిక రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇజ్రాయెల్ మంత్రి అమిచాయ్ ఎలియాహు పేర్కొన్నారు. అయితే మంత్రి వ్యాఖ్యలపై ప్రధాని నెతన్యాహు తక్షణమే స్పందించారు. ఎలియాహు వ్యాఖ్యలు వాస్తవ దూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఇజ్రాయెల్, ఐడిఎఫ్‌లు నడుచుకుంటున్నాయన్నారు. విజయం సాధించే వరకు గాజాపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రిని ప్రభుత్వ సమావేశాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

**2,500 స్థావరాలపై దాడి**

గాజాపై దాడులు ఉధృతం చేసిన ఇజ్రాయెల్ సేనలు అనేక హమాస్ అనుమానాస్పద భవనాలను నేల మట్టంచేస్తోంది. ఈక్రమంలో భూతల దాడులు మొదలుపెట్టనప్పటి నుంచి ఇప్పటివరకు 2,500 స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం వెల్లడించింది. హమాస్ ఉగ్రవాదులను తుదముట్టించే వరకు ఈ ముఖాముఖి పోరును కొనసాగిస్తామని, ఉగ్రవాదస్థానవాలు, వారి మౌలిక సదుపాయాలను నాశనం చేస్తామని స్పష్టం చేసింది.

# క్రిమియాలోని షిప్‌యార్డ్‌పై ఉక్రెయిన్ దాడి




### అత్యాధునిక నౌక ధ్వంసం

**మాస్కో, నవంబరు 5:** ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధంలో రష్యాకు మరో భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. మాస్కో కొన్ని నెలల క్రితమే నౌకా దళంలోకి ప్రవేశపెట్టిన అత్యాధునిక యుద్ధనౌకపై ఉక్రెయిన్ క్షిపణి దాడి చేసింది. రష్యా ఆధీనంలోని క్రిమియాలోని కెర్చ్ పోర్ట్ సిటీపై ఉక్రెయిన్ క్షిపణలతో విరుచుకుపడింది. ఒక్కసారిగా 15 క్షిపణులను ప్రయోగించింది. వీటిల్లో 13 క్షిపణులను రష్యా కూల్చేయగా మిగిలినవి లక్ష్యాలను ఛేదించాయి. దీంతో రష్యాకు చెందిన ఓ అత్యాధునిక నౌక ధ్వంసమైనట్లు సమాచారం. ఈ నౌకలో కిల్బిర్ క్షిపణులు ఉన్నట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకొలా ఒలెస్చుక్ వెల్లడించారు. దాదాపు 20 నెలలుగా చేస్తున్న యుద్ధంలో రష్యా వందల క్షిపణులను ఉక్రెయిన్‌పైప్రయోగించింది. 'మరో నౌక మాస్కోవా బాట పట్టింది' అని మైకొలా ఒలెస్చుక్ వ్యాఖ్యానించారు. గతేడాది ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాలు చేసిన క్షిపణి దాడిలో మాస్కోవా అనే భారీ యుద్ధనౌక మునిగిపోయిన విషయం తెలిసిందే.

తాజా దాడిలో రష్యా క్రూజ్ మిసైల్ క్యారియర్ అస్కోల్డ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొన్ని ఉక్రెయిన్ టెలిగ్రామ్ చానల్స్ వెల్లడించాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. ఈ యేడాది సెప్టెంబరులో ఉక్రెయిన్‌కు చెందిన కొన్ని లక్ష్యాలపై అస్కోల్డ్ దాడులు చేసింది. ఈ నౌకపై కిల్బిర్ మిసైల్ సిస్టమ్, పింట్‌సర్ మీడియం రేంజి మిసైల్ వ్యవస్థ, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ శతఘ్ని వ్యవస్థలను అమర్చారు.

# తీవ్రస్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం

## మెదడుపై దుష్ప్రభావాలుంటాయంటున్న వైద్యులు



**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలిలో నాణ్యత తగ్గిపోవడంతో అక్కడి ప్రాథమిక పాఠశాలలకు ఈ నెల 10 వరకు సెలవులు పొడిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వాయు కాలుష్యం వల్ల దుష్ప్రభావాలపై వైద్యులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. గాలి కాలుష్య ప్రభావం కేవలం ఊపిరితిత్తులపైనే కాకుండా శరీరంలోని ఇతర ముఖ్య అవయవాలపైనా చూపుతుందని చెబుతున్నారు. వయస్సులో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి గుండె, మెదడు ఇతర అవయవాల పనితీరుపై ప్రభావం చూపిస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఢిల్లీ నగరవాసుల్లో తలనొప్పి, ఆందోళన, చిరాకు, గందరగోళం తదితర కేసులు అకస్మాత్తుగా పెరిగాయని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణుల్లో ఈ సమస్యలు పెరుగుతున్నట్లు సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి పల్మనరీ మెడిసిన్ విభాగాధిపతి తెలిపారు. గాలిలో నైట్రోజన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ స్థాయిలు పెరగడంతో అవి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు.

నార్త్ కరోలినాలో పాఠశాలకు వెళ్లే చిన్నారుల్లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం గాలిలో నాణ్యత సూచీ పిల్లల గణిత సామర్థ్యాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని తేలినట్లు ఆయన వెల్లడించారు. అందువల్ల ఈ విషపూరిత గాలికి దూరంగా ఉండటమే ఏకైక మార్గమని సూచించారు. మరీ ముఖ్యంగా ఇలాంటి పరిస్థితుల నుంచి చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆస్తమా, శ్వాస, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఇళ్లలోనే ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఢిల్లీ వాయు కాలుష్య పరిస్థితిపై ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా స్పందించారు. వాయు కాలుష్యం బ్రెయిన్ స్ట్రోక్, డెమెన్షియా వంటి మానసిక సంబంధమైన ముప్పును పెంచుతుందని పలు అధ్యయనాలు పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. మనుషుల్లో ముఖ్యమైన అవయవాల పనితీరును దెబ్బతీసే ఈ ప్రమాదకర కాలుష్య స్థాయిలను తగ్గించేందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలన్నారు. ప్రతి శీతాకాలంలో వాయు నాణ్యత క్షీణిస్తోందని, దీనిపై పెద్ద ఎత్తు న చర్చలు జరుగుతున్నా నిర్దిష్టమైన చర్యలు ఉండటంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 50 శాతం కన్నా ఎక్కువ రోజుల్లో గాలి నాణ్యత ఆమోదయోగ్యం కాని రేంజ్‌లో కొనసాగుతోందని గణాంకాలు పేర్కొంటున్నాయన్నారు. తద్వారా ప్రజలు హానికరమైన వాయువుల ప్రభావానికి గురవుతారని ఆందోళన వ్యక్తంచేశారు.

ఇది శీతాకాలంలో మరింత తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం, గొంతులో ఇన్ఫెక్షన్, ఛాతీ బిగువుగా మయారడం, ఆందోళన, గందరగోళం, చిరాకు పెరగడం వంటి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వాయు కాలుష్యం చాలా పెద్ద సంక్షోభమని, దీన్ని తక్షణమే తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.



# నేపాల్‌లో మరోసారి భూకంపం

## అయోధ్యలోనూ కంపించిన భూమి

**కఠ్మాండు, నవంబరు 5:** హిమాలయ దేశం నేపాల్‌లో వరుస భూకంపాలతో వణికిపోతున్నది. ఆదివారం తెల్లవారు ఝామున మరోసారి భూప్రకంపనలు వచ్చాయి. ఉదయం 4.38 గంటలకు రాజధాని కఠ్మాండులో భూమి కంపించింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. కఠ్మాండుకు 169 కిలోమీటర్ల దూరంలో భూకంపకేంద్రం ఉందనిపేర్కొంది. అంతకు ముందు భారత్‌లోని అయోధ్యలో కూడా భూమి కంపించింది. ఆదివారం వేకువజామున 1.07 గంటలకు భూకంపం వచ్చింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని ఎన్‌సిఎస్ తెలిపింది.

# గాజాలో కాల్పుల విరమణ చేపట్టాలి

## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఇజ్రాయెల్, హమాస్ వార్ నేపథ్యంలో గాజాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. గాజాలోని అల్ షిఫా ఆసుపత్రి బయట అంబులెన్స్ పై ఇజ్రాయెల్ సేనల దాడిని ప్రస్తావిస్తూ ఈ ఘటన భయానకమని, సిగ్గుచేటని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. 5,000 మంది చిన్నారులు సహా 10,000 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది తమ కుటుంబాలతో సంబంధాలు కోల్పోయారని, ఆసుపత్రులు, అంబులెన్స్‌లపైనా బాంబుల వర్షం కురిపించారని ట్విటర్ వేదికగా ఆమె రాసుకొచ్చారు. శరణార్థ శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు సాగిస్తున్నారని, పాలస్తీనా మారణ హోమానికి స్వేచ్ఛా ప్రపంచానికి ప్రతినిధులమని చెప్పుకునే నేతలు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించేలా అంతర్జాతీయ సమాజం పూనుకోవాలని ప్రియాంక గాంధీ పిలుపు



ఇచ్చారు. కాగా గాజా సిటీలోని అల్ షిఫా ఆసుపత్రి వెలుపల అంబులెన్స్‌పై దాడికి తామే బాధ్యత వహిస్తామని ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించగా, పలువురికి గాయాలయ్యాయి. హమాస్ ఈ అంబులెన్స్‌ను ఉపయోగించడం వలనే తాము దాన్ని టార్గెట్ చేశామని ఐడిఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది.




# హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో వీడని ఉత్కంఠ

## దుండగుడితో చర్చలకు యత్నం

**బెర్లిన్, నవంబరు 5:** జర్మనీలోని హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉత్కంఠ పరిస్థితి కొనసాగుతోంది. ఓ దుండగుడు ఆదివారం తెల్లవారుఝామున 2 గంటల సమయంలో కారు సాయంతో విమానాశ్రయంలోకి దూసుకెళ్లాడు. భద్రతా సిబ్బందిని దాటుకుని ఎయిర్‌పోర్టులోకి చొరబడి తుపాకీతో గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఆపై ఇంధనం నింపిన సీసాలకు నిప్పంటించి గాల్లోకి విసిరాడు. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఎయిర్ పోర్టు సిబ్బంది ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత దుండగుడు కారును ఓ విమానం కింద పార్క్ చేశాడు. ఈ ఘటన జరిగిన సుమారు 12 గంటలు గడుస్తున్నా అతడితో చర్చలు జరిపేందుకు ఇంకా హాంబర్గ్ పోలీసులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాశ్రయంలోకి ప్రవేశించడం పోలీసులకు సాధ్యం కాలేదు. కుటుంబ వివాదం కారణంగానే దుండగుడు ఇలా ప్రవర్తించినట్లు తెలిసింది. తన కుమార్తెను అపహరించుకుపోయాడంటూ అతడి భార్య పోలీసులకు ఫోన్ చేసి చెప్పింది. ఆమె బాలికతో కలిసి స్టేజ్‌లో ఉండగా బెక్స్ హూడ్ నుంచి వచ్చిన నిందితుడు చిన్నారిని బలవంతంగా లాక్కునిపోయాడని జర్మన్ వార్తాసంస్థ పేర్కొంది. దీంతో హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నిందితుడి వద్ద 4 ఏళ్ల వయసున్న కుమార్తె కూడా ఉండటంతో పోలీసు అధికారులు దూకుడు ప్రదర్శించలేకపోతున్నారు.

చర్చలద్వారా అతడి చెరలో ఉన్న బాలికను విడిపించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం మానసిక నిపుణుల సాయం కూడా తీసుకుంటున్నారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం, ఇతర విమానాలను అధికారులు అక్కడి నుంచి తరలించారు. టెర్మినల్ నుంచి ప్రయాణికులను పూర్తిగా ఖాళీ చేయించారు. ఈ పరిణామంతో సుమారు 3 వేల మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. 60 విమానాల రాకపోకలను ముందు జాగ్రత్తగా రద్దు చేశారు.

### నిజ్జర్ హత్య దర్యాప్తును

# తారుమారు చేస్తున్నారు

### భారత రాయబారి ఆరోపణ!

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసును ఉద్దేశపూర్వకంగానే ఓ కెనడా సీనియర్ అధికారి దెబ్బతీశాడని అక్కడి భారత హైకమిషనర్ సంజీవ్ వర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన ది గ్లోబ్ అండ్ మెయిన్ అనే పత్రికతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉందన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలను బలపరిచే ఆధారాలుంటే సమర్పించాలని వర్మ డిమాండ్ చేశారు.

ఈ కేసు దర్యాప్తులో వారికి భారత్ సహకరించడానికి అవసరమైన ఆధారాలను మాత్రం ఇప్పటి వరకు సమర్పించలేదన్నారు. ఆధారాలు ఎక్కడున్నాయి? దర్యాప్తులో ఏమి తేలింది. నేను ఒక అడుగు ముందుకేసి చెబుతున్నాను. కేసు దర్యాప్తుమొత్తాన్ని తారుమారుచేశారు. ఈ హత్యలో భారత్ ఆ దేశ ఏజెంట్లు ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి సూచనలు జారీ అయ్యాయి అని వర్మ వివరించారు. తనకు, సహచర దౌత్యవేత్తలకు కెనడాలో పొంచి ఉన్న ముప్పును కూడా ఆయన వివరించారు. నా భద్రత విషయంలో ఆందోళనగా ఉన్నాను అని వ్యాఖ్యానించారు. నిజ్జర్ హత్యాకేసుకు సంబంధించి భారత దౌత్యవేత్తల సంభాషణలను ఎలాసేకరించారో చూపమనండి. స్వరాన్ని అనుకరించి మాట్లాడిన మాటలు కాదని నిరూపించండి అని వర్మ డిమాండ్ చేశారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# విద్య తో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి



అత్తిలి- నవంబర్ 5( ప్రభాత వార్త):విద్యకే ప్రాధాన్యతనిచ్చే నేటి రోజుల్లో క్రీడల్లో కూడా రాణిస్తున్న తీరు అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మాంటిస్సోరి స్కూలు క్రీడా ప్రాంగణంలో ఈనెల రెండవ తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ రోలర్ ఇన్ లైన్ హాకీ, ఆర్టిస్టిట్ పోటీల లో మంత్రి కారుమూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడ నైపుణ్యం ఆహుతులను అలరించింది. అనంతరం ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఏషియన్ ఛాంపియన్ షిప్ లో పథకాలు సాధించిన స్కేటర్స్ కు అసోసియేషన్ ప్రకటించిన నగదు ప్రోత్సాహకాలను మంత్రి కారుమూరి చేతుల మీదుగా అందజేశారు. ఈ పోటీలో గెలుపొందిన రోలర్, ఇన్ లైన్ హాకీ క్రీడాకారులకు మంత్రి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, డిసిఎంఎస్ డైరెక్టర్ పెన్మేత్స సుబ్బరాజు, వైఎస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, ఎంఈఓ ఎస్ శ్రీనివాసరావు, కళాశాల అసోసియేషన్ నాయకులు ప్రగతి రాజ్, యాతం చంద్రశేఖర్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# మర్రితప్పలో దేశం గ్యారంటీ ప్రచారం



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నరసాపురం మండలం మరితిప్ప గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ- ఇది బాబు గ్యారంటీ అనే కార్యక్రమం లో భాగంగా నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు వాతాడి ఉమా సూపర్ సిక్స్ పథకాలు అయినటువంటి మహాశక్తి ,అన్నదాత యువగలం, బిసి రక్షణ చట్టం, సురక్షిత మంచినీరు, పూర్ రిచ్ అనే పథకాల గురించి పూర్తి వివరంగా తెలియజేసారు అలాగే వాటర్ లిస్టు వెరిఫికేషన్ చేసి తొలగింపులు మరియు చేర్పులు ఈరోజు అభ్యంతరాలు ఉ ంటే ఈ గ్రామాల్లో ఉన్న ఫారం -6 నింపి ఇవ్వాలని తెలియజేశారు ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని దీనికి సంబంధించిన డేటా ఎంట్రీ ఇంటింటా తిరిగి బూత్ కన్వీనర్లు ఇతర టిడిపి నాయకులు బాండ్లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లూరి సూర్యనారాయణ గ్రామ టిడిపి అధ్యక్షులు శ్రీ గొర్ల సూర్యనారాయణ , మన్నె బాలకృష్ణ (ఐటిడిపి మెంబర్), మన్నె రామకృష్ణ గొర్ల వెంకన్న మైనం ప్రసాద్ కుమార్ కైలా ముత్యాలరావు, మన్నె తాతయ్య ఇతర టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాకు పూర్తి బాధ్యత బి ఎల్ ఓలదే

## - స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి
## - పలు మండలాల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన





పాలకొల్లు: నవంబరు 05 ప్రభాతవార్త : తప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి బి.ఎల్.వో లను ఆదేశించారు. అదివారం పాలకొల్లు మండలం దిగమర్రు గ్రామంలో పోలింగు కేంద్రం వద్ద స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా జరుగుతున్న స్పెషల్ కాంపెయిన్ ను జిల్లా కలెక్టరు సందర్శించారు. ఓటర్ల జాబితాలను పరిశీలించి బి.ఎల్.ఓలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగు సమయం లో ఓటర్ల జాబితాలకు పూర్తి బాధ్యత బి.ఎల్.ఓ లదేనని తెలిపారు. జాబితాలో అక్కడక్కడ ఫోటో లు లేకుండా ఉన్న ఓటర్ల ను గమనించి ఫోటోలను తప్పకుండా అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఫారం 6 , ఫారం 8 లు ఎన్నెన్ని వచ్చాయి ఎలా పరిష్కరించారని జిల్లా కలెక్టరు ప్రశ్నించారు. 100 ఏళ్ళు దాటినా వారు ఎంత మంది ఉన్నారని ఆమె అడిగారు. డెత్ ఓటర్లు డూప్లికేషన్లు లేకుండా చూడాలని, స్పెషల్ కాంపెయిన్ తర్వాత ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాల క్రాస్ చెక్ చేసి చూడాలని అన్నారు. ఇరు పార్టీల బి.ఎల్.వో లతో మాట్లాడి స్పెషల్ కాంపెయిన్ ఎలా జరుగుతుందని అడిగారు. అర్హులైన వారందరిని ఓటర్లు గా చేర్పించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు. జిల్లా కలెక్టరు వెంట ఆర్డీవో యం అచ్యుత అంబరీష్ , పాలకొల్లు నియోజక వర్గం ఇఆర్వో, డియల్డివో కెసిహెచ్ అప్పారావు,తహాశీల్దారు సి హెచ్ పెద్ది రాజు, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మేటి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కారుమూరి



. అత్తిలి – నవంబర్ 5( ప్రభాత వార్త ): శెట్టిబలిజ సంఘ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి సంఘానికి చేసిన సేవలు అభినందనీయమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి లో కొత్తగా ఏర్పాటు చేసిన దొమ్మేటి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు .అత్తిలి డిగ్రీ కళాశాల వద్ద నిర్వహించిన బహిరంగ సభలో దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు . వెనుక బడిన కులాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ 25 శెట్టిబలిజ సంఘీయులు అందరు ఏకత్రాటిపై రావాలని కోరారు. శెట్టిబలిజ కులస్తులు విద్యావంతులు కావాలని శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బలతమ్మయ్య కోరారు. గంటా విజేత , బండి వెంకట లక్ష్మి కడలి రాం ప్రసాద్ , శెట్టిబలిజ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తణుకు నియోజకవర్గ ఇన్చార్జి జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్ తదితరులు మాట్లాడారు. , తొలుత శెట్టిబలిజ సంఘ నాయకులు కెవిస్ గట్టు గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీ ని అత్తిలి బస్సు స్టాండ్ వరకు నిర్వహించారు.




# ఆ ఇద్దరికి బాబు ఏం చెప్పారు...



ప్రభాతవార్త-ఉండ్రాజవరం : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయడు స్కిల్ కేసులో 52 రోజుల జ్యూడిషియల్ కస్టడీ అనంతరం మధ్యంతర బెయిల్ పై విడుదలయ్యారు. రాజమండ్రి జైలు నుండి వస్తున్న చంద్రబాబుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. కారులో నుండే ప్రజలకు, టిడిపి నేతలకు అభివాదం చేస్తూ చంద్రబాబు ముందుకు సాగారు. ఇదిలా ఉంటే చంద్రబాబు యాత్ర నిడదవోలు తణుకు నియోజకవర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. తణుకు నిడదవోలు నియోజకవర్గాల్లో ఇద్దరి నేతలను దగ్గరకు తీసుకోవడం, వారితో మాట్లాడడం, వెను వెంటనే వారు పాదాభివందనం చేయడం చూస్తుంటే, వారిద్దరికీ అధినేత ఏదో భరోసా ఇచ్చారనే సంకేతం అటు టిడిపి ఇటు జనసేన శ్రేణుల్లో ప్రచార పర్వం ఊపందుకుంది.నిడదవోలు నియోజకవర్గంలో పెరవలి జంక్షన్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిడదవోలు టిడిపి ఇంచార్జి బూరుగుపల్లి శేషరావు ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. మరో వైపు టిడిపి విజయాన్ని కాంక్షిస్తూ నియోజకవర్గంలో ఓటర్లను చైతన్య పరుస్తూ పర్యటనలు చేస్తున్న కుందుల సత్యనారాయణ పార్టీ అభిమానులతో కలిసి చంద్రబాబు నాయుడుకు స్వాగత ఏర్పాట్లు చేశారు . కుందుల సత్యనారాయణ, అతని మద్దతు దారులకు చంద్రబాబు నాయుడు నమస్కార పూర్వక అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పెరవలి జంక్షన్ లో పార్టీ శ్రేణులతో చంద్రబాబు రాకకోసం ఎదురు చూస్తున్న బూరుగుపల్లి శేషరావు వద్దకు రాగానే కారుడోరు తీసి శేషరావును దగ్గరికి పిలిచి ఏదో మాట్లాడటం, వెంటనే కృతజ్ఞతగా శేషారావు చంద్రబాబు పాదాలకు నమస్కారం చేయడం జరిగింది. తణుకు నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జి ఆరిమిల్లి రాధాకృష్ణ, జనసేన నేత విడివాడ రామచంద్ర రావు ల శారధ్యంలో టిడిపి, జనసేన శ్రేణులు కలిసి చంద్రబాబు నాయుడుకు ఘనంగా స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు జనసేన నేత విడివాడ రామచంద్ర రావు ను దగ్గరకు పిలిచి భుజం మీద చేయి వేసి ఏదో చెప్పారు, వెంటనే కృతజ్ఞతగా విడివాడ చంద్రబాబు నాయడుకు పాదాభివందనం చేసారు. రాజమండ్రి నుండి మధ్యంతర బెయిల్ వస్తున్న చంద్రబాబు నాయుడుకు ఈ రెండు నియోజకవర్గాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు.

**ఆ ఇద్దరికి బాబు భరోసా ఇచ్చినట్లేనా :**

తణుకు నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన తరువాత తెలుగు తమ్ముళ్లలో కొంత నైరస్యం కనబడుతుంది. తణుకు అభ్యర్థిగా విడివాడ రామచంద్రరావు నిలబడతారు ప్రజలందరూ గెలిపించాలని పవన్ కళ్యాణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు . అప్పటికి జనసేన టిడిపి పొత్తు పై ఇంకా ప్రకటన రాలేదు. చంద్రబాబు స్కిల్ కేసులో జైలుకు వెళ్లడం, చంద్రబాబుతో భేటీ అనంతరం పవన్ కళ్యాణ్ టిడిపి జనసేన పొత్తు ఖరారు చేయడంతో తణుకు టీడీపీలో అంతర్మథనం మొదలయ్యింది. ఇప్పుడు టిడిపి అధినేతే నేరుగా విడివాడ అభ్యర్థిత్వం ఖరారు చేసారనే చర్చ మీడియా ఛానల్లో సైతం పెద్దఎత్తున ప్రచారం జరగడంతో జనసేన శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. నిడదవోలు నియోజకవర్గం లో టిడిపి అభ్యర్థి ఎవరైనా అంశంపై సస్పెన్స్ కొనసాగుతుంది . గతంలో నిడదవోలు పర్యటన కు వచ్చిన సందర్భంలో సమర్థవంతమైన అభ్యర్థికే టిక్కెట్ ఇస్తానని చంద్రబాబు నాయుడు ప్రకటన చేయడంతో ఆశావాహులు వారి ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు.ప్రస్తుతం చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలు నుండి వస్తూ బూరుగుపల్లి శేషారావును దగ్గరికి పిలిచి ఏదో చెప్పడం, వెంటనే శేషారావు ఆయనకు పాదాభివందనం చేయడం చూస్తే శేషారావుకు భరోసా ఇచ్చారన్న సంకేతం పార్టీ శ్రేణుల్లో చర్చగా మారితే, శేషారావు అభిమానులకు రెట్టించిన ఉత్సాహాన్ని ఇచ్చింది.



# భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు గ్యారంటీ



నరసాపురం ప్రభాతవార్త నర్సాపురం పట్టణం 44,42,32 బూత్ లలో భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు షూరిటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించి చంద్రబాబు నాయుడు రైతులకు మహిళలకు యువతీ యువకులకు ఇస్తున్న పథకాల గురించి వివరించి బాండ్స్ అందజేశారు. అనంతరం ప్రజావేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ శాసనమండలి చైర్మన్ పాలిటి బ్యూరో సభ్యులు మహమ్మద్ అహమ్మద్ షరీఫ్ నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు గారు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ జక్కం శ్రీమన్నారాయణ కొల్లు పెద్దిరాజు మరియు బూత్ కన్వీనర్స్ షేక్ యూనిస్ బేగం ఎండి మౌలాలి ఖాన్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కెఎటి ఒలింపియాడ్ లెవెల్-1 పరీక్షలో చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రభాతవార్త-ఏలూరు :ఏలూరు నగరంలోని విద్యానగర్ ప్రాంతంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (కెఎటి) మొదటి లెవల్-1 పరీక్షలో ఒలంపియాడ్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి హవా కొనసాగించారు. ఈ పరీక్షలకు విద్యానగర్ బ్రాంచ్ నుండి (ఎమిటి)లో 22 మంది, పాట్ (ప్రిఎటి)లో 18 మంది, చాట్ (సిహెచ్ టీ)లో 17 మంది మొత్తం 57 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్. బలరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాట్ ఒలింపియాడ్ లెవెల్ -1లో 57 మంది విద్యార్థులు అర్హత సాధించటం చాలా గొప్ప విషయమని, ఏలూరు రీజియన్ లోనే అత్యధిక అర్హత సాధించిన విద్యార్థులు విద్యానగర్ బ్రాంచ్ కు చెందిన వారు కావడం అభినందనీయమన్నారు. తమ పాఠశాలలో ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎంపీసీ విద్యాబోధన చేయడం వల్లే ఇది సాధ్యమైందని విద్యార్థులు వివరించారు. శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం పార్థసారథి మాట్లాడుతూ ఇటువంటి విజయాలు విద్యార్థులు మరెన్నో సాధించాలనీ ఆకాంక్షిస్తూ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు మరింత జ్ఞానాన్ని పెంపొందించుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక కోఆర్డినేటర్ సీహెచ్. ఉదయభాస్కర్, పాఠశాల ఇన్చార్జ్ గిరిధర్, డీన్ లక్ష్మణ్ కుమార్, సి-బ్యాచ్ ఇన్చార్జ్ ఎస్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, ఉపాద్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రోత్సహిస్తే చిన్నారులు అద్భుతాలు చేస్తారు : కలెక్టర్ ప్రశాంతి




భీమవరం నవంబరు 5 ప్రభాతవార్త : చిన్నారులకు అవకాశాలు కల్పించి,ప్రోత్సాహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు.ఆదివారం బాలోత్సవం వేడుకలు సందర్భంగా స్థానిక చింతలపాటి బాపిరాజు హైస్కూల్లో బాల లోత్సవం, పిల్లల సంబరాల పేరిట అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీలను జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ చిత్రలేఖనంలో ప్రతిభ మరుగున పడకుండా ఎల్లప్పుడు అభ్యాసనం చేస్తూ ఉండాలని, అప్పుడే సరైన మార్గంలో ప్రగతి కనపడుతుందన్నారు. బాలల్లో సృజనాత్మ కతతో పాటు నైతిక విలువలు పెంపొందించాలన్నారు. పోటీతత్వం ఉన్నప్పుడే విజయాలకు దగ్గరవుతారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లల పట్ల ఈ విషయాల్లో మంచి అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యస్తుందని కేవలం విద్య వలన అభివృద్ధి సాధ్యమని అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దాతలు స్వచ్ఛంద సంస్థలు విద్యా విధానికి, విద్యార్థిని విద్యార్థులకు చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు ప్రజలు మద్దతే కాదు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. .ప్రఖ్యాత చిత్ర కారుడు అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీల నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. 3 విభాగాల్లో పోటీలను జూనియర్స్ (ప్రకృతి దృశ్యం), జూనియర్స్ ( మన పండుగలు), సినియర్స్ (పర్యావరణ పరిరక్షణకై మన బాధ్యత) విభాగాల్లో పోటీలు జరపడం, గెలు పొందిన వారికి బహుమతులు ఇవ్వడం చాలా అభినందనీయం అన్నారు. చిత్రలేఖనం ఎగ్జిబిషను పరిశీలించి ఆనందం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టరు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యా ర్థులు గీచిన చిత్రలేఖనం ఎగ్జిబిషను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ప్రతి చిత్రలేఖనం పరిశీలించి ,అయా చిన్నారులు ఏమి చదువుతున్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు అడిగి తెలుసుకుని వారిని జిల్లా కలెక్టరు అభినందించారు. విద్యార్థి విద్యార్థులకు చిత్రలేఖనం చార్టు కాఫీలను జిల్లా కలెక్టరు అందజేశారు. అడవి బాపిరాజు మనవరాలు కాళ్ళకూరి పద్మావతి పూల బోకేను జిల్లా కలెక్టరు అందజేసి, ఘన స్వాగతం పలికారు. అడవి బాపిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, తహాశీల్దారు వై రవి కుమార్, ప్రధానోపాధ్యాయులు సి హెచ్ నిర్మలా కుమారి, బి శ్రీనివాస రావు, అడవి బాపిరాజు మనవరాలు కాళ్ళకూరి పద్మావతి, చెరుకువాడ రంగ సాయి, కంతేటి వెంకట రాజు, ఇందుకూరి ప్రసాద రాజు, వసుధ కృష్ణం రాజు, కె రామ కృష్ణం రాజు, కె శివ రామ రాజు, సాగి రాజు జానకి రామ రాజు, బి వెంకటపతి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి సమాన ప్రాధాన్యత : మంత్రి కారుమూరి



అత్తిలి – నవంబర్ 5( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి మండలం పాలూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు.పాలూరు సొసైటీ భవనానికి స్థలాన్ని దానమిచ్చిన అల్లూరి సత్యనారాయణ రాజు, సీతమ్మ దంపతుల విగ్రహాలను అవిష్కరించి వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , మండల వైసిపి అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ ,జెడ్పిటిసి సభ్యురాలు అడ్డాల జానకి , కంకటాల సతీష్ , రంభ సూరిబాబు , కోరుకొల్లు వెంకట్రావు , మద్దాల శ్రీనివాస్ , అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు,పాలూరు సర్పంచ్ తానుకొండ దయా మణి , ఉప సర్పంచ్ రాపేటి సింహాచలం , ఎంపిటిసి .శరగడం రామలింగ విష్ణుమూర్తి , జిల్లా వ్యవసాయాధికారి జెడ్ . వెంకటేశ్వరరావు , శ్రీహరిరాజు , ఎంపిడిఓ మహమ్మద్ అమీలు జామా , దిరిశాల నాగబాబు , చిటికన వెంకట్రావు,మండల ఉ పాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, ఉరదల్లపాలెం సర్పంచ్ సింగంశెట్టి శ్రీనివాస్, పెన్మెత్స రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# బి ఎల్ ఓ లు తప్పులులేని ఓటర్ల జాబితా సిద్ధంచేయాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబరు 5 ప్రభాతవార్త : తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడానికి బి ఎల్ ఓ లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.ఆదివారం పురపాలక సంఘం పరిధిలో చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాల, రూరల్ గ్రామం గొల్లవానితిప్ప గ్రామంలో ఏర్పాటుచేసిన స్పెషల్ సమ్మరీ రివిజన్లో భాగంగా జరుగుతున్న స్పెషల్ కాంపెయిన్ ను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేశారు. ఓటర్ల జాబితాలను పరిశీలించి బి.ఎల్.ఓలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగు సమయంలో ఓటర్ల జాబితాలకు పూర్తి బాధ్యత బి.ఎల్.ఓ లదేనని తెలిపారు. జాబితాలో అక్కడక్కడ ఫోటో లు లేకుండా ఉన్న ఓటర్ల ను గమనించి ఫోటోలను తప్పకుండా అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఫారం 6 , ఫారం 8 లు ఎన్నెన్ని వచ్చాయి ఎలా పరిష్కరించారని జిల్లా కలెక్టరు ప్రశ్నించారు. 100 ఏళ్ళు దాటినా వారు ఎంత మంది ఉన్నారని ఆమె అడిగారు. డెత్ ఓటర్లు డూప్లికేషన్లు లేకుండా చూడాలని, స్పెషల్ కాంపెయిన్ తర్వాత ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాల క్రాస్ చెక్ చేసి చూడాలని అన్నారు. ఇరు పార్టీల బి.ఎల్.వో లతో మాట్లాడి స్పెషల్ కాంపెయిన్ ఎలా జరుగుతుందని అడిగారు. అర్హులైన వారందరిని ఓటర్లు గా చేర్పించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు. జిల్లా కలెక్టరు వెంట భీమవరం నియోజక వర్గం ఇఆర్వో, ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, తహాశీల్దారు వై రవికుమార్, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులకు వ్యతిరేకంగా

## టిడిపి దళిత నేతల నిరసన



నిడదవోలు నవంబర్ 5 (ప్రభాతవార్త): దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ టిడిపి దళిత నేతల ఆధ్వర్యంలో .దళితులందరూ ఏకమై ఓటు అనే ఆయుధంతో జగన్ రెడ్డికి బుద్ధి చెబుదామంటూ నిడదవోలు నియోజకవర్గ టీడీపీ దళిత నేతలు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో దళిత యువకుడు శ్యామ్ కుమార్ పై దాడిని నిరసిస్తూ తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ బూరుగుపల్లి శేషారావు సూచన మేరకు నిడదవోలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకీ దళితులపై రాష్ట్రంలో దాడులు, అత్యాచారాలు, భౌతిక దాడులు జరుగుతున్నా, సీఎం జగన్ రెడ్డి ఏ మాత్రం మాట్లాడకపోవడం దారుణమని విమర్శించారు. దళితుల ఓట్లతో గెలిచిన జగన్ రెడ్డి, చివరికి వారిని విస్మరించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు పాల్గొన్నారు .

## శ్రీ సత్య సాయి సేవ కేంద్రాల ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు



నిడదవోలు నవంబర్ 5 (ప్రభాతవార్త): శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో శ్రీ సత్యసాయి సేవా కేంద్రం లో జిల్లా అధ్యక్షులు శ్రీ బలుసు వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం సేవా సభ్యులను పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి సబ్ జోన్ కన్వీనర్లు,భజన మండలి,సమతి కన్వీనర్లు,జిల్లా సంఘ పథాధికారులు,సాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 2024 వ సంవత్సరానికి నూతనంగా సత్యసాయి సేవా సంస్థల వార్షిక సేవాప్రణాళిక సమావేశం ఆమోదించింది భగవాన్ సత్యసాయి బాబా వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో పలువురు సాయి భక్తులు పాల్గొన్నారు

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



కామవరపుకోట, నవంబర్ 2, ప్రభాతవార్త. :తపన ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతలలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళల స్వయం ఉపాధికి కృషి చేయటం అభినందనీయమని గుంటుపల్లి పంచాయతీ సర్పంచ్ గోరిక దాసు అన్నారు. గురువారం కామవరపుకోట మండలం గుంటుపల్లి పంచాయతీ కొల్లివారిగూడెం గ్రామంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గుంటుపల్లి సర్పంచ్ గోరిక దాసు చేతుల మీద గా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ గారపాటి సీతారామాంజనేయ చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా 2008 నుండి నిస్వార్ధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సామాన్య విషయం కాదని అన్నారు. కొల్లివారి గూడెం గ్రామంలో మూడు నెలల పాటు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించడం జరుగుతుందని,మండలంలోని కామవరపుకోట, రావికంపాడు లో కూడా తపన ఫౌండేషన్ ద్వారా కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని తపన ప్రతినిధి శివగణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బేతిన వెంకట్రావు, బాహుబలెంద్రుని బలవర్ధిరాజు, బాహుబలెంద్రుని రంగపతి రాజు, బేతిన నారాయణ రావు ,కొమ్మిన కేశవరావు, పామర్తి రాంబాబు ,రాత్తయ్య, కొల్లిపాం రామకృష్ణ , సుదర్శన్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అండగా ఉంటే సమస్యలపై పోరాడుతా

## - మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య




ముసునూరు/ చాట్రాయి, నవంబర్5, ప్రభాతవార్త : ప్రజలు తనకు అండగా ఉంటే ప్రజా సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య చెప్పారు. ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు ఎన్నో ఉన్నాయని పోరాట చేయకుంటే ఏది సాధించలేమని అన్నారు. రాజకీయ నాయకులు చేయాల్సిన పనులు చేయకుండా పబ్బం గడుపుకుంటుంటే ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏళ్ల తరబడి రోడ్లు మరమ్మతులు చేయకుండా ఉన్నప్పటికీ ప్రజలు మాట్లాడలేకపోవటం వల్ల ప్రజా ప్రతినిధులు ప్రజల్లో తిరుగుతున్నారని నిలదీసే సత్తా ప్రతి ఒక్కరుకి రావాలని అప్పుడే గ్రామాలు బాగుపడతాయని చెప్పారు. తాతలు నాటి నుండి కూడా గ్రామాల్లో పెద్దగా మార్పు కనపడటం లేదని దీనికి ప్రజలు చైతన్యం కాకపోవటమే ముఖ్య కారణం అని ఆయన స్పష్టం చేశారు. ఓట్లు వేయించుకుని విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పట్టించుకోకపోవడంతో పేదవాడి జీవనం విధానంలో ఎటువంటి మార్పు రావటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడికి ఇప్పటికీ ఓటు హక్కు తప్ప మరి ఇతర సంపద చేకూరలేదని దానినే ఆయుధంగా చేసుకుని పనిచేయని ప్రజాప్రతినిధులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే సర్పంచులను, ఎంపీటీసీలను, జడ్పిటిసి లను, ఎమ్మెల్యేలను ప్రజలు ఎన్నుకుంటున్నారని కానీ ప్రజా ప్రతినిధులు సమస్యలను పట్టించుకోకుండా ఐదేళ్లు కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.




గ్రామాల్లో సమస్యలు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యేకు చెప్పాలని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాల్సిన బాధ్యత ఉంటుందని విషయం ప్రజలందరూ తెలుసుకోవాలని ఆయన కోరారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు దాటినా పేదవాడి జీవన విధానం మాత్రం మారకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామాల్లో చదువుకున్న ప్రతి యువకుడు ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనోపాధిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని మన దగ్గర యువకులకు ఉపాధి ఎందుకు కల్పించరని ప్రశ్నించాలని చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న చిన్నపాటి సమస్యలు కూడా పరిష్కారం చేయకుండా ప్రజలతో ఓట్లు వేయించుకుని నాయకులుగా చలామణి అవుతున్నారని దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఆలోచనతోనే తాను రంగంలోకి దిగి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. తాను 2009లో శాసన సభ్యుడిగా ఎన్నిక కాగా అప్పట్లో ఆంధ్ర తెలంగాణ ఉద్యమాలు కారణంగా కొంతమేర అభివృద్ధి చేయలేకపోయారని అయితే తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు అందించానని ఈ విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. మీ అందరూ సహాయ సహకారాలు ఉంటే నూజివీడు నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తిగా హామీ ఇస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# పోలవరం..యడవల్లి రోడ్డుకు 1.90 కోట్లు మంజూరు

## - హర్షం వ్యక్తం చేసిన చెలికాని





చాట్రాయి, నవంబర్5, ప్రభాతవార్త : పోలవరం నుండి యడవల్లి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండగా ఎన్నో ఏళ్ల నుండి బీటీ రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.కాగా ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా 1.90 కోట్లు నిధులు మంజూరు చేయడంతో ఆ రోడ్డుకు మహార్దశ కలిగే అవకాశాలు కనపడుతున్నాయి. సుమారు 50 ఏళ్లుగా ఈ రోడ్డు తారు రోడ్డుగా మార్చాలని వ్యవసాయానికి రైతులు తమ భూములలోకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కొంతమేర సిమెంట్ రోడ్డు నిర్మాణం అయినప్పటికీ సుమారు మూడు కిలోమీటర్లు రోడ్డు అద్వానంగా ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తులు పొలం నుండి తీసుకురాటానికి అష్ట కష్టాలు పడుతున్నారు. దీనిపై ఆ గ్రామం మాజీ సర్పంచ్ ప్రస్తుత పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు(బాబ్జి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం రైతులకు ఎంతో అవసరమని నిధులు కేటాయించాల్సిందిగా పలుమార్లు వేడుకోగా ఇటీవల నిధులు మంజూరు అయ్యాయి. దీనిపై పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాఘవేంద్రరెడ్డి రోడ్డు పరిస్థితిని పరిశీలించి పనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అయన చెప్పారు.

**రైతుల చిరకాల వాంఛ : చెలికాని**

పోలవరం నుండి యడవల్లి వెళ్లే రోడ్డు బీటీ రోడ్డుగా మార్చాలని రైతుల చిరకాల వాంఛ అని చెలికాని సత్య ధర్మ రావు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ నుండి నిధులు మంజూరు కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఎంపీల కృషి ఫలితంగా నిధులు మంజూరు అయ్యాయని వారిద్దరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటుగా అదే రోడ్ లో తమ్మిలేరు కాలవ పై కాజ్ వే నిర్మాణం చేయాలని కూడా వారికి తెలియ చెప్పడం జరిగిందని దీనికి కూడా ప్రతిపాదనలు పంపామని కాజువే నిర్మాణానికి కూడా నిధులు కేటాయించాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు. తమ్మిలేరు కాలవపై కాజ్ వే నిర్మాణం జరిగితే జిల్లా కేంద్రమైన ఏలూరు వెళ్లేందుకు సుమారు ఏడు గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కేంద్రానికి దూరం కూడా తగ్గిపోతుందని దీనిపై ఎంపీ ఎమ్మెల్యే దృష్టి పెట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికల లోపే కాజ్ వే నిర్మాణం కూడా చేపట్టాలని కోరినట్లు ఆయన చెప్పారు.

# శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



నిడదవోలు నవంబర్ 5 (ప్రభాతవార్త): తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు శ్రీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన అర్చకులు ఎన్ వి కె శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.ఆదివారం ఆదాయం వివరములు. దర్శనం :37,940/-.అన్నదానం:2270/- ప్రసాదం వలన: 40,040/- ఇతరటికెట్స్: 1,07,343/- మొత్తము. : 1,87,593/- భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఫౌండర్ ట్రస్టీ చెంబర్ అండ్ చైర్మన్ శ్రీ దేవులపల్లి రవికంచర్ల మరియు ధర్మకర్తమండలి సభ్యులు (శ్రీ గాజుల రంగారావు, శ్రీ అయినీడి వెంకట కృష్ణ, కార్యనిర్వహణ అధికారి ఆల్లూ నీలకంఠం పర్యవేక్షించారు.

వర్ష భావం వల్ల నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించిన ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు.



చింతలపూడి ప్రభాతవార్త నవంబర్5: చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి సమ్మట వారి గూడెం ఏసీ అగ్రహారం పోతునూరు శివాపురం గ్రామాల్లో వర్ష భావం వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన ఏలూరు ఎంపీ కోటగిరి .శ్రీధర్ ,ఎంపీపీ రాంబాబు నాయక్, ఏఎంసీ చైర్మన్ జానకి రెడ్డి, జెడ్పిటిసి నీరజ, వ్యవసాయ శాఖ ఏడి బి. నాగ కుమార్, ఏవో మీనా కుమారి, వైసీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాణా సంచా దుకాణాలు పరిశీలించిన పోలీసులు



అత్తిలి – నవంబర్ 5( ప్రభాత వార్త ):తణుకు పట్టణ పరిధిలో బాణసంచా అమ్మకపు దుకాణాలు, బాణసంచా గోడౌన్లు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాస్ పరిశీలించారు.దుకాణాల వద్ద ఏర్పాటుచేసిన నీళ్ల డ్రమ్ములు , మంటలను ఆర్పే యంత్రాలను , ఇతర భద్రతా పరికరాలను పరిశీలించారు.

# పాలకొల్లులో దేశం భారీ కార్యక్రమం



పాలకొల్లు, నవంబర్5 ప్రభాతవార్త : పేదలు, మహిళలకు అండగా తోడుగా ఈనెల 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్ కళ్ళు తెరిపించేలా "పాలకొల్లు చూడు" అనే వినూత్న కార్యక్రమంలో వంట వార్పు, బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన తన కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి నాయకులతో కలిసి వంట వార్పు కార్యక్రమ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులైన పేదలు, మహిళలను జగన్ ప్రభుత్వం దగా మోసం చేసినందుకు నిరసనగా తలపెట్టిన ఈ ఉద్యమంలో 40 వేల మంది లబ్ధిదారుల కుటుంబాలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో పేదలు మహిళలకు ఇంటి కష్టాలు, బాధలు లేకుండాన్యాయం జరిగేందుకు దశలవారీగా ముఖ్యమంత్రి జగన్ కు పోస్ట్ కార్డులు, పాలకొల్లు నుంచి నరసాపురం ఆర్డీవో కార్యాలయానికి పాదయాత్ర, వార్డుల్లో సత్యాగ్రహ దీక్షలు, గాంధీ బొమ్మల సెంటర్లో నా కుటుంబ సభ్యులతో నిరాహార దీక్ష, పాలకొల్లు నుంచి అమరావతి అసెంబ్లీ వరకు 248 కిలోమీటర్లు సైకిల్ పై యాత్ర, నెలలో రెండు రోజులు ఉదయం ఇంటింటికి వెళ్లి పేపర్ వేయడం, పారిశుధ్య పనులు నిర్వహణ వంటివి చేశానని చెప్పుకొచ్చారు. వంటావార్పు, బహిరంగ సభ నిరసన కార్యక్రమం ద్వారా టిడిపి ప్రభుత్వంలో 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను మిగిలిన 10 శాతం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని, ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట ప్రకారం టిడ్కో గృహాలను రుణభారం లేకుండా ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాల సముదాయంలో అవసరమైన అన్ని మౌలిక వసతులను, అవసరాల పనులను పూర్తి చేయాలన్నారు. పాలకొల్లు పెదగరువులో ఏడు ఎకరాల స్థలంలో 640 గృహాలు నిర్మాణం జరిపి సొమ్ము చెల్లించిన లబ్ధిదారులకు ఇవ్వాలని,పట్టణ పరిధిలో పేదలు, మహిళలకు 20 కిలోమీటర్ల దూరంలో నివాసయోగ్యం కానీ ముంపు స్థలంలో ఇచ్చిన పట్టాలను రద్దుచేసి పట్టణ పరిధిలోనే ఇవ్వాలని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలంలోని 27 గ్రామాల్లో పేదలు మహిళలకు ఇళ్ల స్థల పట్టాలను నివాస గ్రామాల్లోనే ఇవ్వాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీ స్ఫూర్తితో పేదలు మహిళలకు న్యాయం జరిగే వరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# రెడ్ క్రాస్ సేవలు భేష్ :కలెక్టర్ ప్రశాంతి

## పారిశుధ్య కార్మికులకు హైజినిక్ కిట్లు పంపిణీ, ఉత్తమ సేవకులకు సత్కారం




భీమవరం నవంబర్ 5 ప్రభాతవార్త : జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు.ఆదివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భీమవరం పశ్చిమగోదావరి జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు హైజిన్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ ప్రెసిడెంట్ శ్రీమతి పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతంగా చేయడం జరుగుతుందని, ఈరోజు ఏర్పాటుచేసిన కార్యక్రమం ద్వారా 375 హైజిన్ కిట్స్ ను పారిశుద్ధ పారిశుధ్య కార్మికులకు, సానిటరీ ఇన్స్పెక్టర్లకు అందజేయడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా జిల్లాలో విపత్తులు, వర్షాలు వచ్చినప్పుడు వారి సేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లో జరిగే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు వీరు మిల్లెట్లు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి ప్రాంతాల నుంచి వచ్చే అజీదారులకు ప్రయోజనంగా ఉంటుందన్నారు. ఇటీవల తణుకు యానాది కుటుంబాలకు కూడా రెడ్ క్రాస్ సహాయాన్ని అందించడం జరిగింది అన్నారు. వారికి అవసరమైన బట్టలు, వంట సామాగ్రిని అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున యానాది కుటుంబాలకు ఆధార్ కార్డులు ఏర్పాటుచేసి, వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం కూడా జరిగిందని, వారికి ఇళ్లను కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వారిలో కొందరు ట్రై సైకిల్స్ ను అడగడం జరిగిందని, పంచాయతీ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని సందర్భాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వస్తున్నదని వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్లు, సంస్థ నిరంత సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.అనంతరం పారిశుద్ధి కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు జాతీయస్థాయిలో అవార్డు పొందిన బొత్స మోషే, మరో ఏడు మందికి మెమొంటోలను అందజేసే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీనివాసులు రాజు, పురపాలక సంఘం కమీషనరు యం.శ్యామల, తహాశీల్దారు వై.రవి కుమార్, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు డా.యం.యస్.వి శివ రామ భద్రి రాజు, సీనియర్ కో ఆర్డినేటరు యస్.మల్లేశ్వరరావు, మునిసిపల్, శానిటేషన్, వార్డు సచివాలయం, జిల్లా రెడ్ క్రాస్ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులంతా జగన్ కు గుణపాఠం చెప్పాలి



భీమవరం నవంబర్ 5 ప్రభాతవార్త : అధికార పార్టీ రౌడీ మూకలు కంచికచర్లలో దళిత యువకుడు కాంద్రు శ్యామ్ కుమార్ పై చేసిన అమానుష దాడిపై భీమవరం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఖండిస్తూ భీమవరం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం వారు రెచ్చిపోయి దళితులపై అనేక దాడుల చేస్తున్నారని అందుకు నిదర్శనమే కంచికచర్లలో శ్యాంపై దాడి చేసి మూత్రం తాగమనడం అతి నీచాతి దుర్మార్గపు చర్యాని తెలుపుతూ దాడిని ఖండించారు.నరసాపురం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చూక్కా సాయి బాబు మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టిన తర్వాత దళిత సోదరి సోదరులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్లు బెదిరింపులు అత్యధిక మాయ్యాయని ఒంగోలులో నవీన్ పై మూత్రం పోసి అవమానించారని నకిరేకల్లో శ్రీనివాసరెడ్డి గిరిజన యువతిపై ట్రాక్టర్ ఎక్కించి హత్య చేశాడని సీఎం తాడేపల్లి ప్యాలెస్ దగ్గర వెంకటరెడ్డి దళిత యువతిపై అత్యాచారం చేశాడని రాజధానికి భూములు ఇచ్చిన దళిత రైతులకు చేతులకు బేడీలు వేశారని అనేక సంఘటనలు దాడులు రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ దళిత మంత్రులు ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో 6000 మంది దళితులపై జరిగిన దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు ఏ ప్రభుత్వంలోనూ జరగలేదని రానున్న ఎన్నికలలో దళితులంతా వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి జగన్ కు గుణపాఠం చెప్పాలన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భీమవరం మండల పార్టీ అధ్యక్షుడు రేవు వెంకన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆడిదేల చిరంజీవి మాజీ కౌన్సిలర్ కందికట్ల జోషి భీమవరం పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనపర్తి కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మాత సురేష్ టిడిపి నాయకులు గంటా త్రిమూర్తులు కోళ్ల నాగబాబు చెల్లబోయిన సుబ్బారావు పాలా శ్రీరామదాసు చెల్లబోయిన గోవింద్ జంపన ధనరాజ్ నేదునూరి గంగాధర్ తిలక్ దొంగ వెంకటేశ్వరరావు గండి భూషణం మరపట్ల శ్యాంబాబు యలమంచిలి శ్రీనివాస్ ఎస్.కె రబ్బాని కోళ్ల నాగబాబు ఎస్సీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కైలాస వనమును పరిశీలించిన చెరుకువాడ



పెనుమంట్ర, నవంబర్–05, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వైకాపా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా విరాళాలతో నిర్మించిన కైలాస వనము ను శనివారం మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు కైలాస వనము అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించారు. ఈ కైలాస వనం అభివృద్ధి కొరకై సహకరించిన దాతలు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కైలాస వనం ను అద్భుతంగా తీర్చి దిద్దిన వైసీపీ గ్రామ సమన్వయ కమిటీని అభినందించారు. కైలాస వనం కు మార్టేరు ఎంపిటిసి కర్రీ అనురాధ జోగి రెడ్డి రూ. 3.50 లక్షలు విరాళం ఇచ్చినందుకు ఆ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సమన్వయ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాణసంచా కాల్పుల జాగ్రత్తలపై అవగాహన బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం నవంబర్ 5 ప్రభాతవార్త : దీపావళి అన్ని పండగలకంటే ఆనందదాయకమైనదని, బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అగ్నిమాపక అధికారి పి శ్రీనివాసరావు అన్నారు. భీమవరం ఫైర్ స్టేషన్ ఆవరణలో శ్రీవిజ్ఞానవేదిక బాణసంచా కాల్పుల జాగ్రత్తలపై అవగాహన బ్రోచర్ ను ఆవిష్కరించారు. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు జరుగుతాయని, ప్రాణ ఆస్తి నష్టాలు జరుగుతాయని, అందువల్ల పిల్లలు కాల్చేటప్పుడు దగ్గర ఉండాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంక్షేమం కోసం మా శాఖతోపాటు ప్రచారం చేయడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దీపావళి రోజున బకెట్ లో ఇసుక, నీళ్లు, పాత గోనే సంచీ, పాత బట్టలు దగ్గర ఉంచుకోవాలని, ముఖానికి దగ్గర బాణా సంచ కల్చవద్దని అన్నారు. కార్యక్రమంలో చుక్కన శ్రీ, ఎస్ కె బాబాజీ సాహెబ్, ఎస్ కె చాన్ పాషా, పి అమూల్య రావు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD (SOUTH) AT ERRAGADDA.
ABR.CF.NO: 230 OF 2022

BETWEEN:-
M/S. MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Santhosh Nagar Branch, represented by its Foreman/ Branch Manager.
.....DISPUTANT.

AND

Mrs. S.SHAMALA & OTHERS
....OPPONENTS

1. Mrs. Sana Shamala, W/o S.Sanjeeva Kumar Reddy, DOB: 10/06/1961, Occ: Prop M/s Sri Shamala Sarees & Fancy Store & Stationary, H.No.12-1-26/3, Shop No 1&2, Venkata Sai Arcade, Anand Nagar 'X' Roads, Bandlaguda, Nagole-500068, R/o. H.No.12-1-526/3/202, Flat No.202, Sai Arcade Previous Res Add H.No.12-1-291, F.No.103, Prakash Residency, Anand Nagar, Bandlaguda, Nagole, Hyderabad.
2. Mr. Rangooru Subramanayam, S/o. R.Subbanna, DOB: 16/06/1971, W/AS: Laboratory Asst Grade-III, EMP: Code 110725, Laboratory Asst, GR-III, GSI, Bandlaguda, Nagole, Hyderabad-500068. R/o:Block 53, GSI Complex, Bandlaguda, Nagole, Hyderabad-500068. MOB:9948871108.
3. Mr.Narapureddy Sivanarayana Reddy, S/o. N.Konda Reddy, DOB: 03/04/1966, Occ: Prop. M/s Satya Balaji Handlooms, 4th Street, Lalitha Nagar, Raja Mahendravaram, East Godavari, Andhra Pradesh-533101. MOB: 9440339388. R/o. H.No. 23-17-25, Lalitha Nagar, Raja Mahendravaram, East Godavari, Andhra Pradesh-533101. MOB.No: 9440339068.
4.Mr.Mohd Sadiquddin, S/o. Mohd Moinuddin, DOB:05/06/1987, W/AS: Police Constable (Traffic) EMP. CODE: 2582282, O/o Commissioner of Police, Hyderabad City, Panjagutta, Hyderabad-500082. R/o H.No.8-3-169/295, H F Nagar Near Peoples Pragathi School, Borabanda, Hyderabad-500018. MOB:No: 9133557447.
5. Mrs. Narapureddy Chandrakala, W/o N.Sivanarayana Reddy, DOB:09/03/1975, Occ: Sarees Business, R/o. H.No.23-17-25, Lalitha Nagar, Raja Mahendravaram, East Godavari, Andhra Pradesh-533101. Mob.No:9440339388.
6. Mr.Sana Sanjeeva Kumar Reddy, S/o. S.Bal Reddy, DOB:09/04/1971, Occ: Incharge, M/s Sri Shamala Sarees & Fancy Store & Stationary, Shop No.1 & 2, H.No.12-1-526/3, Venkata Sai Arcade, Anand Nagar 'X' Roads, Bandlaguda, Nagole-500068. R/o H.No.12-1-526/3/202, Flat No.202, Venkaya Sai Arcade Apartments, Bandlaguda, Nagole, Hyderabad-500068. Mob.No:9700240506.
Previous Res Add: H.No.12-1-291, F.No.103, Prakash Residency, Road No.3, Bandlaguda, Nagole, Hyderabad-500068.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.7,53,907/- (Rupees Seven Lakhs Fifty Three Thousand Nine Hundred and Seven only) same is posted to 22/11/2023 for your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will beheard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
(FOREMAN/SR.BRANCH MANAGER FOR DISPUTANT COMPANY)

# అయ్యప్ప దీక్ష జీవితంలో ఒక్కసారి అయినా చేయాలి

కామవరపుకోట,నవంబర్ 5, ప్రభాతవార్త. : కఠిన నియమాలతో ఉండే అయ్యప్ప మాల వేసుకుని జీవితంలో ఒక్కసారి అయినా దీక్ష చేయాలని శ్రీరామవరం కాల్నిడి రాంబాబు గురుస్వామి అన్నారు. శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 25 నుండి 42 రోజులపాటు ఏర్పాటు చేసిన స్వాముల భిక్షా కార్యక్రమానికి ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాంబాబు గురుస్వామి మాట్లాడుతూ హిందువులందరూ ఐక్యమత్యంగా ముందుకు సాగాలని గత ఏడు సంవత్సరాలుగా అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో మాలాధారణ చేసిన స్వాములకు బిక్షలు ఏర్పాటు చేయటం కమిటీ సభ్యుల కు అయ్యప్ప స్వామి పట్ల ఉన్న భక్తిని తెలియజేస్తుందన్నారు. మాలధారణ చేస్తున్న స్వాములు అందరూ కూడా భక్తిశ్రద్ధలతో గురు స్వామి చెప్పిన నియమాలతో ముందుకు సాగాలని , తల్లిదండ్రులు ,భార్య, పిల్లలు సహకారంతోనే దీక్ష పరిపూర్ణమవుతుందన్నారు. రాంబాబు గురుస్వామికి కమిటీ సభ్యులు కడిపి పాపారావు, వీరమల్ల మధు, గాదాపు మోహన్, రుద్రపాక హరీష్, కానూరు సతీష్ అన్నదాన కమిటీ జ్ఞాపిక అందజేశారు. అనంతరం రాంబాబు గురుస్వామి వడ్డన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, సాధనాల బూసి బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# చైతన్యంతోనే అవినీతి నిర్మూలన.

## -శ్రీహరిపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెల్లడి.

ముదినేపల్లి, నవంబర్5(ప్రభాత వార్త): చైతన్యంతో అందరూ కలసిగట్టుగా అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారా అవినీతిని నిర్మూలించవచ్చునని యూనియన్ బ్యాంక్ శ్రీహరిపురం మేనేజరు పి.సురేష్ అన్నారు. విజిలెన్సు అవగాహన వారోత్సవాల్లో భాగంగా శ్రీహరిపురం యూనియన్ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ముదినేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వ్యాస,డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత, డిజిటలైజేషన్ పకడ్బందీగా అమలు చేస్తూ అవినీతిని పూర్తిస్థాయిలో తుద ముట్టించాలన్నారు. ప్రతి ఒక్కరు దేశాన్ని, సమాజాన్ని అవినీతి రహితంగా మార్చాలనే పట్టుదలతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులతో సమగ్ర ప్రతిజ్ఞ చేయించి, పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, బ్యాంక్ డిప్యూటీ మేనేజరు ఎస్.సాయిరాం, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చెబుదాం లో 132 అర్జీలు స్వీకరణ

## - గ్యాస్ కనెక్షన్ సమస్యపై గంటలోనే పరిష్కారం చూపిన జెసి...



కామవరపుకోట, నవంబర్, 3, ప్రభతవార్త : మండల స్థాయి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించేందుకు మండల స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం(జేకేసీ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి పేర్కొన్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం డివిజన్ కామవరపుకోట మండలానికి సంబంధించి జేకేసీ కార్యక్రమాన్ని స్థానిక శ్రీ చిన రాజప్ప ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి .లావణ్య వేణి జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె . అద్దయ్య, ప్రత్యేక అధికారి ఎం. రాజు, డ్వామా పిడి. రాంబాబు డిపిఓ టి. శ్రీనివాస్ విశ్వనాథ్ లతో కలిసి కామవరపుకోట మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జగనన్న చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జిల్లాస్థాయిలో జరుగుతున్న జగననన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరయ్యే జిల్లా స్థాయి అధికారులు అందరూ మండల స్థాయి జేకేసీ కార్యక్రమాన్ని కూడా హాజరవడం ద్వారా మండల స్థాయి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి పెట్టేందుకు అవకాశం ఉ ంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కామవరపు కోట మండల జగనన్నకు చెబుదాం కార్యక్రమంలోవివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ సమస్యలు, హౌసింగ్, తాగునీరు, విద్యుత్తు, సమస్యలు, సర్వే తదితర అంశాలపై మొత్తం 132 అర్జీలు అందాయని వాటి పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో నమోదైన అర్జీలకు సబందించి ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేసి నివేదికలు అందజేయనున్నట్లు వివరించారు.

**అందిన అర్జీలలో కొన్ని....**

పాత కామవరపుకోటకు చెందిన బొట్టపాటి కనకదుర్గ గత కొంతకాలం నుంచి గ్యాస్ కనెక్షన్ నిమిత్తం ధరఖాస్తు పెట్టుకొని గ్యాస్ కనెక్షన్ మంజూరు కాగా గ్యాస్ కనక్షన్ లో పేరు తప్పుగా నమోదుకాగా పేరును సవరించలేదని గ్యాస్ కనెక్షన్ రాక చాలా ఇబ్బందులు పడుతున్నానని తనపేరుమీద గ్యాస్ కనెక్షన్ ఇప్పించమని అలాగే కొండగూడెం కు చెందిన లింగాల నాగేశ్వరరావు గ్యాస్ కనక్షన్ లో వేరే పేరు నమోదు కాగా గ్యాస్ కనెక్షన్ నిలిచిపోయిందని వీరిరువురు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు అర్జీ అందజేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా సివిల్ సప్లైయిస్ అధికారిని పిలిపించి తక్షణమే పేరును మార్పుచేసి వారిరువురికి గ్యాస్ కనెక్షన్ అందజేయడం జరిగింది. వారు ఎంతో సంతోషంతో ఎన్నో యేళ్లుగా గ్యాస్ కనెక్షన్ లేక ఇబ్బంది పడుతున్న మాకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా మాకు మేలు జరిగిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. జాగిడిగూడెం గ్రామానికి చెందిన రోశయ్య తమ భూమిని ఆన్ లైన్ చేయుమని అర్జీ అందజేశారు. రామన్నపాలెంకు చెందిన రమాదేవితమకు ప్రభుత్వ భూమికిపట్టా మరియు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలనిఅర్జీ సమర్పించారు. కామవరపుకోట కు చెందిన నాగేశ్వరరావు తన భూమిని అన్యాక్రాంతం చేసిన వారి నుంచి తన భూమిని అప్పగించమని కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో జెడ్ పి టి సి కడిమి రమేష్, యడవల్లి సర్పంచి పొన్నాల అనిత , తాహసిల్దార్ సత్యనారాయణ, యంపిడిఓ శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, స్థానిక ప్రజాప్లతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం



కామవరపుకోట, నవంబర్ 2, ప్రభాతవార్త : శ్రీ వీరభద్ర హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గత ఐదేళ్ల నుండి ఆసరాలేని వృద్ధులకు, వికలాంగులకు వారి వద్దకే వెళ్లి అన్నదానం నిర్వ హించడం అభినందనీయమని మండల బిజెపి నాయకులు కాకి చంటి అన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు తపన వీరాంజనేయ చౌదరి పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం మండల బిజెపి అధ్యక్షులు ఒంటెద్దు యేసు వరప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. హెల్పింగ్ హాండ్ సభ్యులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## గౌడ, శెట్టిబలిజ వర్గీలకు అండగా ఉంటా- ఎమ్మెల్యే నిమ్మల



పోడూరు ,నవంబర్ 5, ప్రభాత వార్త : నియోజకవర్గం లో గౌడ, శెట్టిబలిజ వర్గీలకు ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉంటానని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం మండలం లోని పెనుమదం గ్రామం అనసూరి వారి వీధిలో ఎంపీ నిధులు రూ 10 లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ భవన మొదటి అంతస్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో లేకపోయినా నిధులు అవకాశం లేకపోయినా ఎంపీ నిధులు తీసుకు వస్తున్నానని, టిడిపి ప్రభుత్వ అధికారంలోకి వస్తే ఎమ్మెల్యేగా మీరు అడగకుండానే ఎన్నో చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కమ్యూనిటీ భవనం పూర్తిస్థాయిలో సుందరవణంగా పూర్తయ్యేందుకు మరో రూ 15 లక్షలు మంజూరుకు కృషి చేస్తానన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలు మరీ ముఖ్యంగా గౌడ శెట్టిబలిజ వర్గీయులు అండగా నిలుస్తున్నారని, వీరి రుణం తీర్చుకునేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ మొత్తం మీద 42 బీసీ కమ్యూనిటీ హాలు భవన నిర్మాణాలకు కృషి చేశానన్నారు. టిడిపి అధికారంలో లేకపోయినా, నిధుల అవకాశం లేకపోయినా బీసీలు, గౌడ శెట్టిబలిజ వర్గీల పట్ల ఉన్న అభిమానంతోనే ఎంపీలు రఘురామకృష్ణంరాజు, కనకమేల రవీంద్ర కుమార్ ల ఎంపీ నిధులు తీసుకు వస్తున్నానని తెలిపారు. బీసీలు,గౌడ శెట్టిబలిజ వర్గీయుల కమ్యూనిటీ హాలు నిర్మాణాలకు సంబంధించి ఇదే గ్రామంఅల్లంగుంటలో రూ. 30 లక్షలు, యలమంచిలి మండలం మేడపాడు లో రూమ్ 30 లక్షలు, మట్టపర్రు లో రూ 15 లక్షలు, కలగంపూడిలో 20 లక్షలు, ఆగర్తిపాలెంలో 20 లక్షలు, వెలివెల గొల్లగూడెంలో రూమ్ 30 లక్షలు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే రామానాయుడు వివరించారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లులో గౌడ శెట్టిబలిజలకు సంబంధించి వివాదంలో ఉన్న స్థలాన్ని పరిష్కరించడంతోపాటు కమ్యూనిటీ హాల్ భవనానికి రూ కోటి 50 లక్షలు తీసుకువచ్చానన్నారు. రాష్ట్రఅభివృద్ధి,భవిష్యత్తు,ప్రజల మేలు కోసం టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రావాలని అందుకు మీరంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే రామానాయుడు కోరారు. రాష్ట్రంలో నియంత, రాక్షస పాలన జగన్ ప్రభుత్వం పోవాలన్నారు. పేదలు,అన్ని వర్గాల ప్రజలను మభ్య పెడుతున్న జగన్ రూపాయి ఇచ్చి రూ 100 దోచుకుంటున్నాడని, అన్ని రకాల నిత్యవసర సరుకులు, వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు. టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తే పేదవాడిని ధనవంతుడు చేసే కార్యక్రమంలో భాగంగా ఒక కుటుంబంలో 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లలకు రూ 18,000, తల్లి వందనమునకు ప్రతి పిల్లవాడికి 15000, మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, కౌలు రైతుకు వ్యవసాయ పెట్టుబడి గా రూ 20,000 , నిరుద్యోగ భృతిగా డిగ్రీ చదివిన నెలకు 3000 చొప్పున అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు, కిల్లా రైతు సంఘం అధ్యక్షులు పెదబాబు, టీడీపీ మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, గ్రామ అధ్యక్షులు దొరబాబు, ఎంపీటీసీ చుట్టుగొల్ల ఆంజనేయులు,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టితో పార్ధివ శివలింగాలు చేసి కాశి పంపిస్తాం: గుల్లపూడి కుమారి నాగేశ్వరరావు.



కాళ్ల నవంబర్ 5, (ప్రభాతవార్త) : శివ శివ..హర హర.. అంటూ ఏలూరుపాడు గ్రామంలో శివనామస్మరణతో మారు మ్రోగింది. మట్టితో చేసిన పార్థ్వం గ్రామంలో ఊరేగించారు. శివుని ఆజ్ఞలే%శీ%దే చీమైనా కుట్టదు.. సంకల్పబలం ఉంటే ఏదైనా నెరవేరుతుంది.. చేసేది మంచి పని అయితే అది ఎలాగైనా సాధించవచ్చు అనిపెద్దలంటారు.. మండలంలోని ఏలూరుపాడు కు చెందిన గుల్లపూడి వీర వెంకట నాగేశ్వరరావు-కుమారి దంపతుల సంకల్ప బలంశివ సంకల్పమస్తు అంటూ కోటి పార్థివ శివలింగాలను తయారు చేయించి కాశీ పంపాలని నిశ్చయించుకున్న దానిలో భాగంగా తాము కూడా తమ వంతు శివలింగాలను తయారు చేయాలని నిశ్చయించుకున్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలి అన్న ఆలోచనతో ఏలూరుపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి మట్టిని రప్పించి ఆ మట్టితో పార్థివ శివలింగాలు తయారుచేసే విధంగా కార్యక్రమం చేపట్టారు దీనిలో ఆర్యవైశ్యులే కాకుండా అందరికీ భాగస్వామ్యం కల్పించారు. గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు, ఇతర మండలాలు, ఇతర జిల్లా నుండి భక్తులు వచ్చి మట్టిశివలింగాలను తయారు చేస్తున్నారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, వనిత క్లబ్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు నాగేశ్వరరావు- కుమారి దంపతులు ఆర్యవైశ్య కళ్యాణ మండప సభ్యులు శివలింగాలు తయారు చేయడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలిదిండి మండలం వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ మట్టితో పార్థివ శివలింగాలు చేసే భాగ్యం కల్పించిన నాగేశ్వరరావు-కుమారి దంపతులకు, ఏలూరుపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండప కమిటీ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కలిదిండి నుంచి పలువురు సభ్యులు వచ్చి ఈ శివలింగాలు తయారీలో పాల్గొంటున్నామన్నారు.

## శ్రీ బండి ముత్యాల అమ్మావారి ఆలయంవద్ద భక్తులు తాకిడి

మొగల్తూరు నవంబర్ 5 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండిముత్యాలమ్మ ఆవరణలో ఆదివారం భక్తులు తాకిడి నెలకొంది ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు వివిధ జిల్లా లనుండే కాకుండా వివిధ మండల్లాల నుండి భారీ గా తరలివచ్చి ముందుగా అమ్మవారికి పసుపు కుంకుమ పూల్లమాలతో అలంకరించి తమవెంటతీసుకొచ్చిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తమతమ మొక్కలు తీర్చమని అమ్మవారి దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి ఆసౌకర్యంకలకుండా ఆలయ ఈవో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కొల్లాటి రామారావు, ఆలయ ఈవో డి క్రిష్ణంరాజు ఆలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దళిత యువకునిపై దాడికి నిరసన



అత్తిలి – నవంబర్ 5( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నాయకత్వంలో తణుకు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ ఆధ్వర్యంలో దళితులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అని నమ్మించి అసాంఘిక శక్తులు అధికారపార్టీ రౌడీ మూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ,కంచికచర్ల దళిత యువకుడు కాండ్రు శ్యాంకుమార్పై జరిగిన దాడిలో ప్రభుత్వమే ముద్దాయి అని అన్నారు. దళిత యువకుడు శ్యాంపై దాడి చేసి మూత్రం పోసి తాగమనడం నీచం, దుర్మార్గం అని అన్నారు. ఒంగోలులో గిరిజన యువకుడు నవీన్ పై మూత్రం పోసి అవమానించారన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చదలవాడ నాని, ఇరగవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుహొసంజీవరావు, కారం బాబురావు,తేలు చిట్టిబాబు,దయానంద్ మూర్తి ,తానేటి సుబ్రహ్మణ్యం చింతపర్తి భాస్కరరావు,గడ్డం శీను ,నరేష్ ,ముప్పిడి నరసింహమూర్తి, చిట్టిబాబు,కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేఫ్ దీపావళి జరుపుకోవాలి



నిడమర్రు, నవంబరు 5, ప్రభాతవార్త : దీపావళి పండుగను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించుకోవాలని ఏలూరు డీఎస్పీ ఇ.శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండలంలోని బువ్వనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాదాలను, తయారీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్రభుత్వ ప్రమాణాలు పాటిస్తున్నారా ? లేదా ? అనే విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ 18 ఏళ్ళ లోపు చిన్నారులను బాణాసంచా తయారీ, విక్రయ కేంద్రాల్లో ఉంచరాదన్నారు. అనుకోని సంఘటన ఏదైనా సంభవిస్తే నివారణ కోసం అగ్నిమాపక సాధనాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించిన ధర్మరాజు

నిడమర్రు, నవంబరు 5, ప్రభాతవార్త : భీమడోలు మండలం వడ్లపట్ల గ్రామంలో కొలువైన కనకదుర్గమ్మ తల్లి 22వ దసరా మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని జనసేన ఉ ంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయన వెంట జనసేన భీమడోలు మండల అధ్యక్షుడు ప్రత్తి మదన్, మైలవరపు సురేంద్ర, తాటిమళ్ళ రామ్మూర్తి, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం పల్లెలను అభివృద్ధికి దూరం చేసింది. జనసేన ధర్మరాజు



గణపవరం ప్రభాతవార్త నవంబర్ 5: రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఉ ంగుటూరు నియోజవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గణపవరం మండలం వరదరాజపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి జనసేన పార్టీ సిద్ధాంతాల్ని, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలని ప్రజలకి వివరించారు. స్థానికంగా గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత ప్రభుత్వం పంచాయితీ వ్యవస్థని నిర్వీర్యం చేసి పల్లెలను అభివృద్ధికి దూరం చేస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు దాటిపోయినా ఏ మాత్రం అభివృద్ధి చెయ్యలేదని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు అని మండిపడ్డారు. గ్రామం లో పెద్దలు,మహిళలు, యువత ధర్మరాజుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి గంగుమూలు చిన్నరత్తయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నడికట్ల దుర్గారావు, నడికట్ల బాలాజీ ,పంజా సుబ్బారావు, దాసం బాబు, చామన జగపతి, మారెడ్డి ఈశ్వరరావు, చామన వీర రాఘవులు, చామన నాగరాజు, కోటేశ్వరరావు, జొన్నల నాగేశ్వరరావు, మద్దాల తాతారావు, మద్దాల శ్రీను, చామన శ్రీను ,ఎర్ర ఏసుబాబు చామన గంగరాజు సోమరాజు సోమ వెంకట సుబ్బారావు సోమ వెంకటేశ్వర్లు మండల నాయకులు తోట శ్రీను తానేటి జోగేశ్వరరావు నాయుడు ప్రభాకర్ కొత్తపల్లి చంటి వీరవల్లి త్రిమూర్తులు కొండవీటి భద్రం పి శ్రీను మద్దాల మహంకాళి గ్రామ జనసేన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుపాలెం బీచ్ లో పర్యాటకుల సందడి

మొగల్తూరు నవంబర్ 5 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ పర్యాటకులతో సందడి నెలకొంది ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ జిల్లాల నండి వివిధ మండలలానండి పర్యాటకులు భారీగా పేరుపాలెం బీచ్ తరలివచ్చారు పర్యాటకులు ముందుగా సముద్ర స్నానం చేసి తమకు ఇష్టమైన దేవలాయాలు అనగా మేరిమాత ఆలయం ,శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం,శ్రీ పాండురంగ ఆలయం, శ్రీ షిర్డీసాయిబాబా ఆలయం, భక్త ఆంజనేయ స్వామి ఆలయం శ్రీ మత్సనారాయణస్వామి ఆలయం,అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు.సాయంత్రం ఐదు గంటల సమయం కావడంతో తమ గమ్యానికి బయలుదేరి వెళ్లిన్నారు బీచ్ పర్యాటకులకు ఏటువంటి ఆసౌకర్యం కలగకుండా రెవెన్యూశాఖ, పోలీస్ శాఖ పంచాయతీ వారు ఆర్యోగశాఖ తగిన ఏర్పాట్లు నిర్వహించారు

# నిరంతర శ్రామికులు పాత్రికేయులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నిరంతర శ్రామికులు పాత్రికేయులని వారి శ్రమకు గుర్తింపు, ఆదాయాన్ని పొందలేకపోతున్నారని విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనందశేఖర్ విశ్లేషించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య (ఏపీడబ్ల్యుజేఎఫ్) 16వ వార్షికోత్సవం ఆదివారం స్థానిక ప్రియదర్శిని కళాశాలలో మీడియా హౌస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గొల్లమందల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రియదర్శిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ అలుగు ఆనంద్ శేఖర్, సీనియర్ జర్నలిస్టు కేఎస్.శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్ శేఖర్ మాట్లాడుతూ ఏపీడబ్ల్యుజేఎఫ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘమని పేర్కొన్నారు. ఈ సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయులు సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న కృషి అభినందనీయమన్నారు. ఇతర వృత్తులతో పోలిస్తే జర్నలిజం పవిత్రమైందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేఎస్.శంకరరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు తెలంగాణా మాదిరిగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని కోరారు. పలువురు పాత్రికేయులు ప్రసంగించారు. డిసెంబరు 3న జిల్లా కేంద్రం ఏలూరులో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేశారు. మీడియా హౌస్ కార్యదర్శి పీఎన్‌వీ.రామారావు, సహాయ కార్యదర్శి నాని, కలపాల శ్రీనివాస్, కే.రవికిరణ్, బాసంశెట్టి నాగరాజు, కడిమి రాజేష్, కలపాల చందు, కిషోర్, బండి ప్రసాద్, కడలి గాంధీ, అచ్యుత సూర్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు జంగారెడ్డిగూడెంలో ప్రజాప్రస్థానం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నవరత్నాలసారధి, సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజాప్రస్థానం ప్రారంభమై సోమవారం నాటికి ఆరేళ్ళు పూర్తయిన సందర్భంగా జంగారనెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు జరగనున్నాయని పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత స్థానిక గంగానమ్మ గుడి దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సోమవారం ఉదయం 9 గంటలకు పూలమాల వేసి, అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ, కేక్ కటింగ్ జరుగుతుందన్నారు.

**మండల పార్టీ ఆధ్వర్యంలో...:**

మండల పార్టీ ఆధ్వర్యంలో వేగవరంలో సోమవారం ప్రజాప్రస్థానం వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి ఆధ్వర్యంలో జరగనున్నదని తెలిపారు. ఉదయం 9 గంటలకు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, కేకట్ జరుగుతుందన్నారు. మండలంలోని పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలని మండల వైసీపీ అధ్యక్షుడు హరిబాబు తెలిపారు.

# దీపావళి దుకాణదారులు నిబంధనలు పాటించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : దీపావళి మందుగుండు సామాగ్రి దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలని ఆర్డీవో కుంభా అద్దయ్య అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో దీపావళి బాణాసంచా దుకాణదారులు, రెవెన్యూ, ఫైర్, అగ్నిమాపక శాఖాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అద్దయ్య మాట్లాడుతూ దీపావళి బాణాసంచా దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దుకాణాలు నిర్వహణకు కొన్ని నిబంధనలను నిర్దేశించిందని, దానికనుగుణంగా బాణాసంచా దుకాణదారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలిండర్లు, రెండు బకెట్లతో పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకునేలా చూడాలన్నారు. డివిజన్‌లో ఐదుగురు శాశ్వత లైసెన్స్‌దారులు ఉన్నారన్నారు. వీరు కాక తాత్కాలిక లైసెన్స్‌ల కోసం 40 దరఖాస్తులు వచ్చాయని, వీటిని పరిశీలిస్తున్నామని విలేఖర్లకు తెలిపారు. ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం తహసీల్దార్ స్లీవ జోజి, ఆర్డీవో కార్యాలయ ఏఈవో ఎం.సోమేశ్వరరావు, డివిజన్‌లోని 10 మండలాలకు చెందిన సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో శివలింగాల ఊరేగింపు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో సోమవారం పార్థివ శివలింగాల ఊరేగింపు నిర్వహిస్తున్నామని శివసంకల్పమస్తు ట్రస్ట్‌స భ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుంచి నిర్వహించనున్న భారీ ఊరేగింపులో గురువు తంగిరాల రామచంద్రసాయి పాల్గొంటారన్నారు. భక్తులు పాల్గొని కాశీవిశ్వనాథుని కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

# జిల్లాలోని ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేస్తా...!



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఆయన ఆశయాలు, ఆదర్శాల మేరకు ఏలూరు జిల్లాలోని ఆదివాసీ సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారానికి వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలుకు తన వంతు కృషి చేస్తానని ఏలూరు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచన మాల తెలిపారు. రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు కురసా ఉమామహేశ్వరరావు కంచానమాలను జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కాంచన మాల శనివారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ తనకు ఈ పదవీ రావడానికి ప్రధాన కారకులైన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి, రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షుడుకురసా ఉమామహేశ్వరావు, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్‌లకు తదితర జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ఎస్టీ నియోజకవర్గంలోని గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులైన వారికి పూర్తి న్యాయం జరగలేదని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కేంద్రం నుంచి ఇక్కడకు వచ్చే అన్ని గ్రాంట్లు పథకాలు సక్రమంగా అమలయ్యేలాగా కృషి చేస్తానన్నారు. ఈమె తాత స్వర్గీయ మొడియం లక్ష్మణరావు 1983లో టీడీపీ తరపున పోటీ చేసి పోలవరం ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం నాదెండ్ల భాస్కరరావు సంక్షోభం అనంతరం 1985లో జరిగిన ఎన్నికల్లో కూడా తిరిగి టీడీపీ తరపునే పోటీ చేసి ఘన విజయం సాధించారు. అప్పటి వరకు పోలవరం ఎస్టీ నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత మొడియం లక్ష్మణరావే ప్రథమంగా దక్కించుకునా&న్నరు. కాంచన మాల తండ్రి వంకా శ్రీనివాసరావు టీడీపీ తరపున పోలవరం ఎస్టీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి, మాజీ ఎమ్మెల్యే బాడిస దుర్గారావుపై అతి తక్కువగా 24 ఓట్ల మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించారు. జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షురాలిగా నియమింపబడిన వంకా కాంచన మాల బుట్టాయగూడెం మండలం కోట నాగవరం పంచాయతీకి చెందిన వారు. ఎంబీఏ ఉత్తీర్ణురాలైన ఈమె ఎల్ఎల్‌బీ చదివారు. ఈమె తాత మొడియం లక్ష్మణరావు, తండ్రి వంకా శ్రీనివాసరావులు తాను ఎమ్మెల్యే పదవీ కాలంలో పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు ఈనాటికి చిరస్థాయిగా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి వారు ఎంతో విశేషంగా కృషి చేశారు. మాజీ ఎమ్మెల్యేలు అయిన తన తాత మొడియం లక్ష్మణరావు, తండ్రి వంకా శ్రీనివాసరావుల సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తాను కూడా ఏలూరు జిల్లాలోని గిరిజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానన్నారు. త్వరలోనే తాను పదవీ బాధ్యతలు స్వీకరించి, కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకుని బీజేపీ పార్టీ అభివృద్ధికి, విజయానికి కృషి చేస్తూ ప్రజలకు సేవలందస్తానని వంకా కాంచన మాల తెలిపారు. వంకా కాంచన మాలను పలువురు బీజేపీ నాయకులతో పాటు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల నాయకులు అభినందించారు.

## పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు: గడపగడపకు మన ప్రభుత్వంలో వైసీపీ కన్వీనర్ పి.వి.ఎల్. నరసింహరాజు



కాళ్ల నవంబర్ 5(ప్రబాతవార్త) :పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వాన్నిదేనని ఉండి నియోజకవర్గం వైసీపీ కన్వీనర్ పి.వి. ఎల్ .నరసింహరాజు అన్నారు. మండలంలోని జువ్వలపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అమ్మా, అయ్యా ఏ ఏ పథకాలు అందుతున్నాయి.. గత ప్రభుత్వంలో ఎప్పుడైనా ఒకటో తారీకున పెన్షన్ అందించిన దాఖలాలు న్నాయా.. ఇప్పుడు ఒకటో తారీకున మీ ఇంటికి పెన్షన్ వస్తున్న తీరును పరిశీలించండమ్మ.. ఈ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చూడండని గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి వారిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రమంతా జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటారి లక్ష్మీపతి రాజు, ఎంపీటీసీ మీసాల శ్రీను, గుర్రం జార్జ్ బెన్హర్, వై.సి.పి . నాయకులు రుద్రరాజు కృష్ణంరాజు, కటారి లక్ష్మీపతిరాజు, ఎంపీపీ పెన్మెత్స శిరీషవిశ్వనాథరాజు, ఉ ండి ,ఆకివీడు ఏఎంసి చైర్మన్ లు బొక్క వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్, పెన్మెత్స రంగరాజు, చిన్నాపరపు రాంబాబు, బోధనపు కన్నయ్య, అంగర ఏసుబాబు, దొడ్డి శ్యాంసుందర్ , వైఎస్ శ్రీను, గౌరీ శంకర్, నేరెడుమిల్లి అప్పారావు, గాతల సందీప్, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు వాలంటీర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండలం సచివాలయ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు వైయస్సార్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు,నాయకులు పాల్గోన్నారు.



# కేన్సర్‌ను ఎదిరించి పరిశోధనలు..

డాక్టర్ కావాలన్న ఆమె లక్ష్యాన్ని పేదరికం వెక్కిరించింది. జీవితంలో స్థిరపడే దశలో క్యాన్సర్ బాధపెట్టింది. అయినా అవేవీ ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేదు. కోల్పోయిన వాటిని వదిలి కొత్త లక్ష్యాలు ఏర్పరుచుకునే స్థైర్యాన్ని కూడగట్టాయి. చేపలపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకునేలా చేశాయి. ఆమె అనకాపల్లి జిల్లా రాజయ్యపేటకు చెందిన మైలపల్లి గుర్రమ్మ కథ....

**నిరాశ...** జీవితాన్ని మరింత పాతాళానికి నెట్టేస్తుంది. ఆశ.. అందమైన భవిష్యత్తుకి బాటలు వేస్తుంది. ఆ నమ్మకంతోనే తరాల మా తలరాత మారాలంటే బాగా చదువుకోవాలని చిన్నప్పుడే నిర్ణయించుకున్నా. మాది నిరుపేద మత్స్యకార కుటుంబం. నాన్న సత్తిరాజు, అమ్మ బంగారమ్మ. నాకు ఐదుగురు అక్కలు, ఒక అన్నయ్య. నాన్న వేటకెళ్లి తెచ్చిన చేపలూ, రొయ్యలు వంటి సముద్ర జీవుల్ని అమ్మితేనే ఇల్లు గడిచేది. వారికి నన్ను డాక్టర్ని చేయాలనేది కోరిక. అయితే, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక వైద్య విద్య చదవలేకపోయా. అలాగని అక్కడే ప్రయాణం ఆపేయలేదు. నా ఆసక్తి మరో వైపు మళ్లించుకున్నా. చిన్నప్పటి నుంచీ నాకు వేటపై ఉన్న ఇష్టంతో ప్రాన్, క్రాబ్ కల్చర్‌లో పిజి డిప్లొమో చేశా. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ జువాలజీ పట్టా అందుకున్నా. రోలుగుంట ప్రభుత్వ కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకురాలిగా చేరి ప్రస్తుతం పాయకరావుపేటలో పనిచేస్తున్నా. ఉద్యోగంలో చేరాక కుటుంబానికి అండగా నిలబడటం ప్రారంభించా. అయితే, జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్లుగా ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త సవాళ్లను విసురుతూనే ఉంటుంది.

**ప్రతికూల ఆలోచనలు వద్దని..** ఓసారి తీవ్ర అనారోగ్యానికి గురయ్యా. వైద్యులకు చూపిస్తే కిడ్నీకి క్యాన్సర్ సోకిందన్నారు. ఆ మాట విని కాళ్ల కింద భూమి కంపించినట్లయ్యింది. క్యాన్సర్ మొదటి దశలోనే ఉండటంతో కిడ్నీని తొలగించారు. ఈ పరిస్థితిని జీర్ణించుకుని కుటుంబ సభ్యుల అండతో జీవితాన్ని మళ్లీ కొత్తగా మొదలుపెట్టడానికి కొంత సమయం పట్టింది. ప్రతికూల ఆలోచనలు నన్ను చేరకుండా మళ్లీ చదవాలనుకున్నా. అయితే, ఇందుకోసం మత్స్య సంపదపై పరిశోధన చేయాలనుకున్నా. పక్క ఉద్యోగం చేస్తూనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కానకర్త చేపపై (ఇండియన్ మాక్రెల్) పరిశోధన మొదలుపెట్టా. ఇందులో భాగంగా చేప ఆహారపు అలవాట్లు, గుడ్లు పెట్టడం తదితర అంశాలపై పరిశోధన చేసి పిహెచ్‌డిని అందుకున్నా. ఈ క్రమంలో ఎన్నో అనారోగ్య సమస్యలు. మరెన్నో ఆర్థిక ఇబ్బందులనూ తట్టుకున్నా. అయినా వాటిని చూసి నేను భయపడలేదు. 2011లో కేరళకు చెందిన ప్రకాష్‌కుమార్‌ను పెళ్లి చేసుకున్నా.



ఆయన నాకు అందించిన సహకారం మాటల్లో చెప్పలేనిది డాక్టర్‌ను కలేకపోయినా, డాక్టరేట్‌ను పొందకలిగినందుకు నేనేకాదు మా ఇంట్లోవాళ్లూ ఎంతో సంతోషంగా ఉన్నారు. భవిష్యత్తులో నాలాంటి పేద కుటుంబాలకు చెందిన ప్రతిభగల విద్యార్థినులకు సాయపడాలన్న లక్ష్యంతో నడుస్తున్నా. ❑



# తీపి ప్రత్యామ్నాయంగా..

తీపి కోసం చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లం వాడుతాం. ఆరోగ్య గుణాలు మెండుగా ఉండే బెల్లం సత్వరమే శక్తి నివ్వడమే కాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బెల్లం తినడంవల్ల కలిగేప్రయోజనాలివి..

- బెల్లం జీర్ణాశయంలోని ఎంజైమ్‌లను ఉత్తేజం చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తుంది.
- కాలేయంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని మలినాలను బయటకు పంపుతుంది. సత్వర శక్తినిస్తుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు. జింక్, సెలీనియం వంటి లవణాలు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపుతాయి.
- మహిళలు రోజూ కొద్దిగా బెల్లం తింటే నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపులో నొప్పి, పోస్ట్ మోనోపాజ్ లక్షణాలు తగ్గిపోతాయి.
- బెల్లంలో అధిక మోతాదులో ఉండే ఐరన్, ఫోలిక్ ఆమ్లం రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు బెల్లం అన్ని విధాలా మేలు చేస్తుంది.
- వేడినీళ్లలో బెల్లం వేసుకొని తాగితే ఈ సీజన్ తరచుగా వేధించే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో బెల్లం తింటే ఒళ్లు వెచ్చగా ఉంటుంది. ❑



# తెల్లజుట్టు నల్లగా..

చిన్న వయసులోనే కొందరికి జుట్టు తెల్లబడుతుంటుంది. అయితే ఈ సమస్య దూరం కావాలంటే ఇదిగో ఇలా చేయండి.

- వెల్లుల్లి పొట్టును తీసుకుని ఒక పాత్రలో వేసి అవి బాగా నల్లగా అయ్యే వరకూ మధ్య మధ్యలో గరిటితో కలుపుతూ ఫ్లేమ్ మీద వేగించాలి.
- అవి నల్లగా వేగిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి చల్లారనివ్వాలి.
- చల్లారిన తర్వాత దానిని మిక్సీలో వేసి మెత్తగా పొడిలా చేసి సీసాలో పెట్టుకోవాలి.
- జుట్టుకు రాసుకోవాలనుకున్నప్పుడు ఆ పొడిని మీ జుట్టు పొడవు. ఒత్తును బట్టి తగిన పరిమాణంలో తీసుకుని ఒక గిన్నెలో పోసి అందులో తగినంత కొబ్బరినూనె వేసి పేస్టులా చేసుకోవాలి.
- టైముంటే రెండు గంటలపాటు ఆ మిశ్రమాన్ని నాననిస్తే మంచిది. సమయం లేకపోతే వెంటనే కూడా ఈ పేస్టును తలకు రాసుకోవచ్చు. రాత్రి పేస్టు తయారుచేసుకుని పొద్దున తలకు బ్రష్‌తో రాసుకుని ఒక గంటపాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత షాంపుతో స్నానం చేయాలి.
- తెల్ల వెంట్రుకలు ఉన్నవాళ్లు పదిహేను లేదా ఇరవై రోజులకు ఒకసారి ఈ వెల్లుల్లి పొట్టు పేస్టును ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ❑

# వెన్నునొప్పి నుంచి ఉపశమనం కోసం..



ప్లాంక్స్.. సులువుగా చేయగలిగే వ్యాయామం. దీంతో శరీరం దృఢంగా మారుతుంది. ప్లాంక్స్ చేయడం మొదట్లో కష్టంగా అనిపించినప్పటికీ రోజూ సాధన చేయడం వల్ల లాభాలు చాలానే.. అవేమిటంటే...

- భుజాలు, చేతులు బలంగా తయారవుతాయి. చక్కని ఆకృతిని పొందుతాయి.
- ఎముకలు, కీళ్లు, కండరాల స్థానంలో మార్పు రాదు.
- ప్లాంక్ చేస్తే వెన్ను కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- రోజూ ప్లాంక్స్ చేస్తే అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి. జీవక్రియరేటు పెరుగుతుంది.
- కండరాల అలసట, ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ❑

పండగ వస్తే చాలు అటకపై చేర్చిన ఇత్తడి సామాన్లు, గదుల్లోని గృహాలంకరణ వస్తువులన్నీ.. తళతళలాడేలా చేయాలనుకుంటాం. మరి పాతవాటినికొత్తవిగా మార్చడానికి టొమాటో సాస్ ఉపయాఎగపడుతుందని తెలుసా! అదెలాగంటారా...

# సాస్‌తో శుభ్రం చేసేద్దాం..



- ఇత్తడి వస్తువుల్ని పండగప్పుడు తప్ప అసలు పట్టించుకోము. దీంతో అవి నల్లగా మారతాయి. మూడు చెంచాల టొమాటో సాస్‌కి కాస్త బేకింగ్ సోడా కలిపి రుద్దేయండి. తర్వాత చల్లటి నీటితో కడిగి పొడి వస్త్రంతో తుడిస్తే.. తళతళలాడతాయి. మరకలు పడకుండా ఉంటాయి.
- వంటగదిలో తరచూ స్టీలు, ఇనుప పాత్రలను వాడుతుంటాం. అవి కొన్ని సార్లు నల్లగా మాడపతుంటాయి. వీటిని వదిలించడానికి మొదట పాన్‌ను కొద్దిగ ఆవేడిచేయాలి. దానికి టొమాటో సాస్ రాసి కాసేపు వదిలేయాలి. ఆపై నిమ్మ చెక్కను ఉప్పులో అద్ది పాత్రను రుద్దుతూ కడిగేయాలి.
- రంగు మారిన వెండి ఆభరణాలను కొత్తగా మార్చడానికి టొమాటో సాస్ చక్కగా ఉపయోగపడుతుంది. వీటికి టమాటో సాస్ పట్టించి అరగంట తర్వాత బ్రష్‌తో శుభ్రం చేస్తే సరి. ❑





# శివతత్త్వం

పరమశివుడు కైలాసనాధుడు ఈశ్వరుడు ఒక్కడే లోకానికి రక్షణ. శివతత్త్వమే ఈశ్వరానుగ్రహం కాగలదు. ఎందుకంటే పరమ ధర్మం ఆచరించిన వారికి శివశక్తి స్వరూపం అనుగ్రహం సిద్ధిస్తుంది. ఓమ్ నమః శివాయ అన్న నామస్మరణలో ఓమ్‌కారంతో కూడిన శివ శక్తి స్వరూపానికి నమస్కరించు విధానమే శివ తత్వ పరమార్థంగా మారింది. అందరికీ వరాలు ఇచ్చిన లోకేశ్వరుడు శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు. అవును ఇది నిజం. సృష్టిలో సకల చరాచర జీవరాశులు అన్నింటికీ ఆ పరమ శివుడే పెద్ద దిక్కు. పరమాత్మ తత్త్వంతో కూడినది ఈశ్వరతత్త్వం అని అందరూ గ్రహించాలి. సత్య, ధర్మ, సద్ధాంతాలు కల శివ తత్త్వం పరమార్థం గురించి తెలుసుకోవాలన్న తపన ఉండాలిగానీ శివతత్త్వం ఒక ఆదర్శం కలమార్గం, అనుసరణీయం. శివభక్తి గొప్పది. శక్తి వంతం కలది. మార్కండేయుడు తన చిన్నతనంలోనే గొప్ప శివభక్తుడై యమధర్మరాజు నుండి జయింపబడ్డాడు తన చిన్నతనంలోనే గొప్ప శివభక్తుడై యమ ధర్మరాజు నుండి జయింపబడ్డాడు. ఇలా ఎందరోశివభక్తులు, అందరికీ వందనాలు, శివం, పరమార్థం, ఇహం పరమార్థం రెండూ ఒక్కటే శైవ భక్తులు అనగా శివ భక్తులు

నుదుటిపై విభూతి ధరించి ఓమ్ నమః శివాయ అనే నామస్మరణ చేయడం శివ తత్త్వంలోని ప్రధాన అంశం. శివనామస్మరణ అంత గొప్పది. శివంచాక్షరి, శివలింగార్చన లింగాష్టకం పఠనం, అభిషేకం ప్రధానమైనవి, శివలింగం పూజ మోక్షదాయకం, శివతత్త్వంతో ఈశ్వరానుగ్రహం సిద్ధించగలదు. అదే శివ భక్తులకు అందరికీ శివ శక్తిని ప్రసాదిస్తుంది.







# ఆభరణాల్లో 'గవ్వ'లు

ఈ కాలపు అమ్మాయిలూ ఆభరణాల్లోనూ కొత్త దనం కోరుకుంటున్నారు. ఫ్యాషనబుల్‌గా, ఆధునికంగా కనిపించాలనే ఆరాటపడుతున్నారు. అందుకు అనుగుణంగానే డిజైనర్లు ట్రెండీ జ్యుయలరీతో మగువల మనసు దోచుకుంటున్నారు. అలాంటి జ్యుయలరీలో గవ్వల నగలు గత కొంత కాలంగా ట్రెండ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. సముద్రపు గవ్వల్ని. త్రెడ్, సిల్వర్, రంగురంగుల పూసలు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్. మిర్రర్ జ్యుయలరీని జతచేస్తున్నారు. గవ్వలతో పర్సనలైజ్‌డ్ నగల్నీ తయారు చేయించుకుంటున్నారు. అలాంటి కొన్ని మోడ్రన్, స్టైలిష్ గవ్వల నగల డిజైన్లపై మీరూ ఓ లుక్కేయండి.




















# మేకప్ లేకుండానే అందంగా..



ప్రతిసారీ బయటకు వెళ్లేటప్పుడు మేకప్ వేసుకోవడం కుదరకపోవచ్చు. లిప్‌స్టిక్ పెట్టుకోవడం, మచ్చలు కనబడకుండా కన్సీలర్ రాసుకోవడానికి సమయం లేకపోవచ్చు. ఫలితంగా అందంగా కనబడమని భావిస్తున్నారా? మరేం ఫర్వాలేదు. మేకప్ లేకుండా కూడా అందంగా కనబడటానికి కొన్ని చిట్కాలు ఇస్తున్నాం. తెలుసుకోండి.

**సన్‌స్క్రీన్ రాయండి..** మేకప్ డీటాక్స్‌లో ప్రాథమిక చర్మ సౌందర్య జాగ్రత్తలు మరవకండి. మీరు బయటకు వెళ్తారనగా 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసు కోండి. మాయిశ్చరైజర్ వాడండి.. మీ ముఖం చూడడానికి డల్‌గా ఉందని మీరు భావిస్తే సాధారణ సమ యాల్లో లేత రంగు మాయిశ్చరైజనర్‌ను వాడొచ్చు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రం హై కవరేజ్ ఫౌండేషన్స్‌ను వాడితే సరిపోతుంది.

**నిమ్మరసం తాగండి..** ఉదయమే గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలుపుకొని తాగండి. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు తొలగిపోతాయి. ఫలితంగా మీ చర్మానికి నిగారింపు వస్తుంది.

**ఎక్స్‌ఫోలియేషన్ చేస్తున్నారా ?** చర్మంపై మృత కణాలు, పొలుసులుగా ఉండటం వల్ల మీ ముఖం డల్‌గా కనబడుతుంది. దీనికి ఎక్స్‌ఫోలియేషన్ మంచి పరిష్కారం. మీ చర్మం స్వభావాన్ని బట్టి వారానికి రెండు మూడు సార్లు స్క్రబ్‌తో ఎక్స్‌ఫోలియేషన్ చేసుకోండి.

**టోనర్ వాడాల్సిందే..** మనం సాధారణంగా టోనర్ వంటివి నిర్లక్ష్యం చేస్తాం. ముఖం కడుక్కున్న తర్వా టోనర్‌ను వాడాలి. ఇలా చేస్తే ముఖంపై పిహెచ్ స్థాయులు బ్యాలన్స్ అయి చర్మం తాజాగా ఉంటుంది.

**8 గంట నిద్ర తప్పనిసరి....** చర్మం నిగారింపుకి నిద్ర ఎంతగానో తోడ్పడుతుంది. కనీసం ఎనిమిది గంటలు నిద్ర పోవాలి. ఆ సమయంలో మెలటోనిన్ అనే బ్యూటీ హార్మోన్ విడుదల అవుతుంది. వెల్లకిలా పడుకోవడం వల్ల చర్మంపై ముడతలను నివారించొచ్చు.

**నీళ్లు తాగుతున్నారా?** ఓ చర్మం ఆరోగ్యంతో పాటు కోమలంగా, మృదువుగా ఉండాలంటే శరీరంలో కావలసినంత తేమ ఉండాలి. కాబట్టి రోజూ తగినంత మొత్తంలో నీరు తాగండి. ఇలా చేయడం వల్ల చర్మం



మృదువుగా ఉండటమే గాక వయసు పైబడిన ఛాయలు దరిచేరవు.

**దంతాలు శుభ్రంగా ఉండాల్సిందే..** ముఖ్యంపై చెరగని చిరునవ్వు మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి మీ దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం మరవద్దు.

**లిప్‌బామ్ వాడుతున్నారా? ..** పెదవులకు కూడా మాయిశ్చరైజింగ్, ఎక్స్ ఫోలియేషన్ అవసరమే. లిప్బామ్ వాడుతూ ఉండండి. ఆలివ్ ఆయిల్ వంటి సహజ నూనెలను కూడా పెదాలపై వాడొచ్చు. వారానికి ఒకసారైనా మీ పెదాలను చేతి వేళ్లతో మసాజ్ చేయండి. మసాజ్‌కు ముందు మీ పెదాలను తడి చేయడం మరవద్దు. ❑



# అరటికాయ పెరుగు పచ్చడి

**కావలసిన పదార్థాలు :** అరటికాయలు – మూడు, పెరుగు– ఒకటిన్నర కప్పు, చింతపండు– కొద్దిగ, పచ్చి మిర్చి– పది, కరివేపాకు– రెండు రెబ్బలు, ఉప్పు, నూనె– తగినంత, పోపు గింజలు – ఓ స్పూను

**తయారు చేసే విధానం :** ఒక్కో అరటికాయని మూడు ముక్కలుగా కోసం ఉడికించాలి. ఓ పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చ, పోపుగింజలు, చింతపండు వేయించి గ్రైండ్ చేసి పెరుగులో కలపాలి. ఆ తర్వా ఉప్పు జతచేయాలి. అరటికాయ ముక్కల తొక్కతీసి పెరుగులో వేసి గరిటతో బాగా కలపాలి. దీనికి జీలకర్ర, కరివేపాకు పోపు పెడితే అరటికాయ పెరుగుపచ్చడి సిద్ధం. ❑



# వన్డేలో భారత్ ఘనవిజయం




## 83 పరుగులకే చేతులెత్తేసిన సౌతాఫ్రికా

## 243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన భారత్

## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ కోహ్లి




**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ అభిమానులతో పాటు, యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న వన్డ్ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భరత్ ఘన విజయం సాధించింది. వరుసగా ఎనిమిదో విజయాన్ని నమోదు చేస్తూ భారత్ రికార్డులను బ్రేక్ చేసింది. ఈ టోర్నీలో 400 పరుగులను అవలీలగా కొడుతున్న సౌతాఫ్రికా 327 పరుగుల ఛేదనలో కనీసం మూడంకెల స్కోరు కూడా చేయకుండా 83 పరుగులకే చేతులెత్తేసింది. ఫలితంగా భారత్ 243 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి సఫారీలను మట్టి కరిపించింది. భారత్ స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా 5 వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా, షమీ, కుల్దీప్ యాదవ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. క్వింటాన్ డికాక్, బవుమా, వాండెర్ డసెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, చివర్లో మార్కో జాన్సెన్ వంటి పటిష్ట బ్యాటింగ్ లైనప్ కలిగిన సౌతాఫ్రికా భారత్‌కు ఏ దశలోనూ కూడా పోటీనివ్వలేకపోయింది. 327 పరుగుల ఛేదనలో రెండో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయిన దక్షిణాఫ్రికా తర్వాత కోలుకోలేదు. డికాక్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగా, తర్వాత బాధ్యతను రవీంద్ర జడేజా తీసుకున్నాడు. వికెట్ స్లోగా స్పందించడాన్ని గమనించిన కెప్టెన్ రోహిత్ జడ్డూను 9వ ఓవర్లోనే బరిలోకి దించాడు. తాను వేసిన మూడో బంతికే జడ్డూ బవుమాను బౌల్డ్ చేసి సఫారీలకు గట్టి హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత షమీ మార్క్‌రమ్ (9)ను ఔట్ చేయగా, అత్యత ప్రమాదకర క్లాసెన్‌ను జడ్డూ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు.

ఈడెన్ గార్డెన్స్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు మెరుపు ఆరంభం దక్కింది. ఈ మ్యాచ్‌లో భారత్ బౌలర్లు సఫారీలను వణికించారు. దీంతో 67 దక్షిణాఫ్రికా 7వికెట్లను కోల్పోయింది. భారత్-సౌతాఫ్రికా మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 327పరుగుల ఛేదనలో సఫారీలు ఆదిలోనే కాడి ఎత్తేశారు. భారీ ఛేదనలో సౌతాఫ్రికా 20 ఓవర్లలోపే 7 వికెట్లు కోల్పోయింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ విరాట్ కోహ్లి ఎంపికయ్యారు. పరుగులకే పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లి తన35వ పుట్టిన రోజునే సెంచరీల రికార్డును సమం చేశాడు. కోహ్లికి వన్డేలలో ఇది 49వ సెంచరీ కాగా మొత్తంగా 79వది. కోహ్లి సెంచరీ అయిన 121 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లుకు తోడు శ్రేయస్ అయ్యర్ 87 బంతుల్లో 77, 7 ఫోర్లు, 2 సిక్సర్లు, రోహిత్ శర్మ 24 బంతుల్లో 40, 6 ఫోర్లు, 2 సిక్సర్ల మెరుపులతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. రోహిత్-శుభ్‌మన్ గిల్ (23)లు తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలనే 62 పరుగులు జత చేశారు. బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడిన రోహిత్‌ను రబాడా తాను వేసిన తొలి ఓవర్లోనే ఔట్ చేసి భారత్‌కు తొలి షాకిచ్చాడు. కోహ్లితో కలిసి కొద్దిసేపు ఆడిన గిల్‌ను కేశవ్ మహారాజ్ బౌల్డ్ చేశాడు. కాగా 10.3 ఓవర్లలో 93 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను కోహ్లి-అయ్యర్‌లు ఆదుకున్నారు. ఈ ఇద్దరూ కుదురుకునేదాకా కాస్త నెమ్మదిగా ఆడినా క్రీజులో సెట్ అయ్యాక సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. కోహ్లి అర్థ సెంచరీ 67 బంతుల్లో పూర్తి కాగా, శ్రేయస్ 64 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అర్ధ సెంచరీ తర్వాత జోరు పెంచిన అయ్యర్ భారీ షాట్లు కొట్టాడు. దీంతో భారత్ స్కోరు పరుగులెత్తింది. మూడో వికెట్‌కు 158 బంతులోలన 134 పరుగులు జోడించాడు. అయ్యర్ నిష్క్రమించాక వచ్చిన కెఎల్ రాహుల్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆరో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ 14 బంతుల్లో ఐదు బౌండరీల సాయంతో 22 పరుగులు చేశాడు. కానీ షంసీ వేసిన 46వ ఓవర్లో ఆఖరి బంతికి రివర్స్ స్వీప్ ఆడబోయి వికెట్ కీపర్ డికాక్ అద్భుత క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు. మరోపక్క చార్మినార్ ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజ్ దక్షిణాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలు పెట్టగా జడేజా, షమీలు సౌతాఫ్రికాకు వరుస షాకులిచ్చి సఫారీలను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. ఆ జట్టులో డికాక్, బవుమా, మార్క్‌రమ్, క్లాసెన్, డసెన్, మిల్లర్‌లు పెవిలియన్‌కు చేరారు. వరల్డ్ కప్‌లో ఇదివరకే నాలుగు సెంచరీలు బాది భీకరమైన ఫామ్‌లో ఉన్న సఫారీ ఓపెనర్ క్వింటన్ డికాక్ (5)ను తాను వేసిన తొలి ఓవర్లో మూడో బంతికే బౌల్డ్ చేసిన సిరాజ్ సౌతాఫ్రికాకు తొలి షాకిచ్చాడు. 19 బంతుల్లో 11 పరుగులు చేసిన సౌతాఫ్రికా సారధి టెంబా బవుమా (11)ను రవీంద్ర జడేజా బౌల్డ్ చేశాడు. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌లలోనే 14 వికెట్లు తీసి అత్యంత ప్రమాదకరంగా బౌలింగ్ వేస్తున్న షమీ సౌతాఫ్రికా కష్టాలను మరింత రెట్టింపు చేశాడు. అతడు వేసిన 10వ ఓవర్లో 5వ బంతికి మార్క్‌రమ్ (9) వికెట్ కీపర్ కెఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 11 బంతులాడి స్వల్ప పరుగులు మాత్రమే చేసిన హెన్రిచ్ క్లాసెన్‌ను రవీంద్ర జడేజా 13వ ఓవర్లో 5వ బంతికి వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో సఫారీలు నాలుగో వికెట్ కోల్పోయారు. ఇక షమీ వేసిన 14వ ఓవర్లో తొలి బంతికే వాండెర్ డసెన్ (13) కూడా ఎల్బీగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికా బోలెడన్ని ఆశలు పెట్టుకున్న డేవిడ్ మిల్లర్ (11) కూడా తన సహచరుల బాటే పట్టాడు. మిల్లర్‌ను 17వ ఓవర్లో జడ్డూ క్లీన్ బౌల్డ్ చేశాడు. సఫారీ పతనాన్ని మరింత వేగం చేస్తూ జడ్డూ 19వ ఓవర్లో నాలుగో బంతికి కేశవ్ మహారాజ్‌ను బౌల్డ్ చేశాడు. 19 ఓవర్లు ముగిసేటప్పటికీ సఫారీలు ఏడు వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేశారు.

### చరిత్ర సృష్టించిన కోహ్లి

**హైదరాబాద్, నవం బరు 5, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వన్డే ల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లి చరిత్ర సృష్టించాడు. వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి తన 49వ సెంచరీని అందుకున్నాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును కింగ్ కోహ్లి సమం చేశాడు. కోహ్లి తన బర్త్‌డే రోజు ఈ అరుదైన ఘనత సాధించడం విశేషం. 119 బంతుల్లో 10 ఫోర్లతో కోహ్లి తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. కాగా ఇది విరాట్‌కు 78 అంతర్జాతీయ సెంచరీ కావడం గమనార్హం. ఇక ఈ మ్యాచ్‌లో ఓవరాల్‌గా 121 బంతులు ఎదుర్కొన్న కోహ్లి 10 ఫోర్లతో 101 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# కృత్రిమ మేధ నైపుణ్యాల పెంపు అత్యావశ్యకం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** కృత్రిమ మేధ, ఆటోమేషన్‌పై దేశంలో 1.62 కోట్ల మందికి నైపుణ్యాల పెంపు, పునఃశిక్షణ అవసరం ఉందని ఓ అధ్యయనంలో తేలింది. ఈ రెండు విభాగాల్లో 47 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు రానున్నట్లు ఒక నివేదిక తెలిపింది. ఉపాధి ముఖచిత్రాన్ని ఏఐ మార్చేయనుందని, డిజిటల్



నైపుణ్యాల పెంపుతో పాటు టెక్నాలజీలో లక్షలాది ఉపాధి అవకాశాలను తీసుకురానుందని ఈ అధ్యయన నివేదిక వెల్లడించింది. అప్లికేషన్ డెవలపర్లు అదనంగా 75వేల మంది అవసరమని పేర్కొంది. డేటా అనలిస్టులు 70వేల మంది, ప్లాట్‌ఫామ్ ఓనర్లు 65వేల మంది, ప్రొడక్ట్ ఓనర్లు 65వేల మంది. ఇంప్లిమెంటేషన్ ఇంజినీర్లు 55వేల మంది 2027 నాటికి అవసరం ఉంటుందని వెల్లడించింది. టెక్నాలజీ కారణంగా తయారీలో ఎక్కువ మార్పులు చోటు చేసుకుంటాయని, 23శాతం మంది ఉద్యోగులకు నైపుణ్యాలు పెంచుకోవాల్సి వస్తుందని పేర్కొంది. ఆ తర్వాత వ్యవసాయం, ఫారెస్ట్రీ, ఫిషింగ్‌లో 22శాతం, హోల్‌సేల్, రిటైల్ వాణిజ్యంలో 11.6 శాతం, రవాణా, స్టోరేజ్‌లో 8శాతం, నిర్మాణ రంగంలో 7.8శాతం మంది కార్మికులు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని వివరించింది. కీలకమైన వ్యాపార అవసరాలు, భవిష్యత్ అవసరాలకు ఉద్యోగులను సిద్ధం చేసేందుకు వీలుగా నాస్కామ్‌కు చెందిన ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్‌తో ఆగస్టులో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. 'దేశవ్యాప్తంగా ప్రతి పరిశ్రమతో పనిచేస్తున్నాం. ఏఐని అర్థవంతమైన వ్యాపార మార్పుల కోసం ఎలా ఉపయోగించుకోవచ్చన్నది తెలియచేస్తున్నాం. ఈ మార్పుల వల్ల ఉత్పాదకత పెంపుతో పాటు నాణ్యమైన, సురక్షితమైన ఉపాధి అవకాశాలను అందించేలా చూస్తున్నాం' అని అన్నారు. పండుగలకు ముందు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఆగస్టు, సెప్టెంబర్‌లో కొత్త 1.2 లక్షల ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రకటనలు వెలు వడ్డాయి. ఈ వివరాలను కూడా నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, రిటైల్, ఆతిథ్య రంగాలు ఎక్కువ మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించింది. పండుగల సీజన్ నేపథ్యంలో బజాజ్, యాక్సిస్ బ్యాంకు, పేటిఎం, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ కంపెనీలు ఎక్కువ నియామకాలకు ముందుకు వచ్చినట్లు తెలిపింది. మంచి ప్రతిభ కలిగిన వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకరాలను ఆఫర్ చేయడంతోపాటు, సేల్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్‌ఆర్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో ఉద్యోగుల భర్తీకి ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్ వరకు తన ప్లాట్ ఫామ్‌లో యాజమాన్యాల సంప్రదింపులు పెరిగాయని, 78 వేల కొత్తసంస్థలు చేరినట్లు వెల్లడించింది. 2022 ఇదే కాలంలో 42వేల కొత్త సంస్థల చేరికతో పోలిస్తే గణనీయమైన వృద్ధి కనిపించింది. క్రితం యేడాది ఇదే కాలంలో 1,70,000 ఉద్యోగాలకు ప్రకటనలు విడుదల అయితే, అవి ఈ యేడాది 2,13,000కు పెరిగినట్లు తెలిపింది.

# ఉద్యోగుల భద్రత దేశాల్లో భారత్‌కు రెండో ర్యాంకు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఉద్యోగులను బాగా చూసుకోవడంలో జపాన్ చివరి స్థానంలో నిలిచింది. ఇండియా రెండో స్థానం దక్కించుకుంది. భౌతిక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వే చేశారు. మెకిన్సే హెల్త్ ఇనిస్టిట్యూట్ ఈ సర్వే నిర్వహించింది. ఒక అధ్యయనం ప్రకారం 30 దేశాల్లో 30వేల కంటే ఎక్కువ మందిని సర్వే చేసింది. సర్వేలో జపాన్ 25 శాతంతో చివరి స్థానంలో ఉంది. టర్కీ అత్యధికంగా 78శాతంతో టాప్ నిలిచింది. భారత్ 76 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. చైనా 75 శాతంతో మూడో స్థానం దక్కించుకుంది. జపనీస్ వ్యాపారాలు జీవితకాల ఉపాధి, ఉద్యోగ భద్రతను అందించడంలో ఖ్యాతిని పొందినప్పటికీ, ఉద్యోగులను సంతోషంగా ఉంచడంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సర్వేలలో జపాన్ నిలకడగా తక్కువ రేటింగ్‌లను కలిగిఉంది. ఎంఎస్‌అండ్‌ఎడిఇన్సూరెన్స్ గ్రూప్ హోల్డింగ్స్ ఇంక్ యొక్క బోర్డ్ మెంబర్‌గా కూడా ఉన్న కోప్ మాట్లాడుతూ 'మీరే తక్కువ రేట్ చేయడానికి ఈ డాక్యుమెంట్ ధోరణిఉంది' అని అన్నారు. జపాన్‌లో పని ప్రదేశంలో సంతృప్తి లేకపోవడం గణనీయమైన ఒత్తిడి తో కూడిన సమస్యలు ఉన్నాయి అని చెప్పారు. అదే సమయంలో పెరుగుతున్న జపాన్ కార్మికులు స్వల్పకాలిక ఒప్పందాలపై ఉన్నారు. ఇది అనిశ్చితికి ఆజ్యం పోస్తోంది. మెకిన్సే సర్వే ప్రకారం, సానుకూల పని అనుభవాలను కలిగి ఉన్న ఉద్యోగులు మెరుగైన సంపూర్ణ ఆరో గ్యాన్ని నివేదించారు.



పనిలో మరింత వినూ త్నంగా ఉంటారు. అధిక ఉద్యోగ పనితీరును ప్రదర్శిస్తారు. 'చాలా మంది పెద్దలకు, మేల్కొనే రోజువారీ జీవితంలో ఎక్కువ భాగం పనిలో గడుపుతారు అని నివేదిక పేర్కొంది. 'ఇది యజమానులకు వారి ఉద్యోగుల శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అవకాశాన్ని అందిస్తుంది' భారత్ రెండో స్థానంలో ఉండడం ఇక్కడ మనం చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ ఇప్పుడిప్పుడే ప్రపంచ దేశాలలో అగ్ర దేశాలకు పోటీగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఇండియా ఆర్థికంగా భారీగా ఎదిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

### వాణిజ్యం

# బంగారం కొంటే వడ్డీ లాభం

**ముంబై, నవంబరు 5:** భారతదేశంలో బంగారం అంటే ప్రజలకు అమితమైన ఇష్టం. అందుకే చిన్న మొత్తాల్ల అయినా జీవితకాలం వారు గోల్డ్ కొంటూనే ఉంటారు. ఎక్కువ బంగారం కలిగి ఉండటాన్ని గౌరవప్రథంగా కూడా భావిస్తుంటారు. ఈ క్రమంలో వచ్చే వారం ధన్‌తేరస్ పండుగ వస్తోంది. పసిడి ప్రియులు ఈ సమయంలో కనీసం ఒక్క గ్రామైనా బంగారం కొనాలని భావిస్తుంటారు. అందుకే ఎక్కువ మంది ప్రజలు ఈ రోజున భౌతిక బంగారాన్ని కొనుగోలు చేస్తారు. గత కొన్నాళ్లుగా డిజిటల్ బంగారం డిమాండ్ కూడా పెరుగుతోంది. మీరు బంగారంపైడిజిటల్‌పై పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రభుత్వం నుంచి వడ్డీని కూడా పొందవచ్చు. దీని కోసం బంగారాన్ని ఎక్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్ లేదా సావరిన్ గోల్డ్ బాండ్ మొదలైన వాటి రూపంలో కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం మనం సావరిన్ గోల్డ్‌బాండ్ గురించి తెలుసుకుందాం. వీటిలో పెట్టుబడి భద్రతతో పాటు వడ్డీ ఆదాయం కూడా పొందుతారు. దీనిని కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సామాన్యులకు అవకాశం కల్పిస్తోంది. స్కీమ్ కింద మీరు ఒకగ్రాము నుంచి 4 కిలోల వరకు బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. దీని కోసం రేటును రిజర్వ్ బ్యాంకు నిర్ణయిస్తుంది. అలాగే మార్కెట్ రేటు కంటే కొంతడిస్కౌంట్ కూడా అందించబడుతుంది. ఈ బంగారాన్ని బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎన్ఎస్ఇ, బిఎస్ఇ వంటి గుర్తింపు పొందిన స్టాక్ఎక్ఛేంజీల నుంచి కొనుగోలు చేయవచ్చు. ఈబాండ్లు ఎనిమిదేళ్లకాలానికి జారీచేయబడతాయి. అయితే పెట్టుబడిదారులు 5వ, 6వ,



7వ సంవత్సరాల్లో నిష్క్రమణ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. పెట్టుబడిపై ప్రభుత్వం 2.50శాతం వార్షిక వడ్డీని నిర్ణయించింది. వడ్డీ అర్థవార్షిక వ్యవధిలో చెల్లించబడుతుంది.

# ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగ వలసలు ఎక్కువే!

**ముంబై, నవంబరు 5:** దేశంలోని కొన్ని ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అట్రిషన్ ఎక్కువగా కనిపిస్తోందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంకు ఈ సమస్యను 'నిశితంగా' గమనిస్తోందని తెలిపారు. బిజినెస్ స్టాండర్డ్ ఇక్కడ నిర్వహించిన వార్షిక బిఎఫ్ఎస్ఐ ఇన్‌సైట్ సదస్సులో శక్తికాంతదాస్ మాట్లాడుతూ, నియంత్రణ పర్యవేక్షణ విధానాల్లో భాగంగా ఆర్‌బిఐ ఈ సమస్యను పరిశీలిస్తోందని చెప్పారు. కొన్ని దిగ్గజ బ్యాంకుల్లో 30 శాతం కంటే ఎక్కువ అట్రిషన్ రేటు ఉందన్న వార్తల నేపథ్యంలో శక్తికాంతదాస్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ తరహా సమస్యల పరిష్కారానికి ప్రతి బ్యాంకు కోర్ టీమ్‌ను రూపొందించాలని అన్నారు. 'ఉద్యోగ మార్పిడిపై యువత దృక్పథం మారింది. ఈ అంశంపై భిన్నంగా ఆలోచిస్తున్నారు' అని ఈ సందర్భంగా అన్నారు. అంతర్జాతీయ అనిశ్చితిలోనూ భారత్ ఎకానమీ పటిష్ట బాటన పయనిస్తున్నట్లు వెల్లడించారు.




# రూపే క్రెడిట్ కార్డుతో ప్రయోజనాలెన్నో..

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఒకప్పుడు క్రెడిట్ కార్డు నెట్‌వర్కుల్లో మాస్టర్, వీసాలదే హవా. దేశీయంగా అభివృద్ధి చేసిన రూపే చాలాకాలం క్రితమే వచ్చినప్పటికీ, ఆదరణ అంతంత మాత్రమే. కొన్ని నెలలుగా మాత్రం రూపే క్రెడిట్ కార్డులకు అమాంతం డిమాండ్‌పెరిగింది. యుపిఐ చెల్లింపులకు రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకునేందుకు ఆర్‌బిఐ అనుమతివ్వడమే ఇందుకు కారణం. ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులూ ఈ కార్డులను జారీచేస్తున్నాయి. సాధారణంగా బ్యాంకు అకౌంట్ల నుంచి మాత్రమే యుపిఐ పేమెంట్స్ చేయడానికి వీలుంటుంది. క్రెడిట్‌కార్డులను అనుసంధానం చేయడానికి వీల్లేదు. అదే మీ దగ్గర రూపే క్రెడిట్ కార్డులు ఉంటే యుపిఐ పేమెంట్స్ కోసం వినియోగించుకోవచ్చు. గూగుల్ పే, ఫోన్ పే, పేటిఎం వంటి యుపిఐ యాప్‌లోనైనా మీ క్రెడిట్ కార్డును అనుసంధానం చేసుకోవచ్చు. ఆపై ఎక్కడైనా స్కాన్ చేసి నేరుగా చెల్లింపులు చేయొచ్చు. వ్యక్తులకు పంపించడానికి, వ్యాలెట్ లోడింగ్‌కు మాత్రం అవకాశం లేదు. ఇంతకీ క్రెడిట్‌కార్డును యుపిఐకి లింక్ చేయడం ద్వారా ఎలాంటి ప్రయోజనాలున్నాయో చూద్దాం. యుపిఐతో రూపే క్రెడిట్ కార్డులను లింక్‌చేయడం వల్ల పేమెంట్స్ సులభతరం అవుతాయి. ఒక చోట క్రెడిట్ కార్డు మరోచోట యుపిఐ యాప్ వినియోగించాల్సిన అవసరం ఉండదు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. ఖాతా ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై ఎలాంటి రివార్డులు ఉండవు. అదే రూపే క్రెడిట్ కార్డు ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లనూ పొందవచ్చు. పాయింట్ ఆఫ్ సేల్ కార్డు స్వైప్ మెషిన్లు లేని చిన్న దుకాణాల్లోనూ యుపిఐ ద్వారా రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు. కొన్ని చోట్ల క్రెడిట్ కార్డులపై ఎండిఆర్ ఛార్జీలు విధిస్తుంటారు. ఇది 2శాతం వరకు ఉంటుంది. రూపే క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపుల్లో ఇలాంటి సమస్య ఉత్పన్నం కాదు. మీ ఖర్చులను




ట్రాక్ చేయడానికీ రూపే క్రెడిట్ కార్డు ఉపయోగపడుతుంది. మీ నెలవారీ ఖర్చుల కోసం ఒక పరిమితి పెట్టుబడి అంతవరకే చెల్లింపులకు వినియోగించుకోవచ్చు. అదే అటుబ్యాంకు ఖాతాలు, ఇటు క్రెడిట్ కార్డును వినియోగించడం వల్ల ట్రాక్ చేయడం సాధ్యపడదు. అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకు ఖాతాలో సొమ్ములు లేకపుడు రూపే క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయి. బిల్లు చెల్లింపులకు కాస్త గడువు ఉంటుంది కాబట్టి ఆ మేర వినియోగదారుడికి వెసులుబాటు లభిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.